

ఎడ్ల బండిపై చంద్రబాబు, మంత్రి శిద్ధా



సంప్రదాయ వేషధారణలో హరిదాసులు, జానపద కళాకారులు



బాలికల కబడ్డీ ఆటను ఆసక్తిగా తిలకిస్తున్న బాబు



చంద్రబాబుతో సెల్ఫీ దిగుతున్న విద్యార్థినులు




గొర్రె పిల్ల, కంబళితో ముఖ్యమంత్రి


సీఎంతో మాటా మంతీ...



మంత్రి శిద్ధా



కలెక్టర్ వినయ్‌చంద్



దివి శివరాం

ముందే వచ్చిన సంక్రాంతి!

- సీఎం పర్యటనలో కళాకారులు, క్రీడాకారుల సందడి
- రంగురంగుల రంగవల్లులతో స్వాగతించిన మహిళలు



సభా వేదిక వద్దకు వస్తున్న చంద్రబాబు, మంత్రి శిద్ధా, ఎస్పీ సత్య ఏసుబాబు

దర్శి, ఒంగోలు, న్యూస్‌టుడే: దర్శి పట్టణాన్ని సంక్రాంతి పది రోజుల ముందే పలకరించింది. జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా స్థానిక శివరాజనగర్‌లో రంగోలి కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు రంగవల్లులను తీర్చిదిద్దారు. వాటిని పూలతో అలంకరించి మరిన్ని వన్నెలద్దారు. దీనికి తోడు చిన్నారుల కోలాట ప్రదర్శనలు, హరిదాసు కీర్తనలు, గ్రామీణ జానపద కళాకారులతో పాటు ఒప్పుల కుప్ప, కబడ్డీ, ఖో-ఖో, వాలీ బాల్ వంటి క్రీడలతో విద్యార్థులు సందడి చేశారు. దీంతో క్రీడా ప్రాంగణమంతా సందడి వాతావరణం నెలకొంది. రంగవల్లుల రంగులతో పాటు క్రీడాకారుల సందడి ప్రజలను సంక్రాంతి పండుగను ముందే గుర్తుకు తెచ్చింది. తొలుత హెలిప్యాడ్ నుంచి నేరుగా రంగవల్లుల ప్రాంగణానికి చేరుకున్న సీఎం చంద్రబాబునాయుడు కొద్దిసేపు ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్లబండిపై ప్రయాణించారు. మహిళలు, చిన్నారుల ప్రతిభను అభినందించారు. అనంతరం జన్మభూమి సభలోనూ ఈ అంశాన్ని సీఎం ప్రత్యేకంగా ప్రస్తావించారు. సంక్రాంతి శోభను ముందుగానే జిల్లాకు తెచ్చారంటూ అధికార యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందించారు. రంగవల్లుల శిబిరంలో ఐసీడీఎస్ అధికారులు ఏర్పాటు చేసిన పిండివంటలను సీఎం పరిశీలించారు. వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

స్టాళ్లను పరిశీలించిన సీఎం

అనంతరం సభా ప్రాంగణం సమీపంలో వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం చంద్రబాబునాయుడు పరిశీలించారు. వ్యవసాయ శాఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మత్స్యశాఖ, గృహ నిర్మాణం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఉద్యానవన శాఖ, పశు సంవర్ధక శాఖ, రెవెన్యూ, మెప్మా, విద్యాశాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించే విధంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించిన సీఎం వారిని అభినందించారు.



జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాల శిలాఫలకాలను ఆవిష్కరించిన చంద్రబాబు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

దర్శి నియోజకవర్గంలో పూర్తయిన అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రారంభోత్సవ శిలాఫలకాలను సీఎం చంద్రబాబునాయుడు సభా వేదిక వద్ద ఆవిష్కరించారు. ముండ్లమూరు మండలం గంగన్నపాలెంలో రూ. 1.22 కోట్లు, అదే గ్రామంలో రూ. 1.80 కోట్లు, మక్కెనవారిపాలెంలో రూ. 17 కోట్లు, ముండ్లమూరులో రూ. 5.19 కోట్లతో నిర్మించిన ఎత్తిపోతల పథకాలను సీఎం ప్రారంభించారు. రూ. కోటి వ్యయంతో దర్శిలో నిర్మించిన పల్లెవనం పార్కును, రూ. రెండు కోట్లతో నిర్మించిన క్రీడా వికాస కేంద్రాన్ని, ఆర్ అండ్ బి రూ. 92.10 కోట్లతో చేపట్టిన 16 పనులను, రూ. 1.50 కోట్లతో దర్శిలో నిర్మించిన విద్యుత్తు ఉప కేంద్రాన్ని, దర్శిలో రూ. ఏడు కోట్లతో పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో నిర్మించిన సిమెంటు రోడ్లను, ముండ్లమూరు మండలంలో చిలకలేరుపై వేముల బండ వద్ద ఉన్న పంటకాలువల పునరుద్ధరణ పథకాన్ని, పోలవరం వద్ద రూ. 79 లక్షలతో చేసిన అభివృద్ధి పనులను సీఎం ప్రారంభించారు. ఉల్లగల్లు వద్ద రూ. 48.60 లక్షలతో నిర్మించిన చెక్‌డ్యామ్‌ను కూడా ఆవిష్కరించారు.

సాదర స్వాగతం

దర్శిలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం లభించింది. అమరావతి నుంచి హెలికాప్టర్‌లో వచ్చిన సీఎం మధ్యాహ్నం ఒంటి గంటకు శివరాజనగర్‌లోని ఎన్జీవో కాలనీ స్థలంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో దిగారు. సీఎంకు రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శిద్ధా రాఘవరావు, ఎమ్మెల్సీ కరణం బలరామకృష్ణమూర్తి, కలెక్టర్ వాడ్రేవు వినయ్‌చంద్, ఎస్పీ సత్య ఏసుబాబు, జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి, శిద్ధా కుమారుడు సుధీర్‌బాబు, బలరాం కుమారుడు వెంకటేష్‌లతో పాటు పలువురు అధికార, అనధికార ప్రముఖులు ఘనంగా స్వాగతం పలికారు. సీఎం వారితో హెలిప్యాడ్ వద్దనే కాసేపు మాట్లాడారు. రాష్ట్ర పురపాలక, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పి. నారాయణ, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ జూపూడి ప్రభాకరరావులు సీఎం పర్యటనలో పాల్గొన్నారు.



గంగిరెద్దును పరిశీలిస్తూ...



ముఖ్యమంత్రికి జ్ఞాపిక బహూకరిస్తున్న శిద్ధా దంపతులు



వేదికపై నృత్యం చేసిన కళాకారులతో సీఎం

లారీని ఢీకొట్టిన కారు

• న్యాయస్థానంలో పనిచేసే చిరుద్యోగి దుర్మరణం

మార్టూరు, న్యూస్‌టుడే: పదహారో నెంబరు జాతీయ రహదారిపై ముందె ళ్తున్న వాహనాన్ని వెనుక నుంచి కారు ఢీన్న సంఘటనలో ఓ వ్యక్తి దుర్మరణం చెందగా, మరో నలుగురు తీవ్ర గాయాల పాలయ్యారు. మార్టూరు మండలం బొల్లాపల్లి సాగర్ కాలువ సమీపంలో మంగళవారం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సింహపురి ఎక్స్‌ప్రెస్ హైవే భద్రతా అధికారులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. విజయవాడ నుంచి ఒంగోలు వైపు ప్రయాణిస్తున్న కారులో చింతపల్లి కృష్ణమోహన్(30) మేదర మెట్ల వరకు ప్రయాణించేందుకు ఎక్కారు. అనంతరం గుంటూరు సమీపంలోని అంకిరెడ్డిపాలెం వద్ద ఆ ప్రాంతానికి చెందిన పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి, రాములు, పార్వతి, దుర్గలు అదే కారులో ఒంగోలు వచ్చేందుకు ఎక్కారు. కారు బొల్లాపల్లి టోల్‌ప్లాజా సమీపంలోని సాగర్ కాలువ వద్ద ముందు వెళ్తున్న లారీని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముందు సీటులో కూర్చున్న కృష్ణమోహన్ తలభాగానికి తీవ్ర గాయమైంది. కారు చోదకుడితోపాటు మిగిలిన వారికి గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గుర్తించిన జాతీయ రహదారి సిబ్బంది హైవే అంబులెన్స్‌లో చిలకలూరిపేట వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు. వైద్యసేవలు అందుకుంటున్న కృష్ణమోహన్ పరిస్థితి విషమించడంతో మృతిచెందారు.



ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలైన కృష్ణమోహన్(అనంతరం మృతిచెందారు)



జాతీయ రహదారిపై ప్రమాదంలో నుజ్జైన కారు ఎదుటి భాగం

ఏసీబీ న్యాయస్థానంలో చిరుద్యోగిగా పనిచేస్తూ...

అద్దంకికి చెందిన కృష్ణమోహన్ విజయవాడ ఏసీబీ న్యాయస్థానంలో ప్రస్తుతం చిరుద్యోగిగా పనిచేస్తూ భార్య, పిల్లలతో అక్కడే తాత్కాలిక నివాసం ఉంటున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే అద్దంకిలో తల్లిదండ్రులు, సోదరుడు నివాసముంటున్న క్రమంలో నూతనంగా ఇంటి నిర్మాణ పనుల కోసం తరచూ అద్దంకి విస్తున్నారు. ఎప్పటిలాగే పనులు పరిశీలించేందుకు కారులో ఎక్కి బొల్లాపల్లి వద్ద ప్రమాదంలో మరణించటం ఆ కుటుంబంలో విషాదాన్ని నింపింది.

ప్రమాదంలో గాయపడిన బాలుని మృతి

దేశాయిపేట(వేటపాలెం), న్యూస్‌టుడే: మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాలుడు మృతిచెందాడు. ఈ ఘటన దేశాయిపేట పంచాయతీ రామనగర్‌లో మంగళవారం చోటు చేసుకొంది. వివరాల్లోకి వెళితే... రామనగర్‌లో ఉండే షేక్ సుభానీ తన కుమారుడు జునైద్(5), కూతురు రోష్నిని తన ద్విచక్రవాహనంపై ఎక్కించుకొని జబ్బార్‌కాలనీలో ఉన్న అమ్మమ్మ ఇంటికి మూడు రోజుల క్రితం వెళ్లారు. అదే రోజు తిరిగి వచ్చే సమయంలో ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొనటంతో ద్విచక్ర వాహనంపై పక్కకు పడిపోయింది. దీంతో ముగ్గురికి గాయాలయ్యాయి. అయితే తీవ్ర గాయాలైన జునైద్‌ను చికిత్స కోసం గుంటూరు తీసుకెళ్లారు. అయితే పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో ఇంటికి తీసుకొస్తుండగా, మార్గమధ్యలో మృతిచెందాడు. ఈమేరకు కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. చీరాల ప్రభుత్వ వైద్యశాలలో శవపరీక్ష చేసి మృతదేహాన్ని బంధువులకు అప్పగించి దర్యాప్తు చేస్తున్నట్లు వేటపాలెం స్టేషన్ రైటర్ శ్యామ్ తెలిపారు.



జునైద్ మృతదేహం

రహదారి ప్రమాదంపై కేసు నమోదు

పెదమక్కెన(గ్రామీణ సత్తెనపల్లి), న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా సత్తెనపల్లి మండలం పెదమక్కెన సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై కేసు నమోదయింది. ప్రకాశం జిల్లా జె.పంగులూరు మండలం బోదవాడ గ్రామానికి చెందిన గుంజి ఆదిశేషమ్మ, శ్రీనివాసరావు, వెంకటరత్నం అనే ముగ్గురు ద్విచక్ర వాహనంపై ఆదివారం పెదకూరపాడు మండలం రామాపురం వెళ్లారు. తిరుగు ప్రయాణంలో పెదమక్కెన సమీపంలో ఎదురుగా వచ్చిన ఆటో, వారి ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. దీంతో ముగ్గురు వ్యక్తులకు గాయాలుకాగా గుంటూరులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటనపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామీణ ఎస్సై ఎం.నజీర్ బేగ్ మంగళవారం కేసు నమోదు చేశారు.

రెండు కుటుంబాల మధ్య ఘర్షణ

• ఎనిమిది మందికి గాయాలు









గాయాలపాలైన పెద్ద అంకయ్య, అజయ్ కుమార్, శివకుమార్, ప్రభుకుమార్

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: పాత కక్షల నేపథ్యంలో రెండు కుటుంబాల మధ్య తలెత్తిన ఘర్షణ ఎనిమిది గాయపడేందుకు కారణమైంది. ఈ ఘటన మండలంలోని వేములకోట పంచాయతీ జంకె రామిరెడ్డి కాలనీలో మంగళవారం చోటుచేసుకుంది. ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోవడంతో మార్కాపురం గ్రామీణ పోలీసులు మొత్తం మూడు కేసులు నమోదు చేశారు. గ్రామీణ ఎస్సై ఎస్.మల్లికార్జునరావు కథనం మేరకు.. ఆ కాలనీకి చెందిన కన్నెబోయిన ప్రసాద్ సోమవారం రాత్రి ఇంట్లో భార్యతో గొడవ పడ్డారు. ఈ క్రమంలో తమను దుర్భాషలాడుతావా అంటూ అదే కాలనీకే చెందిన జెట్టిబోయిన పెద్ద చెన్నయ్య, కుమారుడు చెన్నకేశవులు, ఆదిలక్ష్మమ్మ, అచ్చమ్మ, లింగమయ్య, చిన్నబాబు, అంకమ్మలు కలిసి ప్రసాద్‌పై దాడి చేశారు. ఈ క్రమంలో రెండు వర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఘర్షణలో జెట్టిబోయిన పెద్దచెన్నయ్య, చెన్నకేశవులు, కన్నెబోయిన ప్రసాద్, వెంకటేశ్వర్లు, శివకుమార్, చిన్న వెంకటేశ్వర్లు, ప్రభు కుమార్‌లకు గాయాలయ్యాయి. అదే రోజు రాత్రి రెండు వర్గాలు గ్రామీణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నాయి. ఈ క్రమంలో క్షతగాత్రులను పరామర్శించేందుకు మార్కాపురం నుంచి ప్రాంతీయ వైద్యశాలకు కన్నెబోయిన పెద్దఅంకయ్య, కన్నెబోయిన అజయ్‌కుమార్‌లు మంగళవారం ఉదయం వచ్చారు. వీరిని జెట్టిబోయిన పెద్దచెన్నయ్య వర్గీయులు జెట్టిబోయిన రామయ్య, లింగమయ్య, పెద్ద అంకాలయ్య, చిన్న అంకయ్య, పెద్దరాయుడులు దాడి చేసి కొట్టారు. దీంతో ఇద్దరి తలలకు తీవ్ర గాయాలయ్యాయి. రెండు వర్గాల ఫిర్యాదు మేరకు గ్రామీణ ఎస్సై మల్లికార్జునరావు మూడు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘర్షణ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిలను క్షతగాత్రులను పరామర్శించారు.

రాజుకుంటున్న ప్రచార ఫ్లెక్సీల వివాదం

పొదిలి గ్రామీణం, న్యూస్‌టుడే: వివిధ పార్టీల వారు ప్రచార నిమిత్తం ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలు ఇప్పుడు వివాద కేంద్రంగా మారుతున్నాయి. పొదిలి మండలంలోని వేలూరులో గత నెల 30న ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం సందర్భంగా తెదేపా వర్గీయులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి గ్రామంలోని కొందరు వ్యక్తులు తెదేపాకి చెందిన ఫ్లెక్సీలను చింపి దహనం చేశారు. ఈ విషయమై జనవరి ఒకటిన పోలీసులకు తెదేపా గ్రామ నాయకులు ఫిర్యాదు చేశారు. అనంతరం గ్రామంలో విచారించి తగు చర్యలు తీసుకుంటమని పోలీసులు తెలిపారు. అయితే ఆ వివాదం కాస్తా గ్రామంలో రాజుకోవడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొంటున్నాయి. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

జువ్వలేరులో...: మండలంలోని జువ్వలేరులోనూ రెండు పార్టీలకు చెందినవారు ప్రచార ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. వీటి విషయమై మద్యం మత్తులో ఆ గ్రామానికి చెందిన కొందరు రాత్రి వేళల్లో గొడవలు పడుతున్నారు. ఈ విషయమై పోలీసులకు తెలిపినా స్పందించడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. పోలీసు శాఖ తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

దళిత సర్పంచిపై దాడి చేసిన వారిని శిక్షించాలి



పెద్దదోర్నాల నటరాజ్ కూడలిలో ఆందోళన చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: మండలంలోని నల్లగుంట్ల సర్పంచిపై దాడి చేసిన వారిని శిక్షించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు స్థానిక పెద్దదోర్నాల నటరాజ్ కూడలిలో మంగళవారం ఆందోళన నిర్వహించారు. గ్రామ సర్పంచి వాదం సరోజనమ్మపై ఇంటికి వెళ్లి దాడి చేసిన వారిని అరెస్టు చేసి శిక్షించాలని కోరుతూ ఆ సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మీ మాదిగ, మండల ఇన్‌ఛార్జి శ్రీనివాస మాదిగలతో పాటు సర్పంచి మరియమ్మ తదితరులు కొద్దిసేపు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. అనంతరం స్థానిక శివసదనంలో మంగళవారం జరిగిన ప్రజా సంఘాల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పీటర్ మాదిగ, డీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు పూర్ణకంటి తిరుమలయ్య, దళిత ప్రగతి సమైఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు ఆదిమూలపు కొండయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు సింగా భూషి, దానం తదితరులు మాట్లాడుతూ వారిని అరెస్టు చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.

ఉపాధ్యాయులకు పాత పద్ధతిలోనే జీతాలు

కొమరోలు, న్యూస్‌టుడే: హ్యూమన్ రీసోర్సు మెయింటెనెన్స్ సిస్టంలో వివరాలు నమోదు కాని ఎయిడెడ్ ఉపాధ్యాయులు, సిబ్బందికి డిసెంబరు నెల జీతాలను పాత పద్ధతిలోనే ఇచ్చేందుకు ఆర్థిక శాఖ అంగీకరించిందని జిల్లా యూటీఎఫ్ కార్యదర్శి పి.రమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ట్రెజరీల డైరెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చేందుకు ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సుముఖత వ్యక్తం చేశారని పేర్కొన్నారు.

గిద్దలూరు

మౌనం, ధ్యానంపై శిక్షణ

రాచర్ల, న్యూస్‌టుడే: ఆర్ట్‌ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీ నుంచి 7వ తేదీ వరకు విజయవాడలోని బ్రిందావన్ ఆశ్రమంలో మౌనం, ధ్యానంపై శిక్షణ ఇవ్వనున్నట్లు యోగా గురువు బీఎస్ నారాయణరెడ్డి తెలిపారు. గతంలో ఆనందమయ యోగా, సుదర్శణ క్రియలో శిక్షణ తీసుకున్న స్త్రీ, పురుషులు ఈ శిక్షణకు హాజరు కావాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

◗ ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి



స్వచ్ఛభారత్‌పై నాటిక ప్రదర్శిస్తున్న జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు



బొల్లుపల్లిలో లబ్ధిదారుడికి రేషన్‌కార్డును అందజేస్తున్న ఎంపీపీ, అధికారులు



అల్లినగరంలో చంద్రన్న బాండ్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ అమూల్య

నేకునాంబాదు, జేబీకే పురం (బేస్తవారపేట), న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు పరిష్కరిచడం కోసమే ప్రభుత్వం 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమాన్ని చేపట్టిందని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. మండలంలోని నేకునాంబాదు, జేబీకేపురం గ్రామాల్లో మంగళవారం జన్మభూమి సభలు నిర్వహించారు. నేకునాంబాదులో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పాలనలో పారదర్శకతకు అధిక ప్రాధాన్యం ఇస్తుంన్నారన్నారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తూ, ఆర్థిక అసమానతలు తొలగించేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. పంట నష్టపోయిన వారికి అన్యాయం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. నేకునాంబాదు గ్రామ రహదారికి రూ.1.80 కోట్లు మంజూరయ్యాయన్నారు. గ్రామంలో అర్హులైన 14 మందిని గుర్తించి కొత్త పింఛన్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు ప్రభుత్వం తరఫున పెళ్లికానుక అందజేస్తున్నామని చెప్పారు. రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. అనంతరం పలు సమస్యలపై స్థానికుల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ ఓసూరరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు ఐజయ్య, తహసీల్దారు నాగేశ్వరరావు, ఏడీపీ పద్మావతి, ఎంపీడీవో దస్తగిరి, ఈవోఆర్డీ అన్నమ్మ, ఎంఈవో వెంకటేశ్వర్లు, గృహ నిర్మాణశాఖ ఏఈ గోరంటయ్య, వ్యవసాయాధికారి కృష్ణవేణి, ఏపీవో కిశోర్‌కుమార్, ఏపీఎం నాగశంకర్, విద్యుత్తు ఏఈ వెంకట నరసయ్య, సర్పంచులు సుహాసిని, రామకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలకు తోడ్పాటు

బ్రాహ్మణపల్లె(కొమరోలు గ్రామీణం), న్యూస్‌టుడే: ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణాలకు మూడు దశల్లో బిల్లులు మంజూరు చేస్తామని గృహనిర్మాణ శాఖ డీఈ శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. బ్రాహ్మణపల్లెలో 'జన్మభూమి- మా ఊరు ' గ్రామసభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. 500 అడుగుల నుంచి 750 చదరపు అడుగులకు పొడిగించిన నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేశామని వివరించారు. అల్లినగరం సభలో పాల్గొన్న ఎంపీపీ కామూరి అమూల్య ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతోనే పేదరికం లేని సమాజం సాధ్యమవుతుందన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం స్థానికులకు చంద్రన్న బాండ్లు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచులు వెంకటయ్య, కృపమ్మ, ఎంపీటీసీ సభ్యులు వీరనారాయణమ్మ, ఎంపీడీవో నరసయ్య, ఉప తహసీల్దార్ ఎల్.వెంకటేశ్వర్లు, సర్వేయర్ ఆంజనేయులు, వ్యవసాయాధికారిణి మెర్సీ, ఎంఈవో వెకంటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఒద్దులవాగుపల్లి, సోమిదేవిపల్లిలో..

ఒద్దులవాగుపల్లి, సోమిదేవిపల్లి (రాచర్ల) న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని మండల ప్రత్యేకాధికారి, లాగింగ్ డీఎఫ్‌వో జి.నాగేశ్వరరావు అన్నారు. ఒద్దులవాగుపల్లి, సోమిదేవిపల్లి గ్రామాలలో మంగళవారం జరిగిన జన్మభూమి - మా ఊరు సభల్లో ఆయన మాట్లాడారు. కుటుంబ వికాసంలో భాగంగా ప్రతి కుటుంబం ఆర్థిక వృద్ధి సాధించేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. ఒద్దులవాగుపల్లిలో 46 మందికి, సోమిదేవిపల్లిలో 34 మంది విద్యార్థులకు వెలుగు పారితోషకాలు పంపిణీ చేశారు. పలువురికి రేషన్ కార్డులు అందజేశారు. సంగపేటలో రెండు సీసీ రహదారులు, ముస్లింల శ్మశాన వాటికకు ప్రహరీ నిర్మించాలని, నీటి సమస్యలు పరిష్కరించాలని స్థానికులు వినతులు సమర్పించారు. ఎంపీడీవో సయ్యద్ మస్తాన్‌వలీ, తహసీల్దార్ ఎలిజబెత్‌రాణి, జడ్పీటీసీ సభ్యులు నాగరత్నమ్మ, సర్పంచ్‌లు సుబ్బలక్ష్మమ్మ, రామసుబ్బమ్మ, ఎంపీటీసీ కవిత, ఏఈలు, ఇతర అధికారులు సభకు హాజరయ్యారు.

పేదల సంక్షేమమే ధ్యేయం...

కాశిరెడ్డినగర్ (గిద్దలూరు పట్టణం), న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకెళ్తోందని నగర పంచాయతీ 'జన్మభూమి - మా ఊరు' ప్రత్యేకాధికారి డీఎఫ్‌వో కె.ఖాదర్‌బాషా అన్నారు. పంచాయతీ పరిధిలోని 1,11 వార్డుల్లో నిర్వహించిన సభల్లో ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. అనంతరం పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాల చెక్కులు పంపిణీ చేశారు. నగర పంచాయతీ కమిషనర్ పి.కృష్ణమూర్తి అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్లు నాయబ్ రసూల్, లొక్కు రమేష్, ఆయా వార్డుల జన్మభూమి కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పౌష్టికాహార ప్రదర్శన, వైద్యశాఖ, పశువైద్యశాఖ అధికారులు వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పశువైద్యశాల సహాయ సంచాలకుడు వేణుగోపాల్, విద్యుత్తుశాఖ సబ్ ఇంజినీర్ శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ముండ్లపాడు (గిద్దలూరు పట్టణం), న్యూస్‌టుడే : అర్హులైన ప్రతి పేదవానికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తోందని గిద్దలూరు ఎంపీపీ కడప వంశీధర్‌రెడ్డి అన్నారు. ముండ్లపాడు గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. రూ.200 ఉన్న పింఛన్‌ను ఐదురెట్లు పెంచిన ఘనత తెదేపాకే దక్కిందన్నారు. కాపు కార్పొరేషన్ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణాలిచ్చి వారి ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పడిందన్నారు. చంద్రన్న బాట కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అంతర్గత రహదారులను మెరుగుపరిచామని వివరించారు. అనంతరం చెత్త సేకరణ కోసం కొనుగోలు చేసిన ఐదు రిక్షాలను ప్రారంభించారు. ఎంపీడీవో రాజశేఖరరావు, సర్పంచి లక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు నవీన్, ఎంపీటీసీ సభ్యురాలు బాలవెంకటమ్మ, జన్మభూమి కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎల్‌కోట(కంభం), న్యూస్‌టుడే : ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, అర్హులకు వాటిని అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కొత్తపల్లి జ్యోతి, జడ్పీటీసీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్ అన్నారు. ఎల్‌కోట, ఔరంగబాద్ గ్రామాల్లో మగళవారం సర్పంచులు వెంకటేశ్వర్లు, వెంకటలక్ష్మమ్మ అధ్యక్షతన జన్మభూమి సభలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో రేషన్ కార్డుల పంపిణీ చేస్తారని ఎదురు చూసిన దరఖాస్తు దారులకు చివరికి నిరాశే మిగిలింది. అర్హుల జాబితాను మాత్రమే చదివారు. వెలుగు కార్యాలయం ద్వారా విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఏపీఎం రామయోగయ్య ఎంపీపీ జ్యోతి పారితోషకాలు అందజేశారు. అంతకు ముందు గ్రామంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరంలో పశువులకు వైద్యం చేశారు. రైతులకు ఎలాంటి సమస్యలున్నా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తహసీల్దార్ ఉషారాణి వివరించారు. యాచవరం డాక్టర్ సురేష్ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు శ్రీమంతాలు చేశారు. గృహ నిర్మాణ శాఖ ఏఈ సురేష్ బాబు మాట్లాడుతూ గృహాల కోసం దరఖాస్తు చేసుకునే భార్యాభర్తలు ఆధార్ కార్డు, ఫోటోలు, బ్యాంకు ఖాతా జిరాక్స్‌లు, స్థలానికి సంబంధించిన అన్ని పత్రాలు అందించాలని సూచించారు. మరుగుదొడ్ల నిర్మాణం, ప్రాముఖ్యంపై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిర్వహించిన నాటికలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు నారాయణమ్మ, ఎంపీడీవో గాలెయ్య, ఎంఈవో మాధవకృష్ణారావు, పశువైద్యాధికారి శివారెడ్డి, పీఆర్ జేఈ హనుమంతరావు పాల్గొన్నారు.

విద్యార్థుల భాగస్వామ్యం..

కంభం, తురిమెళ్ల, న్యూస్‌టుడే : జన్మభూమి - మా ఊరు కార్యక్రమాల్లో కంభం, తురిమెళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. కంభం విద్యార్థులు కళాశాలలో ప్రతిజ్ఞ చేసి ర్యాలీగా అర్బన్ కాలనీకి వెళ్లారు. అక్కడ ప్రజలకు అవగాహన కల్పించారు. తురిమెళ్లలో ఆరోగ్యకరమైన పరిసరాలు ఏర్పాటు చేసుకునేందుకు అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ మేరకు స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ సుబ్బారావు, సైమన్ విక్టర్, పీడీ మునగాల మురళీకృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేసిన అనంతరం ర్యాలీగా బయల్దేరిన కంభం కళాశాల విద్యార్థులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి



విద్యార్థులకు పారితోషికాలు ఇస్తున్న ప్రత్యేకాధికారి నాగేశ్వరరావు, సర్పంచి



గిద్దలూరులో మహిళలకు రుణాల చెక్కును అందజేస్తున్న కె.ఖాదర్‌బాషా



మండ్లపాడులో లబ్ధిదారుడికి చంద్రన్న బీమా పత్రాన్ని అందిస్తున్న ఎంపీపీ వంశీధర్‌రెడ్డి

అర్ధవీడు, న్యూస్‌టుడే : సంక్షేమ పథకాలు అర్హులకు అందాలని ఎంపీపీ రవికుమార్ యాదవ్ అన్నారు. బొల్లుపల్లి, దొనకొండ గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన ఐదో విడత జన్మభూమి సభల్లో ఆయన మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అర్హులకు అందించాలని అధికారులను కోరారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్ కార్డులు, ఈ పాస్ పుస్తకాలు, చంద్రన్న బీమా బాండ్లు, చిన్నారులకు బాల అమృతాన్ని సర్పంచులు రంగలక్ష్మమ్మ, వెంకట సుబ్బమ్మ, ఎంపీపీ, అధికారులతో కలిసి పంపిణీ చేశారు. తహసీల్దారు ప్రసాద్, ఎంపీడీవో సుకుమార్, ఆర్ఐ గంగిరెడ్డి, సర్వేయర్ సిలార్‌ఖాన్, పీఆర్ జేఈ ఆంజనేయరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ, నీటిపారుదల జేఈ కిరణ్, అంజిరెడ్డి, వ్యవసాయాధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

గిద్దలూరు

తెరపై ఈనాడు

గిద్దలూరు పట్టణం: వెంకటేశ్వర - ఎంసీఏ, నటరాజ్- 2 కంట్రీస్ కృష్ణ - హలో, శ్రీనివాస - ఒక్క క్షణం, బేస్తవారపేట : కళ్యాణి - ఎంసీఏ, ఊర్వశి - హలో , కంభం: వెంకటేశ్వర : హలో! , స్టార్ : 2 కంట్రీస్, విక్టరీ : ఎంసీఏ

ముందుకు సాగని సూక్ష్మ పారిశుద్ధ్యం

- సాంకేతిక కారణాలతో రద్దయిన మొదటి దశ టెండరు
- కార్యరూపం దాల్చని రెండో దశ ప్రక్రియ


గిద్దలూరు - అంబవరం రహదారిలో డంపింగ్ యార్డు


చట్రెడ్డిపల్లె సమీపంలో డంపింగ్ యార్డు కోసం కేటాయించిన స్థలం

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే:

స్వచ్ఛభారత్ లక్ష్యాన్ని సాధించడం.. గిద్దలూరు నగర పంచాయతీలో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడం కోసం పారిశుద్ధ్య నిర్వహణలో సూక్ష్మ ప్రణాళికలు (మైక్రో శానిటేషన్) చేపట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు గిద్దలూరు పారిశుద్ధ్య నిర్వహణ బాధ్యతను ప్రైవేటీకరించాలని సంకల్పించారు. ఇందుకోసం మొదటి దఫాలో రెండు టెండర్లు వచ్చినప్పటికీ సాంకేతిక కారణాలతో దాన్ని అర్ధాంతరంగా రద్దు చేశారు. ఇక రెండో దశ టెండరు ప్రక్రియ నేటికీ కార్యరూపం దాల్చడం లేదు.

ప్రణాళిక ఇలా..

గిద్దలూరు పంచాయతీలో 12వేల నివాసగృహాలుండగా ప్రతి రోజు 16 టన్నుల చెత్త వస్తోంది. గృహాల నుంచి వ్యర్థాలు సేకరించేందుకు 33 మైక్రో ప్యాకెట్లుగా విభజించారు. ఒక్కో మైక్రో ప్యాకెట్‌కు 300 ఇళ్లను కేటాయించారు. ఒక్కో ప్యాకెట్‌కు ఇద్దరు సిబ్బంది వెళ్లి తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలి. అలాగే వారికి కేటాయించిన ప్రాంతాల్లో వీధులు, మురుగు కాలువలను శుభ్రం చేయడంతో పాటు బ్లీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారీ చేయాల్సిన బాధ్యత కూడా వారికే అప్పగించాలని నిర్ణయించారు.

మూడేళ్లకు రూ.4.36 కోట్ల ఖర్చు

సూక్ష్మ ప్రణాళిక కింద గిద్దలూరు నగర పంచాయతీలో మూడేళ్ల పాటు చెత్త సేకరణ, పారిశుద్ధ్య చర్యలు చేపట్టేందుకు రూ.4.36కోట్లు ఖర్చు చేయాలని ప్రతిపాదనలు రూపొందించారు. మొదటి దఫాలో ఈ బాధ్యతను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం కోసం నగర పంచాయతీ అధికారులు టెండర్లు పిలిచారు. ఇందుకోసం ఇద్దరు పోటీపడగా. సాంకేతిక కారణాలంటూ 15రోజుల కిందటే టెండరు రద్దు చేశారు. నిబంధనల ప్రకారం రెండో విడత టెండరు పిలిచేందుకు అధికారులు కసరత్తులు ప్రారంభించినా అందులో కూడా జాప్యం జరుగుతోంది.

త్వరలో టెండర్లు పిలుస్తాం...

మైక్రో శానిటేషన్ చేపట్టేందుకు మొదటి విడత టెండర్లను సాంకేతిక కారణాలతో రద్దు చేశాం. రెండో దశ టెండర్లు పిలిచేందుకు అన్ని ఏర్పాట్లు చేశాం. త్వరలోనే ఈ ప్రక్రియను పూర్తి చేస్తాం. చట్రెడ్డిపల్లె సమీపంలో డంపింగ్ యార్డు కోసం కేటాయించిన స్థలంలో ప్రహరీ, నీటి, విద్యుత్తు సౌకర్యం కల్పించేందుకు రూ.35లక్షలతో ప్రతిపాదనలు చేశాం. -పి.కృష్ణమూర్తి , కమిషనర్, గిద్దలూరు

ప్రతిపాదనలకే పరిమితమైన డంపింగ్ యార్డు

పారిశుద్ధ్య సిబ్బంది సేకరించిన చెత్తను ట్రాక్టర్, రిక్షాల ద్వారా తెచ్చి గిద్దలూరు- అంబవరం రహదారిలోని రైల్వే ట్రాక్ ప్రక్కనే ఉన్న డంపింగ్ యార్డులో వేస్తున్నారు. వ్యర్థాల వల్ల వస్తున్న దుర్గంధం కారణంగా ఈ మార్గంలో ప్రయాణించే కొండపేట, అబంవరం, వెంగళరెడ్డిపల్లె, జయరాంపురం, ఎల్లుపల్లె గ్రామాల ప్రజలు ముక్కులు మూసుకొని వెళ్లాల్సి వస్తోంది. దీనిని గుర్తించిన అధికారులు యార్డును అక్కడి నుంచి మార్చేందుకు రెండేళ్ల క్రితం చట్రెడ్డిపల్లె గ్రామ సమీపంలో సుమారు మూడు ఎకరాల స్థలాన్ని సేకరించారు. స్వచ్ఛభారత్ కార్పొరేషన్ ద్వారా యార్డులో నీటి సౌకర్యం, చుట్టూ ప్రహరీ, సేకరించిన చెత్తను ఎరువుగా మార్చేందుకు ఏర్పాట్లను చేయాల్సి ఉండగా.. ఆ ప్రక్రియ ప్రతిపాదనలకే పరిమితమైంది.

చెత్త డబ్బాలు, తోపుడు బండ్ల కేటాయింపు

నగర పంచాయతీలో ప్రతిపాదించిన 33 మైక్రో ప్యాకెట్లకు అనుగుణంగా చెత్త సేకరించేందుకు 33 తోపుడు బండ్లు కొనుగోలు చేశారు. తడి, పొడి చెత్తను సేకరించేందుకు 264 ప్లాస్టిక్ డబ్బాలను స్వచ్ఛంధ్రా కార్పొరేషన్ వారు అందజేశారు. ప్రస్తుతం వాటిని పారిశుద్ధ్య ఒప్పంద కార్మికులు వినియోగిస్తున్నారు.

ఈనాడు మీతోడు

మీ సమస్య ఏదైనా దాని పరిష్కారానికి మీకు 'ఈనాడు' తోడుగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా మీరు ఎదుర్కొంటున్న సమస్య, మీ పేరు, గ్రామం తెలుపుతూ మాకు ఫోన్ చేయడమే. సంబంధిత అధికారి దృష్టికి మీ ఇబ్బందిని తీసుకెళ్లి ఆయన సమాధానాన్ని పత్రికలో ప్రచురిస్తాం.

ఫోన్ చేయాల్సిన నంబర్లు:

గిద్దలూరు పట్టణం	80085 74135
రాచర్ల	80085 74136
కొమరోలు	80085 74137
కొమరోలు గ్రామీణం	8008574138
కంభం	8008574141
బేస్తవారపేట	8008632343
అర్ధవీడు	9652372246

శనగ పంట పరిహారం విడుదల

కంభం, న్యూస్‌టుడే: మండలంలో గతంలో శనగపంట సాగు చేసి నష్టపోయిన అన్నదాతలకు త్వరలో పరిహారం చెల్లించనున్నట్లు వ్యవసాయాధికారి మీరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 461 మంది రైతులకు పరిహారం మంజూరయ్యిందని పేర్కొన్నారు.

గ్రామం పేరు	రైతుల సంఖ్య	వచ్చిన పరిహారం
యర్రబాలెం	1	రూ. 58,372
ఔరంగబాద్	26	రూ. 6,85,055
కందులాపురం	82	రూ. 36,97,431
కంభం	70	రూ. 11,70,166
చిన్నకంభం	1	రూ. 9,561
జంగంగుంట్ల	26	రూ. 8,73,076
రావిపాడు	34	రూ. 1,59,442
ఎల్‌కోట	218	రూ. 9,06,449
హెచ్‌గూడెం	3	రూ. 90,442

రామాలయ ధర్మకర్తకు పరామర్శ

రామాపురం (రాచర్ల) న్యూస్‌టుడే: గుండెకు శస్త్రచికిత్స చేయించుకున్న రామాపురం రామాలయ ధర్మకర్త బుడమయ్యగారి ఈశ్వరరెడ్డిని, గుడిమెట్ల మాజీ సర్పంచి భర్త ఇస్మాయిల్‌ను మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకటరాబాబు మంగళవారం పరామర్శించారు. ఈశ్వరరెడ్డి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. అనంతరం సిద్ధిభైరవేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిద్ధిభైరవేశ్వరాలయ ధర్మకర్త ఎం.శ్రీరంగారెడ్డి, సత్యవోలు మాజీ సర్పంచి పి.రంగస్వామిరెడ్డి, నాయకులు నాగిరెడ్డి, మురళి, పుల్లారావు, భరత్ పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

టమోటా- 10, పచ్చిమిర్చి- 35, దొండకాయలు- 20, బంగాళదుంపలు- 20, బెండ- 30, బీట్‌రూట్- 50.

గ్యాస్ సమాచారం

గిద్దలూరు పట్టణం: విష్ణునారాయణ గ్యాస్ ఏజెన్సీలో జనవరి 2న నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తారు.

- శ్రీరామ భారత్ గ్యాస్ ఏజెన్సీలో జనవరి 2న నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తారు. **అర్ధవీడు:** జగదీష్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 2 వరకు నమోదు చేసుకున్న వారికి సిలిండర్లు సరఫరా చేస్తామని నిర్వాహకుడు రఘురామ్‌రెడ్డి తెలిపారు. **బేస్తవారపేట:** అనితా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో డిసెంబరు 26వ తేదీ వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు బుధవారం సిలిండర్లు పంపిణీ చేస్తామని నిర్వాహకురాలు దేవదానమ్మ తెలిపారు **కంభం:** స్థానిక రంగా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో గత నెల 28 వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేయనున్నట్లు నిర్వాహకురాలు కనకదుర్గాదేవి తెలిపారు.

విషగ్రాసం తిని ఆవుల మృతి!

జేపీచెరువు (రాచర్ల) న్యూస్‌టుడే: మండలంలోని జేపీచెరువు గ్రామంలో మంగళవారం రెండు ఆవులు మృతిచెందాయి. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఆవులు సోమవారం కొండకు మేతకు వెళ్లి రాత్రి ఇంటికి వచ్చాయి. ఉదయాన్నే పుట్టా ఓబయ్య, బొర్రా సుబ్బయ్యకు చెందిన చూడి ఆవులు మృతిచెందాయి. మరో రెండు ఆవులు తీవ్ర అస్వస్థతతో ఏటూ కదలలేకుండా పడిపోయాయి. దీనిపై 'న్యూస్‌టుడే' రాచర్ల పశువైద్యాధికారి రంగస్వామిని వివరణ కోరగా.. ఆడవిలో విషపూరితమైన గ్రాసం తిని ఆవులు మృతి చెంది ఉంటాయన్నారు. పూర్తిగా విచారించి కారణాలు తెలియజేస్తామని పేర్కొన్నారు.

అధికారులను ప్రశ్నిస్తాం: మాలమహానాడు


సమావేశమైన మాలమహానాడు నాయకులు

కంభం, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలు పరిష్కరించకుండా నిర్వహించే 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమాలు ఎందుకూ ఉపయోగపడవని మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు కల్వకూరి అబ్రహం అన్నారు. ప్రతి గ్రామంలోని సమస్యలు, ప్రజల వినతులకు లభించని పరిష్కాలపై తాము అధికారులను ప్రశ్నిస్తామని తెలిపారు. ఈనెల 15న స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించే నిరవదిక దీక్షకు ప్రతి ఒక్కరూ తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 2014 నుంచి దివ్యాంగులకు నివేశన స్థలాలు అందించాలని వినతులిచ్చినా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు వడ్డె శ్రీనివాసులు, పిల్లి ఎలీషా, చిన్నరంగనాథ్, తిమోతి, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కిలో టమోటా రూ.2 కంటే తక్కువే

ఎల్‌కోట(కంభం), న్యూస్‌టుడే: టమోటా దిగుబడి ఆశించిన స్థాయిలో ఉన్నా ధర లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో వచ్చిందే పదివేలని భావించి పొలం నుంచి కాయలను నేరుగా మార్కెట్‌కు చేరుస్తున్నారు. ఎల్‌కోట గ్రామానికి చెందిన ఆవుల బుల్లెయ్య రూ. 2లక్షలు ఖర్చుచేసి 5 ఎకరాల్లో టమోటా సాగుచేశారు. ఎన్నో కష్టనష్టాలకోర్చి దిగుబడి సాధిస్తే ఆశించినంత ధర రాలేదు. టమోటాలు యాపిల్ కాయల్లా ఉన్నా.. కిలో రెండు రూపాయలు కూడా పలకలేదు. 30 కిలోల బాక్స్ కేవలం రూ.50కే అమ్ముకోవాల్సి వచ్చిందంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలకే రూ.100 కూలీ చెల్లించానని ఆమొత్తం కూడా తనకు తిరిగిరాలేదని వాపోయారు.


మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధంగా ఉన్న టమోటాలు

అదనపు గది.. ప్రారంభించరేమి?


నిరుపయోగంగా ఉన్న అదనపు తరగతి గది

రావిపాడు (కంభం), న్యూస్‌టుడే: సర్వశిక్ష అభియాన్ కింద రావిపాడు ప్రాథమిక పాఠశాలకు అదనపు తరగతి గది నిర్మించడానికి ప్రభుత్వం రూ.6.50లక్షలు మంజూరు చేసింది. తీరా నిర్మాణం పూర్తయిన తరువాత గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో ఉన్న పాఠశాలలో ప్రాథమిక పాఠశాలను విలీనం చేసి ఆదర్శ పాఠశాలగా మార్చారు. దీంతో లక్షల ఖర్చు చేసి కట్టిన భవనాలు నిరుపయోగంగా ఉంటున్నాయి. మరోవైపు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం పాతభవనంలోనే కొనసాగుతోంది. భవనాలను నిరుపయోగంగా వదిలేయకుండా అంగన్‌వాడీ లాంటి ఇతర కార్యాలయాలకు కేటాయించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

7న జిల్లా బేస్ బాల్ సీనియర్ జట్టు ఎంపిక

ఒంగోలు గ్రామీణం: జిల్లా బేస్ బాల్ సంఘం ఆధ్వర్యంలో పేస్ గ్లోబల్ పాఠశాల వద్ద ఈ నెల ఏడో తేదీ ఉదయం 9 గంటలకు జిల్లా సీనియర్ల జట్టును ఎంపిక చేయనున్నట్లు జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి వేమారెడ్డి తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకూ తూర్పు గోదావరి జిల్లా కాకినాడలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామన్నారు. వివరాలకు 77024 79580ను సంప్రదించాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నెక్ కోడిగ్రుడ్ల ధరలు

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.75 పై॥
★ నెక్ విజయవాడ ఆఫీసు. ఫోన్: 0866-6582559

చికెన్ ధరలు



కోళ్ల ఫారం ధర
బ్రాయిలర్ (వెన్‌కాబ్) (కిలో 1కి రూ.లలో)
హైదరాబాద్-96, కర్నూలు-96, విజయవాడ-91, తూర్పు, పశ్చిమ గోదావరి-89, చిత్తూరు-78, నెల్లూరు - 88, విశాఖపట్నం - 87, గుంటూరు -91, ఒంగోలు - 93.

బయోమెట్రిక్‌లో జిల్లాకు ప్రథమ స్థానం

ఒంగోలు విద్య, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల బయోమెట్రిక్ వినియోగంలో గత మూడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా ప్రథమ స్థానంలో నిలుస్తోందని డీఈవో వి.ఎస్.సుబ్బారావు తెలిపారు. జిల్లాలో మొత్తం 3100 ప్రభుత్వ, జడ్పీ, మోడల్, కేజీబీవీ, పురపాలక పాఠశాలల్లో బయోమెట్రిక్ విధానం అమలు చేస్తుండగా- 93.7 శాతం సరాసరితో ప్రథమ స్థానంలో కొనసాగుతున్నామన్నారు. విద్యాశాఖ కమిషనరేట్ ఐటీ సెల్ అధికారులు జిల్లా బయోమెట్రిక్ అధికారులకు అభినందనలు తెలిపారన్నారు.

పొగాకు రైతుకు సెగ

▶ రాయితీ పరికరాలకు కత్తెర ▶ ఖర్చు తగ్గించుకుంటున్న బోర్డు

జిల్లాలో ప్రధానంగా పొగాకు పంట ఎక్కువ విస్తీర్ణంలో సాగువుతుండగా- మరోవైపు ఎక్కువ మంది రైతులు దానినే నమ్ముకుని వ్యవసాయం చేస్తున్నారు. దాంతో రైతుల సంక్షేమం దృష్ట్యా మార్కెట్‌లో గిట్టుబాటు ధర దక్కేలా కేంద్ర ప్రభుత్వం అప్పట్లో పొగాకు బోర్డును ఏర్పాటు చేసింది. కానీ, ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆదేశాల మేరకు పొగాకు పంటను నియంత్రించాలనే ఉద్దేశంతో ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆంక్షలను ప్రవేశపెట్టింది. ఆ క్రమంలో ఇప్పటికే పంట ఉత్పత్తి పరిమాణాన్ని తగ్గించగా, ఈ ఏడాది రైతులకు ఎరువుల సరఫరాను నిలిపివేసింది. తాజాగా రాయితీపై అందజేసే పరికరాలకూ కోత విధించారు.



పొగాకు బోర్డు ప్రాంతీయ కార్యాలయం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే:

జిల్లాలో దక్షిణాది నల్లరేగడి నేలల పరిధిలోని వేలం కేంద్రాల కింద 14,563 మంది రైతులు ఈ ఏడాది పొగాకు పంట సాగు నిమిత్తం 12,390 బ్యారన్ల లైసెన్సులను పునరుద్ధరించుకున్నారు. దక్షిణాది తేలిక నేలల పరిధిలోని వేలం కేంద్రాల కింద 13,077 మంది రైతులు ఈ ఏడాది పంట సాగు నిమిత్తం 8,556 బ్యారన్ల లైసెన్సులు పునరుద్ధరించుకున్నారు. ఇందుకు సుమారు 42 వేల హెక్టార్ల విస్తీర్ణంలో పంట సాగుకు బోర్డు అనుమతి ఇచ్చింది. రైతు తాను పండించిన ఉత్పత్తిని వేలం కేంద్రాల్లో అమ్ముకోవాల్సి ఉంటుంది. వ్యాపారులు ముందస్తుగా లైసెన్స్ తీసుకుని.. తమ బ్యాంకు గ్యారెంటీని బోర్డుకు సమర్పిస్తారు. వేలం ప్రక్రియకు సంబంధించి రైతు, వ్యాపారికి మధ్యస్తంగా ఉన్న బోర్డు- ఇద్దరి దగ్గర సేవా రుసుము కింద ఒక శాతం చొప్పున వసూలు చేస్తుంది. బోర్డు అనుమతికి మించి పంట ఉత్పత్తి చేసే రైతుల నుంచి అపరాధ రుసుము వసూలు చేస్తుంది. ఆ నిధులతో ఉద్యోగుల జీత భత్యాల దగ్గరి నుంచి వేలం కేంద్రాల నిర్వహణ జరుగుతుంది. 2015-16 ఆంధ్రా సీజన్‌కు సంబంధించి జిల్లాలో 12 వేలం కేంద్రాలు ఉన్నాయి. పంట ఉత్పత్తి పరిమాణం తగ్గించడం, దానికి తోడు వర్షాభావ పరిస్థితుల కారణంగా దిగుబడులు గణనీయంగా తగ్గడంతో పొదిలి-1, పొదిలి-2 వేలం కేంద్రాలు; వెల్లంపల్లి-1, వెల్లంపల్లి-2 వేలం కేంద్రాల ఆదాయ వ్యయాలను బోర్డు పరిశీలించింది. ఆయా కేంద్రాల నిర్వహణ భారమని భావించింది. దాంతో ఆయా కేంద్రాలను గత ఏడాది విలీనం చేశారు. ఇటీవల రైతు నాయకులు ఈ ఏడాది తిరిగి పాత కేంద్రాలను పునరుద్ధరించి.. వచ్చే ఏడాది అమ్మకాలు నిర్వహించాలని బోర్డును కోరినా.. అటు నుంచి స్పష్టమైన హామీ రాలేదు.



బ్యారన్

పులి మీద పుట్రలా...

పంట సాగుకు పెరుగుతున్న పెట్టుబడి... తగ్గుతున్న దిగుబడి తదితరాలతో మార్కెట్లో ఒడిదొడుకులు ఎదుర్కొంటున్న రైతును ఆదుకునేందుకు బోర్డు ఆవిర్భావం నుంచి రాయితీపై పరికరాలు అందిస్తోంది. ఎరువులనూ సరఫరా చేస్తోంది. అందుకు అయ్యే సొమ్మును అమ్మకాల తర్వాత రైతు ఖాతా నుంచి జమ చేసుకునేది. తద్వారా రైతుకు పెట్టుబడి ఖర్చులకు కొంత ఊరట లభించేది. కానీ, ఎరువుల సరఫరాకు సంబంధించి బోర్డుపై ఆరోపణలు రావడంతోపాటు మార్గదర్శకాలు మారాయంటూ ఈ ఏడాది రైతులకు ఎరువుల సరఫరా నిలిపివేసింది. దాంతో రైతులు బయట వ్యాపారులను ఆశ్రయించారు. తాజాగా రాయితీ పరికరాలకు కోత విధించారు. బ్యారన్ క్యూరింగ్ నిమిత్తం అవసరమయ్యే వెంచురీ పొయ్యి, గ్రేడింగ్‌కు టార్పాలిన్ పట్టలు, తెగుళ్ల నివారణకు లింగాకర్షక బుట్టలు, జిగురు అట్టలను.. ఆయా విభాగాలను బట్టి 25 నుంచి 50 శాతం రాయితీపై పంపిణీ చేసేవారు. పంటకు నీటి తడి అందించేందుకు దక్షిణాది తేలిక నేలల పరిధిలోని కందుకూరు-1, కందుకూరు-2. పొదిలి-1, పొదిలి-2 వేలం కేంద్రాల రైతులకు పీవీసీ పైపులను రాయితీపై సరఫరా చేసేవారు. ఈ ఏడాది నుంచి ఆయా పరికరాల పంపిణీని బోర్డు నిలిపివేసింది. వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు ఈ ఏడాది పొగాకు తోటలకు నీటి తడి అందిస్తున్నారు. బోర్డు పైపులు సరఫరా చేయకపోవడంతో అద్దెకు తెచ్చుకుంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో పైపులకు ఉన్న గిరాకీ కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పైపుల సరఫరా నిలిపివేయడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం ఈ ఏడాది బల్క్ షెడ్లు, నిర్మాణానికి విస్తీర్ణాన్ని బట్టి రూ. 6,500 నుంచి రూ. 15వేల వరకూ, గ్లాస్ ఊల్ రూఫ్ ఇన్సులేషన్‌కు 25 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు అధికారులు ప్రకటించారు.

ఇచ్చే వరకూ రాయితీపై పోరాడుతా

రైతుల సంక్షేమం దృష్ట్యా రాయితీపై పరికరాలు అందించే వరకూ పోరాడుతా. ఇదే విషయాన్ని బోర్డు కార్యదర్శి దృష్టికి తీసకువెళతా. రైతు తమకు అవసరమయ్యే పరికరాలను కొనుగోలు చేసి సంబంధిత బిల్లును వేలం కేంద్రాల అధికారి దృష్టికి తీసుకువెళితే.. సదరు రాయితీని ఖతాలో నేరుగా వేసేలా చర్చిస్తా.

– బాలినేని సీతయ్య, పొగాకు బోర్డు సభ్యులు

విజ్ఞాన యాత్రకు పొగాకు రైతులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: దక్షిణాది నల్లరేగడి నేలల పరిధిలోని ఆరు వేలం కేంద్రాలకు చెందిన 30 మంది రైతులు విజ్ఞాన యాత్ర నిమిత్తం మంగళవారం స్థానిక దక్షిణ బైపాస్ సమీపంలోని పొగాకు బోర్డు ప్రాంతీయ కార్యాలయం నుంచి బయలుదేరారు. హైదరాబాద్‌లోని ఎన్ఐపీహెచ్ఎం సంస్థలో వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు, సస్య రక్షణ చర్యలపై మూడు రోజులపాటు నిర్వహించనున్న శిక్షణకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ప్రాంతీయ కార్యనిర్వహణాధికారి ఉమామహేశ్వరరావు జెండా ఊపి విజ్ఞాన యాత్రను ప్రారంభించారు.



హైదరాబాద్ బయలుదేరిన పొగాకు రైతులు

BANK EXAMS
GENERAL AWARENESS

ప్రతిభ

Present CEO of NCDEX is ...?



Writer:
Veeraswamy. A
Subject Expert

1. PCA framework initiated by RBI to monitor certain performance indicators of the banks. In this context, PCA stands for ....
   1) Prompt Corrective Action
   2) Punitive Corrective Action
   3) Punish Corrective Action
   4) Punctual Corrective Action
   5) Preference Coercive Action
2. Prompt Corrective Action is triggered by RBI when banks breach certain regulatory requirements like CRAR , ROA and NPA. In this context, CRAR, ROA and NPA stand for ....
   1) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
   2) Capital to Risk (Weighted) Assets Ratio, Rotation On Assets and Non-Performing Assets
   3) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Notable-Performing Assets
   4) Capital to Random (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
   5) Capital to Risk (Weighted) Assets Ratio, Ruin Of Assets and Non-Performing Assets
3. On 20th December 2017, RBI puts Bank of India under Prompt Corrective Action. Who is the present MD & CEO of Bank of India?
   1) Rajanish Kumar
   2) Usha Ananthasubramanian
   3) Aditya Puri 4) M.K.Sharma
   5) Dinabandhu Mohapatra
4. The Non-Executive Chairman of Bank of India is ....
   1) Ravi Venkatesan 2) Ashwani Kumar
   3) T.C. Venkat Subramanian
   4) T C A Ranganathan 5) G. Padmanabhan
5. Which among the following bank so far not cover under Prompt Corrective Action by 20th December 2017?
   1) IDBI 2) UCO bank
   3) State Bank of India 4) Dena Bank
   5) Central Bank of India
6. On 22 December 2017, Loksabha was informed by Shiv Pratap Shukla that 'the amount lost on account of frauds during 2016-17 was Rs 16,789 crore' in banks and select financial institutions. In this context, who is Shiv Pratap Shukla?
   1) Chairman , SEBI
   2) Chairman,Economic Advisory Council to the Prime Minister
   3) Finance Secretary
   4) Deputy Governor, RBI
   5) Union Minister of State for Finance
7. By the end of September 2017, as government informed Loksabha, the Gross Non-performing Assets (NPAs) of banks crossed ....
   1) Rs 6.50 lakh crore 2) Rs 8.50 lakh crore
   3) Rs 9.50 lakh crore 4) Rs 5.50 lakh crore
   5) Rs 10.50 lakh crore
8. HDFC Bank's Artificial Intelligence (AI) - based chatbot is ....
   1) Inka 2) Laxmi100 3) Eva
   4) Trail 5) GoogBot
9. Shashi Arora stepped down as the CEO and Managing Director of .... after controversy over Aadhaar e-KYC
   1) India Post Payment Bank
   2) Vodafone M-Pesa 3) FINO PayTech
   4) Airtel Payments Bank
   5) Paytm Payment Bank
10. CCEA (Cabinet Committee on Economic Affairs) SCBTS scheme of Rs.1300 crore for Capacity Building in ....
    1) Leather Sector
    2) Information Technology
    3) Textile Sector 4) Jute Industry
    5) Coal Sector
11. Cabinet Committee of Economic Affairs (CCEA) headed by ....
    1) Finance Minister 2) Governor, RBI
    3) Prime minister of India
    4) Minister of State for Finance
    5) Minister of Corporate Affairs
12. SEBI raised the investment limit for FPIs in Central Government securities. The term FPI stands for ....
    1) First Portfolio Investors
    2) Front Portfolio Investors
    3) Foreign Position Investors
    4) Foreign Portfolio Investors
    5) Folio Portfolio Investors
13. World Bank committed $125 million loan to India for the STRIVE scheme. STRIVE stands for ....
    1) Skills Suggestion for Industrial Value Enhancement
    2) Skills Strengthening for Industrial Vote Enhancement
    3) Skills Strengthening for Industrial Value Enhancement
    4) Skills Strengthening for Initiation Value Enhancement
    5) Skills Store for Industrial Value Enhancement
14. Which Bank announced signing MOU with Sahaj e-Village for extending its banking service in remote areas through Business Correspondent Agent (BC) model?
    1) Karnataka Bank
    2) Kotak Mahindra Bank
    3) AU Small Finance Bank
    4) Bank of Baroda
    5) Equitas Small Finance Bank
15. RBI imposed a penalty of Rs. 5 crore on .... for non-compliance with its directions on 'Cheque Purchase or Discounting, Bill Discounting, and KYC' norms on 12th December 2017?
    1) SBI 2) Union Bank of India
    3) Syndicate Bank 4) Bank of India
    5) Kotak Mahindra Bank
16. HDFC Realty and HDFC Developers acquired by .... for Rs.357 crore
    1) UBER 2) Paytm 3) Quikr
    4) OLA 5) Amazon
17. Finance Minister on 7 December 2017 said that FDRI Bill protects the rights of depositors of the banks. In this context, FRDI Bill stands for ....
    1) Financial Resolution and Deposit Insurance Bill
    2) Financial Revolution and Deposit Insurance Bill
    3) Financial Resolution and Deposit Investigation Bill
    4) Fund Resolution and Deposit Insurance Bill
    5) Financial Reduction and Deposit Insurance Bill
18. Bhavantar Bhugtan Yojana (Price deficit financing scheme) launched by which state?
    1) Uttar Pradesh 2) Madhya Pradesh
    3) Bihar 4) Arunachal Pradesh 5) Goa
19. In Bhavantar Bhugtan Yojana, Madhya Pradesh Government would pay the farmers the difference between modal rate (the average prices in major mandis) and the MSP for the kharif crops if the latter prices could not be fetched by them. In this context, MSP stands for ....
    1) Minimum Slow Price
    2) Model Support Price
    3) Minimum Standard Price
    4) Minimum Support Price
    5) Maximum Support Price
20. National Investment and Infrastructure Fund (NIIF) inks pact worth .... with Abu Dhabi Investment Authority
    1) $2 billion 2) $1.5 billion 3) $3 billion
    4) $1 billion 5) $1 million
21. NIIF is a fund created by the Government of India for enhancing infrastructure financing in the country. Present CEO of NIIF is.......?
    1) Rajiv Dhar 2) Srinivas Jain
    3) Subramanayam Amara 4) Sujoy Bose
    5) Saurabh Jain
22. USA central bank raised the bench mark interest rate to 1.25 % - 1.5 % recently. Present chair person of the US Federal Reserve is.......
    1) Janet Yellen 2) Jim-Yong-Kim
    3) Christine Lagarde 4) Suma Chakrabarti
    5) Werner Hoyer
23. The deadline for linking Aadhaar with financial investments/ instruments extended till ....
    1) March 1, 2018 2) January 31, 2018
    3) December 31, 2018 4) April 30, 2018
    5) March 31, 2018
24. Which among the following became the first-ever broking arm of a bank to take membership of a commodity exchange by registering itself with NCDEX on 4 December 2017?
    1) HDFC Securities
    2) Kotak Mahindra Securities
    3) Axis Securities 4) ICICI Securities
    5) SBI Securities
25. National Commodity & Derivatives Exchange Limited (NCDEX) is an online multi commodity exchange. It was incorporated in ....
    1) 2000 2) 1999 3) 2010 4) 2003 5) 2012
26. Where is the headquarters of NCDEX?
    1) Delhi 2) Pune 3) Mumbai
    4) Kolkata 5) Hyderabad
27. Present CEO of NCDEX is ....
    1) Samir Shah 2) Sujay Bose
    3) T.S.Vijayan 4) Santosh Kumar Gangwar
    5) Arun Jaitley
28. Punch line of NCDEX is ....
    1) Pragati Ka Solid Exchange
    2) Experience The New
    3) The edge is Efficiency
    4) Stock of the Nation
    5) Reap The Opportunity
29. Government of India engaged which bank to enable online payments at 470 mandis integrated with national portal of electronic National Agriculture Market (e-NAM)?
    1) HDFC bank 2) ICICI bank
    3) United bank of India 4) Yes bank
    5) Bank of Baroda
30. World Bank and .... releases the Financial Sector Assessment (FSA) and Financial System Stability Assessment (FSSA) respectively.
    1) AIIB 2) ADB 3) IMF
    4) NDB 5) US Federal Bank
31. Union government on 30 October 2017 set up Alternative Mechanism panel, to consider and oversee mergers among the country's 21 state-run banks. The panel headed by ....
    1) Arun Jaitley 2) Urjith Patel
    3) P. Radhakrishnan 4) Shiv Pratap Shukla
    5) Rajiv Shukla
32. Which committee in 1991 recommended that the actual numbers of public sector banks need to be reduced?
    1) Y.V.Reddy 2) Raja Challiah
    3) M. Narasimham 4) Bimal Jalan
    5) Manmohan Singh
33. In 2014, which committee suggested that government either merge or privatize state-owned banks?
    1) Chidambaram 2) Rangarajan
    3) Usha Thorat 4) P.J.Nayak
    5) Syamala Gopinath
34. Which Bank merged with Kotak Mahindra Bank in 2014?
    1) ICICI Bank 2) Axis Bank
    3) ING Vysya 4) Indus Ind Bank
    5) Karnataka Bank Limited
35. In 2010, which Associate of SBI merged with SBI?
    1) State Bank of Hyderabad
    2) State Bank of Mysore
    3) State Bank of Patiala
    4) State Bank of Indore
    5) State Bank of Bikaner and Jaipur
36. State Bank of Saurashtra merged with which bank in 2008?
    1) Bank of Baroda 2) Bank of Saurashtra
    3) ICICI Bank 4) SBI
    5) Union Bank of India
37. RBI has discretionary powers to approve the voluntary amalgamation of two banking companies under the provisions of .... of the Banking Regulation Act, 1949.
    1) Section 32A 2) Section 14A
    3) Section 44A 4) Section 34A
    5) Section 4A

★ Bank of Madhura Limited merged with .... A: 2
1) HDFC bank 2) ICICI
3) Andhra Bank 4) Bank of Baroda 5) Axis Bank

★ Which Bank merged with Oriental Bank of Commerce in 2004? A: 3
1) Bank of Calcutta 2) Bank of Rajasthan
3) Global Trust Bank Limited 4) Bank of Upper Shimla
5) Bank of Maharashtra

Answers

1-1	11-3	21-4	31-1
2-1	12-4	22-1	32-3
3-5	13-3	23-5	33-4
4-5	14-3	24-3	34-3
5-3	15-3	25-4	35-4
6-5	16-3	26-3	36-4
7-2	17-1	27-1	37-3
8-3	18-2	28-1	
9-4	19-4	29-2	
10-3	20-4	30-3	

ఏపీ టెట్

ENGLISH METHODOLOGY

Teaching is a continuous process. In the process of teaching and learning careful selection of a method or approach is significant. A good teacher always in search of a good method or approach for his/her successful teaching. In fact the selection of a right method or approach paves the way for efficient learning.

ప్రతిభ

Oral fluency is the hall mark of...?

METHODS OF TEACHING ENGLISH APPROACHES, METHODS AND TECHNIQUES

'A language teaching method is a single set of procedures which teachers are to follow in the class room. Methods are usually based on a set of beliefs about the nature of language and learning.'

- DAVID NUNAN (2003)

There are variety of terms which are sometimes used interchangeably in the same sense. Method, approach and technique are the terms that have created a lot of confusion in the minds of teachers of language. It is worthwhile to define these terms before the discussion of different methods, approaches and techniques can be taken up.



Writer:
Sk. Rahamatulla
Subject Expert

DIRECT METHOD

'A language could best be taught By using it actively in the class room' -Franke

METHOD

1. An overall procedure for an orderly presentation of language material.
2. Concerned with 'How to teach'?
3. Involves selection, grading, presentation and repetition of instructional material.
Eg: GT Method, Direct Method, Bilingual Method.

APPROACH

1. Refers to the nature of language.
2. It is axiomatic
3. Needs no support to justify its effectiveness.
4. States a point of view or philosophy or an assumption.
Eg: Structural Approach, Communicative Approach

TECHNIQUE

1. Refers to a class room device, a trick or strategy to achieve the objective of teaching.
2. It is implementational.
Eg: Using flash cards, Using substitution tables, Language games etc

METHODS OF TEACHING ENGLISH

GT- METHOD

★ This method was mainly advocated by the German scholars Johann Seidenstucker, Karl Plotz, HS OllenDorf and Johann Meidienger
★ Grammar is believed to be the starting point of instruction

Characteristic features:

★ Also known as Classical method/ Prussian method (USA).
★ Foreign phraseology can be learnt through translation.
★ Word-for word translation is the focus.
★ Vocabulary is taught through bilingual list.
★ Grammar is taught deductively (Rules first-Examples next).
★ Structures of English are learnt by comparing and contrasting with that of mother tongue.
★ Priority is given to accuracy and completeness of sentences.

Advantages:

★ Establishes a bond between foreign phraseology (new ideas) and mother tongue (old ideas). Proceeds from known to unknown.
★ Not required by the teacher to use sophisticated or extensive A.V.Aids.
★ Rapid expansion of vocabulary is possible.

Limitations:

✪ Literal translation (word for word translation) ruins the sense and sometimes becomes ridiculous.
✪ Natural order of language learning (LSRW) is not followed. The teacher takes up reading first followed by writing.
✪ No scope for the students to learn English quickly, the mother tongue influence becomes the hurdle.
✪ Oral practice is neglected.

Characteristic features:

★ Establishes a direct bond between word, idea and experience.
★ Translation in every form is banished from the class room.
★ Attaing oral fluency (speech training) is the prime focus.
★ Vocabulary is taught by means of objects/ natural context.
★ Grammar is taught inductively (Examples first Rules-next)
★ Unit of teaching is a sentence.
★ Extensive use of AV aids.

Advantages:

★ Makes the pupils think in English.
★ Cramming of words is discouraged (memorisation).
★ An English atmosphere is created in the class room.

Limitations:

✪ Concentrates on oral aspect of language learning and ignores reading and writing.
✪ Laborious method as it needs lot of preparation by the teacher.
✪ Complete banishment of use of M.T is not possible.
✪ According to Thomson & Wyatt we cannot forbid the child to think in his mother tongue.
✪ Expensive method as it needs lot of AV Aids.

Bilingual method

★ Invented by Professor C.J. Dodson of Wales University.
★ Mother tongue is used to activate the target language by the teacher.
★ A mid way approach between GT- Method and Direct Method.

Characteristic Features:

★ Mother tongue equivalents of English words are told to the class.
★ Rules of grammar are not taught separately.
★ Word for word translation is not done by the teacher. When the meaning of a word is difficult to explain it is translated into mother tongue.
★ The use of mother tongue is made only at the initial stages. This practice is dropped as soon as students develop sufficient vocabulary of foreign language.
★ Sentence is the unit of teaching.

Advantages:

★ Less expensive than direct method.
★ Not necessary to use costly aids.
★ Easy for the language teacher to deal with a heterogeneous class.

Limitations:

✪ Careless handling of this method would end up as GT method.
✪ May be suitable for adult learners.
✪ Students are likely to develop an undesirable habit of language mix ups that may last long.

Dr. West's New Method

'Learning to read a language is by far The shortest road to speak and write it.'

- Dr.West

★ This method is also known as Reading method or Text Book method.
★ Dr. M.P.West, the former Director of Education and Principal of Training College in Bengal in Pre Independent India was the propounder of this method.
★ Dr.West says 'the bilingual child does not so much need to speak his second language (English) but rather to read it.'

Characteristic features:

★ A revolt against Direct method.
★ As there are more chances of hearing in correct English for the Indian students, this method therefore envisages emphasis on 'Reading skills'.
★ It gives due importance to Text Books and Readers.
★ Permits the use of mother tongue wherever necessary.
★ Dr.West laid emphasis on silent Reading.

Advantages:

★ Reading helps to make the writing easy.
★ It helps to increase the vocabulary of the students.
★ This method is economical in terms of time and money.

Limitations:

✪ Dr.West's notion that ability to read should be developed before developing the ability to speak does not seem sound because reading has some inner speech in it.
✪ Emphasis on reading rather than speech is against the Psychological principle that we always learn a new language by first speaking it.

TOTAL PHYSICAL RESPONSE

★ Total Physical Response is established by James Asher, an experimental Psychologist.
★ Listening comprehension plays a vital role in language learning.

Characteristic features:

★ Learners learn by doing things.
★ Imperative drills (command) make the learners to acquire the language.
★ This method believes in the fact that children develop Listening competence before they gain speech and expression.
★ This method believes in the Psychological principle advocated by Jean Piaget who holds that child acquires language through motor movement.
★ Grammar is taught inductively.

Advantages:

★ Practice in the target language makes young children speak. Adhering to instructions (following commands) paves the way to acquire the target language.
★ Learning is made permanent as it is experienced.
★ It is more enjoyable and less stressful.

Limitations:

✪ The whole of language cannot be taught through commands.
✪ It is difficult to teach Reading and writing skills through TPR.

MODEL QUESTIONS

1. Oral fluency is the hall mark of ....
1) GT method 2) Direct method
3) Bilingual method 4) Dr.West's method

2. 'Imperative drills in the class room'- is the chief tenet of ....
1) Direct method 2) Reading method
3) Prussian method 4) TPR

3. The learners cannot be confident in speech in the target language when the teacher seeks to adopt ....
1) GT method 2) Direct method
3) TPR 4) Bilingual method

4. To make students speak and write fluently and accurately in the target language is the basic idea of ....
1) Bilingual method 2) Direct method
3) GT method 4) Reading method

5. A reaction to GT method is ....
1) TPR 2) Bilingual method
3) Prussian method 4) Direct method

6. 'Learning to read a language is by far the shortest road to speak and write' applies to ....
1) Dr.West's New method 2) TPR
3) Direct method 4) GT method

7. The restricted use of M.T by the teacher is the principle of ....
1) GT method 2) Prussian method
3) Bilingual method 4) Reading method

8. Use of bilingual lists to teach vocabulary prevails in ....
1) Reform method
2) Prussian method
3) Text Book Method
4) Total Physical method

Answers

1-2 2-4 3-1 4-2 5-4 6-1 7-3 8-2


శ్రీకాకుళం జిల్లా టెక్కలికి చెందిన ప్రసాద్ రేషన్ కార్డు మంజూరు కోసం 1100కు ఫిర్యాదు (1100801366 7157) చేసినట్లు పర్చూరు రెవెన్యూ కార్యాలయానికి సమాచారం వచ్చింది. అనేకసార్లు దరఖాస్తు చేసినా ఇవ్వలేదని అందులో పేర్కొనట్లు నమోదు చేశారు. ఫిర్యాదులో ఇచ్చిన ఫోన్ నెంబర్‌కు స్థానిక రెవెన్యూ అధికారులు సంప్రదించగా, తమది సంతనూతలపాడు గ్రామమని, ప్రస్తుతం టెక్కలిలో ఉంటున్నట్లు తెలిపారు. తనకు రేషను కార్డు ఉందని తాను కార్డు కోసం ఎవరికి ఫిర్యాదు చేయలేదని చెప్పారు.

పర్చూరు మండలం దేవరపల్లికి చెందిన తోకల భార్గవి తనకు రేషను సరకులు సక్రమంగా ఇవ్వడంలేదని ఫిర్యాదు (1100813693916) చేసినట్లు పర్చూరు రెవెన్యూ కార్యాలయానికి సమాచారం వచ్చింది. ఫిర్యాదులో పేర్కొన్న నంబరుకు ఫోన్ చేయగా, తానెవరికీ ఫిర్యాదు చేయలేదని తమకు రేషన్ సక్రమంగానే ఇస్తున్నట్లు తెలిపింది.

పర్చూరు మండలం చెరుకూరుకు చెందిన నల్లమోతుల అంజమ్మ రేషను కార్డు కోసం (1100801352 5827) విన్నవించినట్లు పర్చూరు రెవెన్యూ కార్యాలయానికి సమాచారం వచ్చింది. ఫిర్యాదులో పేర్కొన్న నంబరుకు రెవెన్యూ అధికారులు ఫోన్ చేయగా, చెరుకూరు వీఆర్‌ఏకి వెళ్లింది. తాను ఎవరికీ ఫిర్యాదు చేయలేదని, తన నెంబరు ఎవరిచ్చారో తెలియదని చెప్పారు.

పర్చూరుకు చెందిన ఆదిమూలపు చిట్టిబాబు పట్టాదారు పాసు పుస్తకాలకు దరఖాస్తు చేసినా ఇవ్వడంలేదని మీకోసం ద్వారా ఫిర్యాదు (6110011249018 19550) చేసినట్లు పర్చూరు రెవెన్యూ కార్యాలయానికి సమాచారం వచ్చింది. ఫిర్యాదులో పేర్కొన్న నంబరుకు రెవెన్యూ అధికారులు ఫోన్ చేయగా తాను కర్ణాటక రాష్ట్రం మైసూర్‌లో ఉంటానని తాను ఎలాంటి వినతి చేయలేదని చెప్పడం గమనార్హం.

బృహత్తర ఆశయం నీరుగారుతోంది !



- తప్పుడు నెంబర్లతో ఫిర్యాదులు
- 1100 నెంబరు దుర్వినియోగం
- సెల్ఫీతో అధికారులకు తలనొప్పి

పర్చూరు, న్యూస్‌టుడే:

ప్రజల ఫిర్యాదులు పారదర్శకంగా, సత్వరం పరిష్కరించాలన్న బృహత్తర ఆశయంతో ప్రభుత్వం ఏర్పాటుచేసిన నెంబర్ దుర్వినియోగమవుతోంది. దీంతో అసలు వారికి సేవ చేయాలన్న లక్ష్యం నీరుగారుతోంది. 1100 నెంబర్‌ద్వారా వచ్చే సమస్యలు అధికారులకు ఇబ్బందికరంగా మారాయి. ఫిర్యాదులలో ఇచ్చిన నెంబర్లకు ఫోన్ చేస్తే మేం అసలు ఫిర్యాదు చేయలేదని కొందరు ... ఆ ప్రాంతానికి చెందని వారుగా మరికొందరు ఉంటున్నారు. ఇళ్ల స్థలం లేదా ఇంటి మంజూరు, రేషను కార్డు తదితర పథకాల కోసం ఫిర్యాదుచేసిన వారిని సంతృప్తి పరచేదెలాగో అర్థంకాక తలలు పట్టుకుంటున్నారు. అర్జీలను విచారించి అర్హుల జాబితాలో నమోదు చేయడం వరకే తాము చేయగలమని, అప్పటికప్పుడు మంజూరు చేయడం సాధ్యంకానందున సంతృప్తిపరచడం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నిస్తున్నారు. ఇంటి స్థలం ఇవ్వాలంటే భూసేకరణ చేయాలి. అప్పటికప్పుడు చేయడం సాధ్యమయ్యే పనికాదు. అలాంటప్పుడు ఈ సమస్య నుంచి ఎలా గట్టెక్కాలని వారు ప్రశ్నిస్తున్నారు.

కొత్త నిబంధనలతో...

రేషను కార్డుకు అర్హులయితే వెంటనే సంబంధిత సర్వర్‌లో పేరును అప్‌లోడ్ చేస్తామని, వెంటనే కార్డు ఇవ్వడం సాధ్యంకాదని అధికారులు వివరిస్తున్నారు. దీన్ని బాధితులకు తాము వివరించలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇక ఫిర్యాదుదారులకు ఫోన్ చేస్తే, వారు తమకు తెలియదని చెప్పడం అధికారులను విస్మయానికి గురిచేస్తోంది. ఫిర్యాదుదారులను సంతృప్తి పరచి వారితో సెల్ఫీ దిగి అప్‌లోడ్ చేయాలనే నిబంధన ఇక నెరవేర్చడం వారికి సాధ్యం కావడం లేదు. ఫిర్యాదుదారులు మహిళలైతే ఉద్యోగులతో సెల్ఫీ తీయించుకునేందుకు ఎలా సాధ్యపడుతుందని వారంటున్నారు. అర్హుల జాబితాలో నమోదు చేసి సమస్య పరిష్కరించినట్లు నివేదించినా ఆతర్వాత మళ్లీ ఫోన్ చేసి సమస్య పరిష్కారమయిందా అని అడిగితే సంబంధిత ఫిర్యాదుదారు కాలేదని చెబుతున్నాడని తమ పరిధిలో లేనివాటిని ఎలా పరిష్కరించగలమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విశాఖపట్నం జిల్లా నర్సీపట్నానికి చెందిన గోవాడ పద్మావతి (11008013525827) రేషను కార్డు కోసం దరఖాస్తు చేసినట్లు పర్చూరు రెవెన్యూ కార్యాలయానికి సమాచారం వచ్చిందని అధికారులు చెబుతున్నారు. ఫిర్యాదులో పేర్కొన్న చరవాణి నంబరుకు స్థానిక రెవెన్యూ అధికారులు ఫోన్ చేయగా, తమకు అంత్యోదయ కార్డు ఉందని తెల్లకార్డు కోసం తాము దరఖాస్తు చేయలేదని పేర్కొన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే తామేం చేయగలమని వారంటున్నారు. 1100కు వచ్చే ఫిర్యాదులను సంబంధిత కార్యాలయాలకు పంపకుండా ఇతర ప్రాంతాలకు పంపడం ఏమిటో అర్థం కావడంలేదని వాపోతున్నారు.

ప్రారంభం కాని కర్ర కొనుగోళ్లు

- రైతులకు తప్పని ఇక్కట్లు

న్యూస్‌టుడే - చీమకుర్తి




బోసిపోతున్న లారీ కాటా

నూతన సంవత్సరం ఆరంభం నుంచి సుబాబుల్ కర్ర కొనుగోళ్లను పునఃప్రారంభింప చేస్తామంటూ పేపరు మిల్లుల వారు చెప్పిన మాటలు ఆచరణకు నోచుకోలేదు. దీంతో సామాజిక వనాలు సాగు చేసిన రైతుల ఇక్కట్లు తీరడం లేదు. కొనుగోళ్లు నిలిపేసి ఇప్పటికే ఇరవై రోజులు కావస్తోంది. మరోవైపు పొలాల్లో కర్ర కోతకు వచ్చింది. ఇన్ని రోజుల పాటు పనులు లేకుండా కర్ర కోసే కూలీలను నిలుపుదల చేయడం ఇబ్బందికరంగా మారడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. కర్రకోతలు నిలిచి పోవడంతో చీమకుర్తి, సంతనూతలపాడు మండలాల్లోని సుమారుగా మూడు వేల మంది కూలీలు ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారు. ఇదిగో కంపెనీ వారితో మాట్లాడుతున్నాం... అదిగో మాట్లాడుతున్నాం అంటూ మార్కెట్ కమిటీ ప్రతినిధులు చెబుతున్నారు తప్పితే కొనుగోళ్లు పునఃప్రారంభింప చేసే దిశగా చర్యలు ఉండడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి...

మద్దిపాడు మార్కెట్ కమిటీకి అనుబంధంగా చీమకుర్తి మండలంలోని రెండు లారీ కాటాలు (యార్డులు) వద్ద ఏపీ పేపరు మిల్లు వారు సుబాబుల్, జామాయిల్ కర్ర కొనుగోలు చేస్తున్నారు. ఒప్పంద ధరల ప్రకారం కర్ర కొనుగోళ్లు చేయడానికి ఇష్టపడని కంపెనీ వారు వివిధ కారణాలు చూపుతూ డిసెంబరు 16 నుంచి చీమకుర్తి ప్రాంతంలో సుబాబుల్ కొనుగోళ్లను నిలిపివేశారు. అంతకు కొన్ని నెలల ముందుగానే ఐటీసీ వారు కొనుగోళ్లను ఆపేశారు. జనవరి 1 నుంచే చీమకుర్తి ప్రాంతంలో సుబాబుల్ కొనుగోళ్లను తిరిగి ప్రారంభిస్తామని కంపెనీ ప్రతినిధులు గతంలో చెప్పారు. వాస్తవానికి పదహారో తేదీన కర్ర కొనుగోళ్లను నిలిపేయగా... కంపెనీ వారి సూచనల మేరకు అంతకు వారం రోజులు ముందుగానే కర్ర కోతలను రైతులు నిలిపేశారు. సుమారు నెల రోజుల పాటు కోతలు నిలిచిపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సంతనూతలపాడు ప్రాంతంలోని లారీ కాటా వద్ద ఐటీసీ వారు కొనుగోళ్లు చేస్తుండగా... చీమకుర్తిలో మాత్రం ఆ దిశగా ఇంత వరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. చీమకుర్తి ప్రాంతంలో కర్ర కొనుగోళ్లను నిలిపేసిన ఏపీ పేపరు మిల్లు వారు... రేణంగివరంలో మాత్రం ముమ్మరంగా కొనుగోళ్లు చేస్తుండటం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. అక్కడ టన్ను రూ. 3300 కావడంతో కొనుగోళ్లు చేస్తూ... ఇక్కడ నిలిపి వేసినట్లు చెబుతున్నారు. కర్ర కొనుగోళ్లు నిలిచి పోవడం వల్ల ఆయా మండలాల్లోని వందల సంఖ్యలో రైతులతో పాటు, మూడు వేల మందికి పైగా కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. సాధారణంగా కర్రకోతకు వచ్చే కూలీలు మరే ఇతర పనులకు వెళ్లరు. సంబంధిత కూలీలను నిలుపుకోవడం రైతులకు ఇబ్బందిగా మారింది. సుబాబుల్, జామాయిల్, సరుగుడు తదితర సామాజిక వనాల కర్ర కొనుగోళ్లకు సంబంధించి ఒప్పంద ధరల అమలుకు ప్రభుత్వం రెండు మూడు రోజుల్లో జీవో జారీ చేయనుందన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మార్కెట్ కమిటీ వారు తగిన చర్యలు చేపట్టి... చీమకుర్తి ప్రాంతంలో ఏపీ పేపరు మిల్లు, ఐటీసీ వారు తక్షణం సుబాబుల్ కొనుగోళ్లను పునఃప్రారంభింప చేయాలని రైతులు కోరుతున్నారు.

జూదం.. పెనుభూతం



- రూ.కోట్లలో చేతులు మారుతున్న నగదు
- స్థావరాలు మారుస్తూ సాగుతున్న వైనం

☛ సుమారు రెండు నెలల క్రితం టంగుటూరు మండలం వల్లూరు సమీపంలోని పొలాల్లో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేశారు. పలు జిల్లాల నుంచి వచ్చిన జూదగాళ్లు అక్కడ పేకాట ఆడుతున్నట్లు గుర్తించారు. వారి నుంచి రూ. ఆరు లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు.

☛ టంగుటూరు మండలం రావివారిపాలెం వద్ద పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేశారు. 12 మందిని అదుపులోకి తీసుకుని... వారి నుంచి రూ.3.12లక్షలు స్వాధీనం చేసుకున్నారు. గతంలో ఇదే మండలంలో పలు సందర్భాల్లో నిర్వహించిన పేకాట శిబిరాల్లో కానిస్టేబుల్, హోంగార్డుల ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వారిపై కేసులు కూడా నమోదు చేశారు.

☛ చీమకుర్తి మండలం ఇలపాలవూరు సమీపంలో పోలీసులు ఇటీవల నిర్వహించిన తనిఖీల్లో 11 మంది పేకాటరాయుళ్లు పట్టుబడ్డారు. వారి నుంచి రూ.లక్ష నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే:

జిల్లాలో పేకాట జోరుగా సాగుతోంది. కోతముక్కలో కేవలం గంటల వ్యవధిలోనే రూ.కోట్లు చేతులు మారుతోంది. నిమిషాల వ్యవధిలో జీవితాలనే తారుమారు చేస్తోంది. కొందరు వ్యక్తులు ముఠాలుగా ఏర్పడి పోలీసు తాకిడి పెద్దగా ఉండని సరిహద్దు ప్రాంతాలను ఎంచుకుని ఆట సాగిస్తున్నారు. పోలీసులకు పట్టుబడకుండా ఉండేందుకు వివిధ వ్యూహాలు రచించే ముఠాలు తరచూ ప్రాంతాలను మారుస్తూ జూదం కొనసాగిస్తుండగా- ఇతర జిల్లాల నుంచి జూదగాళ్లు వచ్చి ఇక్కడ ఆడుతున్నారు. పోలీసులు తరచూ దాడులు నిర్వహిస్తున్నా జూదగాళ్ల జోరుకు పూర్తి స్థాయిలో కళ్లెం వేయలేకపోతున్నారు.

జిల్లా సరిహద్దులే కేంద్రాలుగా..

కోతముక్క నిర్వహణకు జూదగాళ్లు జిల్లా సరిహద్దు ప్రాంతాలను కేంద్రాలుగా ఎంచుకుంటున్నారు. అలాంటి ప్రాంతాలైతే పోలీసుల దృష్టి పెద్దగా ఉండదనేది వారి భావన. వీటితో పాటు అటవీ ప్రాంతాల్లో అయితే ఇక అడ్డే ఉండదన్నది వ్యూహం. దీంతో కోతముక్క విస్తృతి రోజు రోజుకూ పెరిగిపోతోంది. ఒక రోజు నిర్వహించిన స్థావరంలో.. మరో రోజు ఆట నిర్వహించకుండా తరచూ ప్రాంతాలు మారుస్తూ చరవాణి ద్వారా జూదగాళ్లకు సమాచారం ఇస్తూ వీటిని నిర్వహిస్తున్నారు. కొద్ది గంటల పాటు నిర్వహించే కోతముక్కలో సుమారు రూ. కోటి వరకూ చేతులు మారుతోందంటే అతిశయోక్తి కాదు. ఈ శిబిరాల నిర్వహణకు ఏర్పాటు చేసే వ్యక్తులే ఆడే వ్యక్తుల నుంచి ఫైల్ పేరిట రూ. వెయ్యి వరకూ వసూలు చేసి సొమ్ము చేసుకుంటున్నట్లు సమాచారం. ఇక్కడ నిర్వహించే శిబిరాలకు మైదుకూరు, ప్రొద్దుటూరు, చిలకలూరిపేట, నెల్లూరు, కావలి తదితర ప్రాంతాల నుంచి ఎంపిక చేసిన జూదగాళ్లకు హాజరవుతున్నారు.

పోలీసులకు పట్టుబడకుండా..

జిల్లాలో ఇటీవల కాలంలో పేకాటపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఎడాపెడా దాడులు నిర్వహిస్తూనే ఉన్నారు. దీంతో నిర్వాహకులు సైతం పక్కా ఏర్పాట్లతో రంగంలోకి దిగుతున్నారు. పోలీసులు కనిపెట్టలేని ప్రాంతాల్లో శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఆయా ప్రాంతాలకు సుమారు కిలో మీటరు దూరంలోనే తమకు సమాచారం ఇచ్చే వ్యక్తులను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఆట జరిగే ప్రాంతాలకు దారితీసే ప్రతి మార్గంలోనూ తమ మనుషులను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఎక్కడైనా పోలీసు ఆనవాళ్లు కనిపిస్తే సదరు వ్యక్తులు వెంటనే చరవాణి ద్వారా నిర్వాహకులకు సమాచారం ఇస్తారు. దీంతో వారంతా అక్కడి నుంచి ఉడాయిస్తారు.

తీర ప్రాంతాల్లో గుట్టుగా..

జిల్లాలోని తీర ప్రాంతాల్లో పేకాట గుట్టుచప్పుడు కాకుండా సాగిపోతోంది. పండగలు, ప్రత్యేక సెలవు దినాల్లో పేకాట శిబిరాలు ఊపందకుంటున్నాయి. తీరంలోని కొన్ని ప్రాంతాల్లో పెద్ద పెద్ద శిబిరాలతో ప్రత్యేక ఏర్పాట్లు చేసుకుని మరీ పేకాట ఆడిస్తున్నారు. తీర ప్రాంతాల్లో జరిగే కొన్ని పేకాట శిబిరాలను పోలీసులు టచ్ చేయలేని పరిస్థితి నెలకొంది. తీరంలో ఉన్న కొన్ని రిసార్టుల్లోనూ భారీగా పేకాట శిబిరాలు నిర్వహిస్తున్నారనే సమాచారం ఉంది. వారాంతాల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి బడాబాబులు ఇక్కడకు చేరుకుని పేకాట ఆడుతున్నారు. వీటిపై మాత్రం పోలీసులు పెద్దగా దృష్టి సారిస్తున్న దాఖలాల్లేవు.

దాడులూ, దౌర్జన్యాలూ..

నాలుగు నెలల క్రితం ఇంకొల్లు సర్కిల్ పరిధిలో పేకాట వివాదం తీవ్ర కలకలం రేపింది. పేకాట గురించి పోలీసులకు సమాచారం ఇస్తున్నాడనే అరోపణలపై ఒక వ్యక్తిని పర్చూరు సమీపంలో అపహరించుకుని వెళ్లారు. అతడిని విచక్షణా రహితంగా చితకబాది వదిలేశారు. ఈ వ్యవహారం పెద్ద దుమారాన్నే రేపింది. ఈ కేసులో నిందితుల్ని పోలీసులు అరెస్టు చేశారు. పర్చూరు, మార్టూరు ప్రాంతాల్లో జరుగుతున్న కోతముక్క శిబిరాల గురించి పోలీసులకు సమాచారం ఇస్తున్నాడనే అక్కసుతో అతనిపై దాడి చేసినట్లు నిందితులు అంగీకరించారు. పట్టుబడిన వ్యక్తి ప్రకాశం, గుంటూరు జిల్లాల పరిధిలో పేకాట నిర్వహణలో కీలకమైన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు.



టంగుటూరు సమీపంలో పోలీసులకు పట్టుబడిన జూదరులు(పాత చిత్రం)

హాయ్! బుజ్జీ!!



అనగనగా ఓ ఊరుంది... అక్కడంతా బోలెడు వజ్రాలు.... ఎన్నంటే టన్నులకు టన్నులు... ఏ గోడ చూసినా వజ్రాలే... ఏ గుంజ చూసినా అవే... అయితే వాటిని ఎవ్వరూ తియ్యరు... అస్సలు పట్టించుకోరు... ఎందుకో? ఏంటో?

తళుకుల్ బెళుకుల్... ఊరంతా వజ్రాల్!



ఎక్కడైనా వజ్రాలు దొరుకుతాయంటే అంతా వెళ్లి గబగబా ఏరేసుకుందాం అనుకుంటాం. అయితే ఓ చిన్న టౌనుంది. ఎక్కడంటే జర్మనీలో. చూస్తే మామూలు టౌనుల్లానే ఉంటుంది ఇదీనూ. ఇక్కడ బోలెడన్ని వజ్రాలుంటాయి. ఎన్నంటే ఏకంగా 72,000 టన్నుల వరకూనట. అయినా చిత్రంగా వాటిని ఎవ్వరూ పట్టించుకోరు.

■ ఈ ఊరి పేరు నోర్డ్‌లింగన్. వజ్రాల్ని పొదుముకున్న టౌనని దీన్ని పిలుస్తారు. ఇక్కడుండే గోడలు, దుమ్ము... ఇలా అన్ని చోట్లా వజ్రాలు నిక్షిప్తమై ఉంటాయి. కావాలని ఎవరూ వీటినిలా నిక్షిప్తం చెయ్యలేదు.

■ తొమ్మిదో శతాబ్దానికి ముందు నుంచే ఇక్కడ నివాసాలు ఉన్నాయి. అయితే అందుకు పూర్వం ఇక్కడ ఒక అగ్నిపర్వత బిలం ఉండేది. 15 మిలియన్ సంవత్సరాల క్రితం ఇక్కడో గ్రహ శకలం వచ్చి భూమిని బోలెడు ఒత్తిడితో ఢీకొంది.

■ దీంతో అక్కడ రసాయన సమ్మేళనాలు జరిగి చాలానే ఖనిజాలు పుట్టాయి. వీటిల్లో వజ్రాలూ ఉన్నాయి. అయితే అవి మైక్రోస్కోప్‌లో పెట్టి చూస్తే గాని కనిపించనంత బుల్లి బుల్లి రేణువుల్లా ఉంటాయి. ఇక్కడి దుమ్ముల్లో కలిసిపోయి ఉంటాయి.

■ కనీసం కంటికి కనిపిస్తే వాటిని మనం ఆభరణాల్లోనో, మరో విధంగానో వాడుకుంటాం. కానీ రేణువుల్లా కంటికి కనిపించకుండా ఉండే వాటిని ఏం చేసుకుంటాం. అందుకే వాటికి మార్కెట్ విలువా అంతంత మాత్రమే.

■ అందుకే వీటిని ఇక్కడ ఎవ్వరూ పట్టించుకోరన్నమాట. అయితే రెండో ప్రపంచ యుద్ధం సమయంలో జర్మనీలో భీకర వాతావరణం ఉండేది. ఎప్పుడూ యుద్ధాలు జరుగుతుండేవి. ఈ ఊరిని రక్షించుకునేందుకు ఇక్కడి వారు ఆ పక్క పక్కన దొరికే ఇసుక, మట్టిని ఉపయోగించి గోడలు కట్టుకున్నారు. దానితోనే ఇక్కడ కొన్ని ఇళ్లు కూడా కట్టుకున్నారు.

■ సూర్యరశ్మి ఎప్పుడైనా ఏటవాలుగా ఆ గోడలపై పడితే వజ్రాలు ధగధగమని మెరుస్తూ మనకు కనిపిస్తాయి తప్ప ఒట్టిగా అయితే అవి కనే కనిపించవు.

■ ఇక్కడి అగ్ని పర్వత బిలం దాదాపుగా 25 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉండేదట. దీంతో ఆ చోటంతా ఇలా చిన్న రేణువుల్లాంటి వజ్రాలు నిక్షిప్తమయ్యాయట.

■ ఈ వివరాలన్నీ తెలిపేలా ఇక్కడ ఒక మ్యూజియం కూడా ఉంది. పేరు రైస్ క్రేటర్ మ్యూజియం. ఆ అగ్ని పర్వతం పేరు మీదే దీనికీ పేరు పెట్టారు.

■ దీంతో ఈ చిత్రమైన ఊరుని, మ్యూజియంని చూడటానికి ఇక్కడికి ఏటా బోలెడు మంది పర్యాటకులు వస్తుంటారు. తమాషాగా ఉన్న ఈ వివరాలన్నీ వినడానికైతే భలేగా ఉన్నాయి కదూ!

■ వజ్రాలు చిన్న చిన్న రాళ్లలా కాకుండా ఇలా రేణువుల్లా ఎందుకు మారిపోయాయబ్బా? అని ఎవ్వరికైనా సందేహం కలుగుతుంది కదూ! అంతకు ముందు ఇక్కడ గ్రహశకలం పడటం వల్ల పుట్టిన ఒత్తిడికే ఇవిలా రేణువుల్లా మారిపోయాయని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి.

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Bomb - బామ్

Climb - క్లైమ్

ఆణిముత్యం

శక్తి అనేది డబ్బులో లేదు, మంచితనం, పవిత్రతల్లో ఉంటుంది

- స్వామి వివేకానంద

చిటపట చినుకులు!

పిల్లగాలి తెమ్మెరొకటి రాలడానికి సిద్ధంగా ఉన్న వాన చినుకుతో కబుర్లకు దిగింది. మబ్బులోని ఆ చినుకు దిగాలుగా ఉంది. కారణమడిగిన గాలితో 'ఎక్కడ రాలతానో, నా బతుకేంకానుందో' అంది దిగులుగా. 'చక్కగా మట్టిలోనో, చెరువులోనో పడతావంతేగా' అంది గాలి.

'అంటే పురుగులు, క్రిములు ఉండే మట్టిలోకో, నాచు నిండిన చెరువులోకో పడి పతనం కావాలా నేను?' అంది చినుకు ఏడుపు ముఖంతో.

'పోనీ ఏ వేడి పదార్థంపైనో పడి ఆవిరవుదువుగానీలే' అంది గాలి ఓదార్పుగా. 'అంటే పుట్టి క్షణం గడవకముందే బతుకు కడతేరిపోతుందా?' అంది చినుకు గాభరాగా.

కథ



'ఏమో! ముత్యపు చిప్పలో పడే అదృష్టం పొందుతావేమో దిగులెందుకు' అంది గాలి.

'అంటే నింగిలో స్వేచ్ఛగా విహరించిన నన్ను చిప్పలోను, తర్వాత నగలో పొదిగి బంధీగా పడి ఉండమనా?' అంది చినుకు ఉక్రోషంగా. దాని దిగులును పోగొట్టే ఆఖరి ప్రయత్నంగా గాలి 'పోనీ తళతళమంటూ స్వచ్ఛంగా తామరాకు మీద నిల్చుందువులే' అంది.

'ఛీ.. నిలిచి ఉన్న ఆకునైనా తాకలేని బతుకూ ఓ బతుకేనా?' అంది చినుకు చీదరింపుగా.

సంతోషమే లేని ఆ చినుకు ధోరణికి గాలి నిట్టూర్చింది. పక్కకు చూసింది. ఎంతో కుతూహలంతో నేలను తాకాలని తహతహలాడుతోంది ఓ చినుకు. దాని ముఖమంతా ఉత్సాహం పరుచుకుని ఉంది. ఆశ్చర్యంతో దాన్ని పలకరించింది గాలి.

'నీకు మట్టిలో కలిసిపోతానని భయం లేదా?' అడిగింది.

'ఎందుకూ! అప్పుడు నేను మట్టిలో ఖనిజ లవణాల్ని కరిగించుకుంటాను. చెట్లు నన్ను పీల్చుకోగానే వాటిని అందించగలను. ఎంత మంచి అవకాశం' అంది చినుకు కులాసాగా.

'మరి ఏ వేడి వస్తువుపైనో పడి వెంటనే ఆవిరైపోతే' అంది గాలి.

'మరీ మంచిది. మళ్లీ నింగిలోకి ప్రయాణం. మబ్బు తునకలో భాగంగా స్వేచ్ఛా విహారం' అంది చినుకు తేలిగ్గా.

'ముత్యపు చిప్పలో పడి ముత్యమైపోతావేమో, నింగికెగిరే అవకాశం లేకుండా' అంది గాలి జాలిగా.

'ఆహా! ఎంత భాగ్యం. అప్పుడే కదా. జన్మకు సార్థకత. శాశ్వతత్వం' అంది చినుకు మురిసిపోతూ.

'తామరాకుపై నిలుస్తావనిపిస్తోంది నాకు' అంది గాలి చివరిగా.


'ఎంత చల్లని మాట చెప్పావ్. స్వచ్ఛతను కోల్పోని సంతోషపు బతుకు అప్పుడు' అంది చినుకు చలాకీగా.

ఆ ఆలోచనా ధోరణికి ముగ్ధురాలైంది గాలి. 'ఒకే మబ్బులో పుట్టిన రెండు చినుకులకీ ఎంత తేడా ఉంది? ఆనందమో, విచారమో... మన బతుకు తీరు తేల్చేది మన ఆలోచన విధానమే కదా' అనుకుంది గాలి.

- గుడిపూడి రాధికారాణి


నీడేది?

మొదటి బొమ్మ నీడను పట్టుకోండి



సబ్జెక్ట్ ల్యాబ్ గణితం

బొమ్మలు, అంకెలు, గుర్తుల్ని బట్టి లెక్క చేయగలరా?



కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?

స్కూల్ సవాల్

1. కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?
2. ప్రపంచంలో అతి పెద్ద ఎడారి?
3. డైనమోని కనిపెట్టిందెవరు?



- డీఎస్ రాజేష్, పదో తరగతి, ఎస్‌కేఆర్ఇఎమ్ స్కూల్, గోరంట్ల, అనంతపురం జిల్లా

జవాబులు: **స్కూల్ సవాల్:** 1. జాన్ లోగీ బైర్డ్ 2. సహారా ఎడారి 3. మైఖేల్ ఫారడే **నీడేది:** 2 **సబ్జెక్ట్ ల్యాబ్- గణితం:** 22 (నీలం గ్లాసు-8, పసుపు గ్లాసు-20, ఎర్ర గ్లాసు-10)

పశువులవి మాత్రం ప్రాణాలు కావా...!

● హింసించి... లారీల్లో ఇరికించి తరలింపు ● నిబంధనలకు విరుద్ధంగా కాళ్లు విరగ్గొడుతున్న కొనుగోలుదారులు



లారీ లోపల అరను ఏర్పాటు చేసి పశువులను ఇరికించిన దృశ్యం

న్యూస్‌టుడే, సింగరాయకొండ

రద్దీగా ఉంటే ఆలయాలు, మార్కెట్లలో జనాల మధ్య ఇరుక్కుపోతే ఊపిరాడక పడే ఇబ్బంది వర్ణనాతీతం... బస్సులు, రైళ్లు, ఇతర ప్రయాణ సాధనాల్లో గంటల సమయం నిలబడి లేదా కూర్చొని కనీసం కాలు కూడా కదపకుండా వెళ్లాల్సి వస్తే ప్రయాణం చేయగలమా... మరి మూగజీవాల క్రయ విక్రయాల అనంతరం వాటిని తరలించే విషయంలో కొందరు వ్యాపారులు తీసుకుంటున్న చర్యలు చూస్తుంటే మనసు చలించక మానదు. నిబంధనలకు విరుద్ధంగా ముళ్ల కర్రలతో హింసిస్తూ, స్థలం సరిపోక పోతే వాటి కాళ్లు విరగ్గొట్టి, ఒక వాహనంలో పదుల సంఖ్యలో కుక్కి అత్యంత దారుణంగా వాటిని తరలిస్తున్నారు.

పేరిచర్ల లైసెన్సుతో సింగరాయకొండలో...

గుంటూరులోని విద్యానగర్, 1వ వీధికి చెందిన ఓ వ్యక్తి ఫిరంగిపురం వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలోని పేరిచెర్ల గ్రామంలో పశువుల కొనుగోలు, అమ్మకాలు చేయడానికి 55-ఎ-13-18 అనే సంఖ్యతో 31-3-2018 వరకు సంత నిర్వహణకు కొందరు అనుమతి పొందారు. ఆ లైసన్స్‌తో ప్రసుత్తం ఇక్కడ వ్యాపార లావాదేవీలు జరుగుతున్నాయి. సంత ఏర్పాటుకు గత ఆగస్టు నెలలోనే పంచాయతీ అనుమతులు పొందారు. జిల్లా పరిధిలోని గిద్దలూరు, మార్కాపురం, సంతనూతలపాడు మార్కెట్ యార్డులో అధికారుల పర్యవేక్షణలో పశువుల క్రయవిక్రయాలు జరుగుతుంటే ఒక్క సింగరాయకొండలో మాత్రం ప్రవేట్ స్థలాల్లో నిర్వహించటం ఉన్నతాధికారులు పరిశీలించాల్సిన విషయం.



లారీలో పశువులను కుక్కి తరలింపు

ఉన్నతాధికారులకు తెలిపి చర్యలు తీసుకుంటాం

- చిన్నా నాయక్, కొండపి వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యదర్శి, సింగరాయకొండ

నేను రెండు నెలల క్రితమే ఇన్‌ఛార్జి బాధ్యతలు స్వీకరించాను. ట్రంకు రోడ్డులో ఉన్న సంత కొన్నేళ్లుగా కొనసాగుతుండగా, నూతనంగా ఏర్పాటు చేసిన దానికి సంబంధించి డిసెంబరు నెల 29వ తేదీన లైసెన్సు కోసం దరఖాస్తు అందింది. ఇక్కడ నెలకొన్న సమస్యలపై ఏఎంసీ ఛైర్మన్, ఉన్నతాధికారులకు తెలియజేసి వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం.

మండుటెండలోనే...



సంతలో గడ్డి, నీరు, నీడ సౌకర్యం లేకపోవడంతో ఎండలోనే పశువులను కట్టేసిన దృశ్యం

జిల్లా పరిధిలో నిర్వహిస్తున్న పశువుల సంతల్లో మూగజీవాలపై హింసాత్మక చర్యలు చోటుచేసుకుంటున్నప్పటికీ అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ధనార్జనే ధ్యేయంగా సాగుతున్న ఈ మండీల్లో నిర్వాహకులు లేగ దూడ దగ్గర నుంచి కొన ఊపిరితో ఉన్న పశువులను మండుటెండలో ఉంచి క్రయ విక్రయాలు చేస్తున్నారు. వ్యవసాయం తరవాత గ్రామీణ ప్రజలు ఎక్కువగా ఆధారపడే పాడి పరిశ్రమ అభివృద్ధికి ఈ సంతలు పెద్ద అవరోధంగా మారాయి. నిర్వాహకులు ఎక్కడా నిబంధనలు పాటించక పోవడంతో అమూల్యమైన పశుసంపద కబేళాలకు తరలిపోతోంది.

ముళ్లకర్రలతో పొడిచి...



గేదెను ముళ్లకర్రతో గుచ్చుతూ లారీలోకి ఎక్కిస్తున్న సిబ్బంది

సింగరాయకొండ మండలంలో ప్రతి మంగళవారం పశువుల సంత నిర్వహిస్తుంటారు. క్రయవిక్రయాల అనంతరం పశువులను లారీల్లో ఎక్కించేటప్పుడు వాటికి ముళ్ల కర్రలతో పొడుస్తూ కర్రలతో రక్తం వచ్చేలా కొడుతూ ఎక్కిస్తున్నారు. వాహన రకాన్ని బట్టి మూగజీవాల సంఖ్యను నిర్దేశించాల్సి ఉన్నా నిబంధనలకు విరుద్ధంగా పదుల సంఖ్యలో ఇరికించి ఎక్కిస్తున్నారు. మరికొందరు వ్యాపారులయితే లారీ లోపల మరో అరను ఏర్పాటు చేసి సుమారు 50కిపైగా పశువులను కుక్కి కూర్చోబెడుతున్నారు. ఈ క్రమంలో వాటి కాళ్లను సైతం విరిచేస్తున్నారు. ఇరికించి వందల కిలోమీటర్లు తరలిస్తుండటంతో గాలి అందక ప్రయాణ సమయంలోనే కొన్ని మరణిస్తున్నాయి. జిల్లాలు, రాష్ట్రాలు దాటిస్తున్నా కనీసం వాటికి గడ్డి, నీటి వసతి కల్పించడం లేదు.

బాలుడే నాయకుడై...!

❖ ప్రసంగానికి ముగ్ధుడై బహుమతి ఇచ్చిన ముఖ్యమంత్రి

దర్శి, న్యూస్‌టుడే: పదమూడేళ్ల బాలుడు వేలాది మందిని ఆకట్టుకునేలా ప్రసంగించాడు. ఎనిమిదో తరగతి చదువుతున్న పిల్లవాడి ప్రసంగానికి ముఖ్యమంత్రే ముగ్ధుడయ్యారు. తలలు పండిన రాజకీయ నాయకులు బాలుడిని చూసి నేర్చుకోవాలని కితాబిచ్చారు. దర్శిలో మంగళవారం నిర్వహించిన 'జన్మభూమి - మా ఊరు' సభ ఈ సంఘటనకు వేదికైంది. దర్శిలోని బాలయోగి సాంఘిక సంక్షేమ గురుకులం విద్యార్థులతో ముఖ్యమంత్రి ఫైబర్ నెట్ ద్వారా డిజిటల్ తెరపై ముఖాముఖి నిర్వహించారు. తొలుత పదో తరగతి విద్యార్థి వంశీ ముఖ్యమంత్రి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాడు. మరో విద్యార్థి తిమోతి మాట్లాడాడు. తాను వైద్యుడిని కావాలనుకుంటున్నట్లు చెప్పాడు. ఈ సమయంలో అదే గురుకులంలో ఎనిమిదో తరగతి చదువుతున్న కె.విజయ్‌కుమార్ సభా వేదికపైకి వచ్చాడు. ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి, తన వివరాలు తెలిపాడు. పాఠశాలకు డుమ్మా కొట్టావా? అని ముఖ్యమంత్రి ప్రశ్నించి.. నవ్వుతూ పంపించే ప్రయత్నం చేయగా తాను రెండు నిమిషాలు మాట్లాడతానని విద్యార్థి ముఖ్యమంత్రిని కోరాడు. క్లుప్తంగా మాట్లాడమని సీఎం ఆ కుర్రవాడి చేతికి మైకు అందించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో తన ప్రసంగాన్ని ప్రారంభించిన విజయ్ కుమార్ ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని వివరిస్తూ ప్రజలు ఆయనకు మద్దతు ఇవ్వాలని కోరాడు. దాదాపు పది నిమిషాల పాటు మాట్లాడినా, ముఖ్యమంత్రి ఆ బాలుడి ప్రసంగానికి అడ్డు తగల్లేదు. పైగా ప్రసంగం పూర్తి కాగానే చప్పట్లతో అతడిని అభినందించారు. ఆ బాలుడికి ట్యాబ్‌ను బహుమతిగా ఇచ్చారు. అతడి పేరుతో రూ.50 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని అదేశించారు. నువ్వు ఏం కావాలనుకుంటున్నావని ముఖ్యమంత్రి విజయ్‌కుమార్‌ను ప్రశ్నించగా వైద్యుడిని కావాలనుకుంటున్నాని చెప్పాడు. అందుకు ఏం చదవాలో తెలుసా అని అడుగగా నీట్ పరీక్ష రాసే వరకు సవివరంగా వివరించాడు. వైద్యుడై ఏమి చేస్తావని అడగ్గా ఉచితంగా సేవలందిస్తానని బాలుడు బదులిచ్చాడు.



ముఖ్యమంత్రి సమక్షంలో ప్రసంగిస్తున్న విద్యార్థి విజయ్‌కుమార్

వెలుగొండ తొలిదశ జూన్ నాటికి పూర్తి

(మొదటిపేజీ తరువాయి)

మధ్యలో డ్వాక్రా మహిళల కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ ఉత్తేజపరిచారు. ప్రసంగం చివర్లో కొద్దిసేపు జిల్లాకు సంబంధించిన అంశాలను ప్రస్తావించారు. రాళ్లపాడు ప్రాజెక్టుకు సోమశిల నుంచి నీటిని తరలించే కాలువ పనులు జరుగుతున్నాయన్నారు. అక్కడక్కడా భూసేకరణ సమస్యలు వస్తున్నా అధిగమిస్తున్నామని స్పష్టం చేశారు. గోదావరి ద్వారా పెన్నాకు నీటిని తరలించి తద్వారా సోమశిలకు, రాళ్లపాడుకు అందిస్తామని తెలిపారు. దొనకొండలో పారిశ్రామికవాడకు త్వరలోనే శంకుస్థాపన జరుగుతుందన్నారు. అక్కడ పరిశ్రమల స్థాపనకు సంస్థలు సిద్ధమవుతున్నా.. భూ సేకరణలో చిన్నచిన్న చిక్కులు ఉన్నాయన్నారు. స్థానికులు సహకరిస్తే మంచి పరిశ్రమలు ఏర్పాటు ఖాయమని ఆయన పేర్కొన్నారు. దర్శిలో జీప్లస్‌త్రీ ద్వారా అర్హులందరికీ ఇళ్లను నిర్మించి ఇస్తామన్నారు.

సభపై మిశ్రమ స్పందన

దర్శి సభకు వేలాదిగా జనం తరలి రావడంతో ముఖ్యమంత్రి, ఇతర నాయకుల్లో సంతృప్తి వ్యక్తమైంది. జిల్లా విషయాలను పెద్దగా ప్రస్తావించలేదన్న వ్యాఖ్యానాలు కొందరు కార్యకర్తల నుంచి వినవచ్చాయి. చంద్రబాబు పర్యటన ఆద్యంతం జనంతో మాట్లాడేందుకు ఆసక్తి చూపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యేలు ఎవరూ హాజరుకావద్దంటూ ముందుగానే సందేశం ఇచ్చారు. ఎక్కడికక్కడ తమ నియోజకవర్గాల్లో జన్మభూమి కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆదేశాలు రావడంతో ఎమ్మెల్యేలు ఎవరూ ముఖ్యమంత్రి కార్యక్రమానికి రాలేదు. దాదాపు ఏడాది తర్వాత సీఎం జిల్లాకు వస్తున్నందున నియోజకవర్గాల సమస్యలను తీరిగ్గా విన్నవించాలని ఎమ్మెల్యేలు భావించారు. సభకు రావద్దన్న ఆదేశాలతో వారు కొంత నిరుత్సాహపడ్డారని సమాచారం. దర్శి సభా వేదికపై మంత్రులు శిద్దా రాఘవరావు, నారాయణ, ఎమ్మెల్సీ కరణం బలరాం, జూపూడి ప్రభాకరరావు, కలెక్టర్ వినయ్‌చంద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధే మా మంత్రం: శిద్దా

సభలో మంత్రి శిద్దా రాఘవరావు మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో గడిచిన మూడున్నరేళ్లలో రూ. 1750 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. రాజకీయ పక్షపాతం లేకుండా అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా.., రానున్న పాతికేళ్లలో చేయాల్సిన ప్రగతి దర్శిలో ఇప్పుడు చేసి చూపించామని పేర్కొన్నారు. ఏది అడిగినా చేయడానికి సిద్ధంగా ఉన్నామని, ప్రజల సంతృప్తి తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కార్యక్రమం చివర్లో శిద్దా సుధీర్ సహా, కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రిని ఘనంగా సత్కరించారు.

పర్యటన సాగిందిలా...!

సీఎం హెలిప్యాడ్ దిగిన తర్వాత నేరుగా రంగోలీ, సంక్రాంతి స్టాళ్ల వద్దకు వెళ్లారు. అక్కడ మహిళలతో కొద్దిసేపు మాట్లాడారు. రంగవల్లులను నిశితంగా పరిశీలించారు. తర్వాత క్రీడాకారుల వద్దకు వెళ్లారు. గ్రామీణ క్రీడావేదిక వద్దకు వెళ్లి వారితోను కొద్దిసేపు మాట్లాడి, ఫొటోలు దిగారు. వీటికి దాదాపు 40 నిమిషాలు కేటాయించారు. అనంతరం వివిధ శాఖలు ఏర్పాటు చేసిన ప్రగతి స్టాల్స్‌ను పరిశీలించారు. ఇక్కడ 20 నిమిషాలు మాట్లాడిన తర్వాత సభా వేదికపైకి చేరుకున్నారు. వేదికపై దాదాపు మూడు గంటలపాటు గడిపారు. సుమారు గంటన్నరసేపు వివిధ పథకాల లబ్ధిదారులతో మాట్లాడారు. మైనార్టీ, క్రిస్టియన్, బ్రాహ్మణ వర్గాలకు చెందిన పథకాల లబ్ధిదారులు సభపైకి వచ్చి తమకు ఒనగూరిని ప్రయోజనాలను వివరించారు. దర్శిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులతో ముఖ్యమంత్రి డిజిటల్ తెర ద్వారా మాట్లాడారు. మధ్యమధ్యలో వేదికపై కలెక్టరు వినయ్‌చంద్, మంత్రి శిద్దాలతో మాట్లాడారు. పర్యటన ఆద్యంతం సీఎం ఉత్సాహంగా కనిపించారు.

ఫలించిన శిద్దా యత్నం

● పోటెత్తిన దర్శి... ● కిటకిటలాడిన సభాప్రాంగణం

● నిండిపోవడంతో పోలీసుల ఆంక్షలు ● కురిచేడు రోడ్డు జనసంద్రం

దర్శి, ఒంగోలు, న్యూస్‌టుడే: దర్శి పోటెత్తింది. శివరాజునగర్ జనసంద్రమైంది. సభా వేదిక, రంగవల్లుల వేదిక, హెలిప్యాడ్ మాత్రమే కాదు, కురిచేడు రోడ్డంతా ఎటు చూసినా జనమే.. అన్ని దారులూ జన్మభూమి ప్రాంగణం వైపే. మంత్రి శిద్దా రాఘవరావు ప్రయత్నం ఫలించింది. దర్శిలో జన్మభూమి కార్యక్రమానికి సీఎం రాక ఖరారైనప్పటి నుంచి మంత్రి శిద్దాతో పాటు ఆయన తనయుడు సుధీర్ బాబు రంగంలోకి దిగారు. నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. నాయకులు, కార్యకర్తల్ని ఉత్సాహపరిచారు. 94 పంచాయతీల్లో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో స్వయంగా మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే జన్మభూమి కార్యక్రమం అయిదో విడత ప్రారంభోత్సవం దర్శిలో జరుగుతుండటంతో మంతి శిద్దా దీన్ని సవాలుగా తీసుకున్నారు. ప్రతి గ్రామం నుంచి భారీగా ప్రజలను సమీకరించారు. ప్రత్యేకంగా వాహనాలను ఏర్పాటు చేసి తరలించారు. 30 వేల మందికి పైగా భోజనాలు ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరూ భోజనం చేసిన తర్వాత సభకు వెళ్లే విధంగా ప్రణాళిక సిద్ధం చేశారు. మధ్యాహ్నం ఒంటి గంటకు సీఎం వచ్చేసరికే జనంతో సభా ప్రాంగణం పూర్తిగా నిండిపోయింది. రంగువల్లులు, క్రీడా కార్యక్రమాల పరిశీలన అనంతరం సీఎం 1.45 గంటలకు స్టాళ్ల పరిశీలన ప్రారంభించారు. అప్పటికే కురిచేడు రోడ్డు పూర్తిగా జనంతో నిండిపోయింది. వేలాది మంది రోడ్డుపైనే బారులు దీరారు. సీఎం సభా ప్రాంగణంలోకి ప్రవేశించగానే ప్రజలను పోలీసులు రోడ్డుపైనే నిరోధించడంతో పలువురు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. లోపల స్థలం నిండిపోయిందంటూ ప్రాంగణంలోకి దారితీసే అన్ని మార్గాలనూ పోలీసులు బ్యారికేడ్లతో మూసివేశారు. దీంతో ప్రజలు తీవ్ర నిరాశకు గురయ్యారు. కొందరు ప్రాంగణంలోకి వెళ్లకుండానే ఉసూరుమంటూ వెనుదిరిగారు. రాకపోకలతో కురిచేడు రోడ్డులో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది. భారీగా భోజన ఏర్పాట్లు చేసినప్పటికీ రెండు గంటల తర్వాత వెళ్లిన వారికి భోజనం లేకపోవటంతో నిరాశ చెందారు. మొత్తం మీద ఊహించిన మేర సభ విజయవంతమైందని శిద్దా ప్రభృతులు భావిస్తున్నారు.

ఊపిరి పీల్చుకున్న పోలీసులు

సీఎం చంద్రబాబు నాయుడు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం అయిదు గంటల వరకు జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు. సీఎం పర్యటనలో పలువురు ఆందోళనలు వ్యక్తం చేయవచ్చున్న ఇంటెలిజెన్స్ వర్గాల సమాచారం మేరకు పోలీసులు ముందు జాగ్రత్తలు తీసుకున్నారు. ఎమ్మార్పీఎస్‌తో పాటు వామపక్ష కార్యకర్తలు, డీఎస్సీ అభ్యర్థులు నిరసనలకు దిగే అవకాశం ఉందని భావించారు. దీంతో పోలీసులు వీరిపై పూర్తిస్థాయిలో నిఘా పెట్టారు. సభా వేదిక, ప్రాంగణ ప్రాంతాల్లో మఫ్టీలో స్పెషల్ బ్రాంచి పోలీసులను మోహరించారు. ఎస్పీ సత్య ఏసుబాబు హెలిప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు కలియదిరుగుతూ బందోబస్తును పర్యవేక్షించి సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.

అద్దంకి



ధర్మవరంలో రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రవికుమార్



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



పమిడిపాడు: సభలో ప్రతిజ్ఞ చేస్తున్న గ్రామస్థులు



పౌష్టికాహారం ప్రాముఖ్యాన్ని వివరిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

సంక్షేమ ఫలాలు పేదలకు అందాలి

ధర్మవరం(అద్దంకి), న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పేదలకు అందితేనే ఉపయోగమని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. 'జన్మభూమి-మా ఊరు' ఐదో విడతలో భాగంగా ధర్మవరంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఏ ఒక్కరూ కూడా సొంత గృహాలు లేవని బాధపడకూడదన్నారు. ముఖ్యమంత్రి వెయ్యి గృహాలు మంజూరు చేస్తామని తనకు హామీ ఇచ్చారన్నారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణానికి అర్హత సాధించి కూడా ముందుకు రాని లబ్ధిదారుల నుంచి లిఖితపూర్వక పత్రం తీసుకొని మరొకరి ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. పింఛన్‌లు పొందాలనే ఉద్దేశంతో కొందరు మీసేవా కేంద్రాల్లో తమ వయసును ఎక్కువగా చూపించుకుంటూ లబ్ధిపొందుతున్నారని, దీని వల్ల చంద్రన్న బీమాను కోల్పోయే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే అన్నారు. ఇలా చేసిన ముగ్గురు లబ్ధిదారులు ఇటీవల ప్రమాదాల బారీన పడి కూడా బీమా పొందలేకపోయారన్నారు. మండలంలోని రైతులకు ఇప్పటి వరకు రూ.80లక్షల పంటల బీమా పంపిణీ చేసినట్లు వ్యవసాయాధికారి కె.రమేష్‌బాబు వివరించారు. వెలుగు ఏపీఎం జి.వెంకటేశ్వర్లు స్వయం సహాయక మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించారు. ఎంపీపీ అరుణ, మండల ప్రత్యేకాధికారి డి.శ్రీనివాసులు, ఎంపీడీవో హేమాద్రి నాయుడు, సర్పంచి నాగమ్మ, జడ్పీటీసీ ఆంజనేయులు, డీసీ ఛైర్మన్ శ్రీనివాసరావు, సహకారసంఘం అధ్యక్షుడు రాజేంద్ర, పంచాయతీ కార్యదర్శి విజయపాల్ తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారానికి కృషి

పమిడిపాడు (మేదరమెట్ల), న్యూస్‌టుడే: గ్రామస్థుల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారానికి కృషి చేస్తామని తహసీల్దార్ శివనాగిరెడ్డి అన్నారు. పమిడిపాడులో మంగళవారం 'జన్మభూమి- మా ఊరు' సభ నిర్వహించారు. ఇన్‌ఛార్జి ఈవో ఆర్డీ లక్షీకాంత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మొదటగా ఏవో ప్రసాదరావు అధికారులు, గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు వారి శాఖల ప్రగతిని చదివి వినిపించారు. సర్పంచి శ్రీధర్ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ, వైద్యశాఖ సిబ్బంది ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి పౌష్టికాహార ప్రాముఖ్యతపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మొత్తం 64 అర్జీలు వచ్చాయి. ఎంపీపీ ప్రభావతి, సర్పంచి శ్రీధర్, ఎంఈవో పున్నయ్య, ఏపీఎం దేవరాజ్, ఏపీవో గాయత్రీలక్ష్మి, హౌసింగ్ ఏఈ హరిత, పీఆర్ ఏఈ ప్రసాద్, వైద్యాధికారి ఉదయ్‌శంకర్ పాల్గొన్నారు.

మరుగుదొడ్ల బిల్లులపై రగడ..

వి.కొప్పెరపాడు (బల్లికురవ) న్యూస్‌టుడే: కొప్పెరపాడులో మంగళవారం నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని ఎంపీడీవో ప్రద్యుమ్నకుమార్ ప్రారంభించారు. అధికారులు శాఖల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులు, పథకాల గురించి వివరించారు. ఉపాధిహామీ పథకం ప్రస్తావన రాగానే సొంతంగా నిర్మించుకొన్న మరుగుదొడ్లకు బిల్లులు చెల్లించ లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీడీవో కలుగజేసుకొని సమస్యలపై అర్జీలు ఇవ్వాలని సూచించగా.. సమస్యల పరిష్కరించకుండా అర్జీలెందుకని గ్రామస్థులు ప్రశ్నించారు. సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తామని సర్దిచెప్పడంతో సభ సజావుగా సాగింది. కార్యక్రమంలో సర్పంచి షేక్ హలిమాబీ, డీటీ సింగారావు, మండలాధికారులు పాల్గొన్నారు.

◗ ఊరూరా ప్రారంభమైన గ్రామ సభలు

ప్రతి దరఖాస్తును అంతర్జాలంలో నమోదు చేయాలి

అద్దంకి, న్యూస్‌టుడే: 'జన్మ భూమి- మా ఊరు' కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును ఎప్పటికప్పుడు అంతర్జాలంలో నమోదు చేయాలని నగర పంచాయతీ కమిషనర్ డివిఎస్.నారాయణరావు అన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో మంగళవారం సభలు నిర్వహించారు. దామావారిపాలెంలో జరిగిన కార్యక్రమంలో నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ దయామణి మాట్లాడుతూ.. రాష్ట్రం విభజన అనంతరం ఖజానా ఖాళీగా ఉన్నా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. 1వ వార్డులో 23, 2వ వార్డులో 17 మంది కొత్తవారికి రేషన్ కార్డులు పంపిణీ చేశారు. కాకానిపాలెం పాఠశాల వద్ద నిర్వహించిన 2వ వార్డు సభలో కౌన్సిలర్ కాకాని అమృతలక్ష్మి పాల్గొన్నారు. ఒకటో వార్డు కౌన్సిలర్ ఖాసిం, పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు వెంకటేశ్వరరెడ్డి, సాంబశివరావు,. ఏఈ శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు. మండలంలోని శింగరకొండపాలెంలో సర్పంచి సురభి కోటయ్య అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. తహసీల్దార్ పి.బ్రహ్మయ్య, ఎంఈవో ఎన్.విజయకుమార్, ఏవో రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికే గ్రామసభలు

జనకవరం(పంగులూరు), న్యూస్‌టుడే: గ్రామాల్లో నెలకొన్న ప్రజాసమస్యల పరిష్కారం కోసమే అయిదోవిడత జన్మభూమి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు పంగులూరు ఎంపిడివో బి.శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. గ్రామంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సభకు సర్పంచి గుడిపాటి వెంకాయమ్మ అధ్యక్షత వహించారు. తహసీల్దార్ పి.పార్వతి, ఆర్.ఐ రామకృష్ణ, వీఆర్వో సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యురాలు వి.విశ్రాంతమ్మ పాల్గొన్నారు. వెలుగు ఏపీవో అనూరాధ ఆధ్వర్యంలో అధికారులు 32 మంది విద్యార్థులకు రూ.45,600 ఉపకార వేతనాలు, 40 మంది డ్వాక్రా మహిళలకు సి.సి.ఎల్ రుణ పథకం కింద రూ.14,06,000 చెక్కులను పంపిణీ చేశారు.

◗ కొండమూరులో సర్పంచి పోలిపోగు పున్నమ్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఎంపీడీవో శ్యాంప్రసాద్, పంచాయితీ కార్యదర్శి కోటిరెడ్డి, వీఆర్వో శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్, పీఆర్ ఏఈలు బ్రహ్మయ్య, రామ్‌కుమార్ తదితరులు పాల్గొని ప్రజాసమస్యలు తెలుసుకున్నారు. 138 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు, అయిదుగురు లబ్ధిదారులకు రేషన్ కార్డులు అధికారులు పంపిణీ చేశారు.

◗ ఆరికట్లవారిపాలెంలో సర్పంచి స్వయంపు ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో తహసీల్దార్ పి.పార్వతి, గృహనిర్మాణశాఖ డి.ఈ వెంకటస్వామి, ఈవోపీఆర్డీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గ్రామస్థురాలు గోపతోటి సునీత కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల సీఎం సహాయనిధి చెక్కును రమేష్‌బాబు ద్వారా అధికారులు అందించారు.

83 అర్జీల స్వీకరణ

ఫత్తేపురం (సంతమాగులూరు): ఫత్తేపురం, మామిళ్లపల్లి గ్రామాల్లో మంగళవారం ఎంపీడీవో శ్రీనివాసకుమార్, తహసీల్దారు సుధాకరరావు పర్యవేక్షణలో గ్రామసభలు నిర్వహించారు. ఫత్తేపురంలో 14, మామిళ్లపల్లిలో 67 అర్జీలను ప్రజల నుంచి అధికారులు స్వీకరించారు. ఈవోపీఆర్డీ శ్యాంప్రసాద్, వివిధ శాఖల అధికారులు, స్థానిక సర్పంచులు కొల్లి రత్తాయమ్మ, కంచమ్మ పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న వి.కొప్పెరపాడు గ్రామస్థులు



దామావారిపాలెంలో రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న కమిషనర్, ఛైర్‌పర్సన్, కౌన్సిలర్లు



జనకవరం: రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ పార్వతి

రహదారిపై చిల్లచెట్ల తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన

కలవకూరు(అద్దంకి), న్యూస్‌టుడే: కలవకూరు నుంచి గుర్రంవారిపాలెం వెళ్లే రహదారి వెంట పెరిగిన చిల్లచెట్లను యంత్రాల సహాయంతో తొలగిస్తున్నారు. మూడు కి.మీ. పొడవు ఉన్న ఈ రహదారిపై ఇరువైపులా చిల్లచెట్లు దట్టంగా పెరిగాయి. ఈ విషయమై అక్టోబరు నెలాఖరులో 'ఇదేం రహదారి' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. సర్పంచి కాలువ వకీలు ఆధ్వర్యంలో రూ.లక్ష నిధులతో చిల్లచెట్లు తొలగించే పనులు మంగళవారం చేపట్టారు. 14వ ఆర్థికసంఘం నిధులతో ఈ పనులు చేస్తున్నట్లు వెల్లడించారు.



గుర్రంవారిపాలెం రహదారిలో చిల్లచెట్లు తొలగిస్తున్న యంత్రం

నేడు పట్టణంలో 'జన్మభూమి-మా ఊరు'

అద్దంకి, న్యూస్‌టుడే: జన్మభూమి-మావూరు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 4, 9 వార్డులకు నగరపంచాయతీ స్థాయి అధికారులు హాజరవుతారని కమిషనర్ డి.వి.ఎస్.నారాయణరావు తెలిపారు. 9వ వార్డులో జరిగే కార్యక్రమాలకు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హాజరవుతారని ఆయన కార్యాలయ ప్రతినిధి తెలిపారు. ముందుగా 9వ వార్డులో ఇంటింటి తెదేపాలో ఎమ్మెల్యే పాల్గొంటారని తెలిపారు.

విద్యుత్తు కార్యాలయం తనిఖీ

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకిలోని విద్యుత్తు శాఖ కార్యాలయాన్ని సీఎండీ ఎం.ఎం.నాయక్ మంగళవారం తనిఖీ చేశారు. దర్శిలో నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమానికి హాజరయ్యేందుకు తిరుపతి నుంచి వచ్చిన ఆయన ఇటీవల ప్రారంభమైన సొంత కార్యాలయాన్ని పరిశీలించారు. గ్రామ పంచాయతీల నుంచి రావాల్సిన బకాయిల విషయంలో అధికారులు కఠినంగా వ్యవహరించి బకాయిలు వసూలు చేయాలన్నారు.

రెండు వేల పింఛన్ల మంజూరు

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి నియోజకవర్గానికి రెండు వేల కొత్త పింఛన్లు మంజూరయినట్టు ఎంపీడీవో సి.హేమాద్రి నాయుడు తెలిపారు. వితంతు, దివ్యాంగ, వృద్ధాప్య పింఛను దరఖాస్తులు 4600 పైగా నమోదయ్యాయి. ఈ మేరకు మంజూరయిన పింఛన్లను ఎవరికి అందించాలి? అనే విషయమై అధికారులు, ప్రజాప్రతినిధులు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

మేదరమెట్ల అన్నగారిసంతలో కూరగాయల ధరలు

మేదరమెట్ల, న్యూస్‌టుడే: అద్దంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కొరిశపాడు మండలం మేదరమెట్ల ఏఎంసీ ఆవరణలో నిర్వహిస్తున్న అన్నగారిసంతలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. ఆరటి రూ.5, సోరకాయ రూ.10, క్యాబేజి కేజి రూ.20, దోసకాయలు రూ.20, పొట్లకాయ(నేలవి) రూ.20, పొట్లకాయ(పందిరివి) రూ.20, నేల కాకరకాయలు రూ.25, పందిరి కాకరకాయలు రూ.30, దొండకాయలు రూ.20, గోరుచిక్కుడు రూ.25, కీరదోసకాయ రూ.20, పందిరి బీరకాయలు రూ.30, బెండకాయలు రూ.25, మునక్కాయలు రూ.80, వంకాయలు రూ.25, గుత్తి వంకాయలు రూ.20, మిర్చి రూ.20, బీట్‌రూట్ రూ.40, క్యారెట్ రూ.45, క్యాప్సికం రూ.40, బీన్స్ రూ.40, ముల్లంగి రూ.20, బంగాళాదుంప రూ.20, చేమదుంప రూ.35, పెద్ద ఉల్లిపాయలు పాతవి రూ.45, టమోటా రూ.10, ఆకు కూరలు (3) కట్టలు రూ. 10.

అద్దంకి

తెరపై ఈనాడు

అద్దంకి: అద్దంకి కళామందిర్- ఎంసీఏ(మిడిల్ క్లాస్ అబ్బాయి), శ్రీరామ-2 కంట్రీస్, విఎన్ఎస్-హలో, మినీ వీఎన్ఎస్- ఒక్కక్షణం

శ్రద్ధగా చదివితే ఉజ్వల భవిష్యత్తు



డిజిటల్ తరగతిని ప్రారంభిస్తున్న సర్పంచి విజయలక్ష్మి

కొండముంజులూరు(పంగులూరు)న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాల్లోని సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని శ్రద్ధగా చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పలువురు వక్తలు అన్నారు. స్థానిక శ్రీరావులజానకిరామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ఆర్ఐల సహకారంతో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతి గదిని మంగళవారం సర్పంచి చింతల విజయలక్ష్మి ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.వీరాంజనేయులు అధ్యక్షతన జరిగిన సభలో జన్మభూమి కమిటీ సభ్యుడు సహదేవుడు మాట్లాడుతూ.. ఆలయం లాంటి పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యాభివృద్ధికి కావాల్సిన వసతులు సమకూర్చేందుకు తనవంతు సహకారం అందిస్తామన్నారు. పాఠశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బుల్లోడు, స్థలదాత సుబ్బారావు, మాజీ ఉపసర్పంచి స్వాములు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు దాతల విరాళం

కొండముంజులూరు(పంగులూరు)న్యూస్‌టుడే: స్థానిక శ్రీరావులజానకి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తాగునీరు అందించడం కోసం ఏర్పాటు చేసిన నీటిశుద్ధి కేంద్రం మరమ్మతులకు గురైంది. విషయం తెలుసుకున్న కొండముంజులూరు ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు దాని మరమ్మతులకు రూ.35వేలు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు రూ.6వేలు విరాళంగా అందించారని పాఠశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ చొప్పరపు బుల్లోడు తెలిపారు.

విద్యార్థులకు సామగ్రి అందజేత

కూకట్లపల్లి (బల్లికురవ) న్యూస్‌టుడే: గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు జీపీఐ సంస్థ, అసిస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బూట్లు, బెల్టులు, టైలు ఇతర సామగ్రి అందజేశారు. అనంతరం అసిస్ట్ సిబ్బంది మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి బండ్లా వీరరాఘవయ్య మాట్లాడుతూ జీపీఐ సంస్థ వారు 60 రోజుల పాటు విద్యార్థులకు తినుబండారాలను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కె.బి.వెంకటేశ్వరావు, సిహెచ్ గురవయ్య, జీపీఐ ప్రతినిధులు టి.దానారెడ్డి, వీరాంజనేయులు ఇదితరులు పాల్గొన్నారు.



జీపీఐ సంస్థ ప్రతినిధులతో ఉపాధ్యాయులు

ఈనాడు మీతోడు

మీ సమస్య ఏదైనా దాని పరిష్కారానికి మీకు 'ఈనాడు' తోడుగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా మీరు ఎదుర్కొంటున్న సమస్య, మీ పేరు, గ్రామం తెలుపుతూ మాకు ఫోన్ చేయడమే. సంబంధిత అధికారి దృష్టికి మీ ఇబ్బందిని తీసుకెళ్లి ఆయన సమాధానాన్ని పత్రికలో ప్రచురిస్తాం.

ఫోన్ చేయాల్సిన నంబర్లు:

అద్దంకి	80085 74938
సంతమాగులూరు	80085 52681
మేదరమెట్ల	80085 74090
పంగులూరు	80085 74088
బల్లికురవ	91775 05633

మిన్నెకల్లు (సంతమాగులూరు), న్యూస్‌టుడే:



సమస్య: గ్రామంలోని ఎస్సీ కాలనీలో సామాజిక భవనం ప్రాంతంలోని చేతి పంపు చుట్టూ ప్లాట్‌ఫాం నిర్మించలేదు. – ఎస్సీ కాలనీ వాసులు, మిన్నెకల్లు.

సమాధానం: తక్షణం చేతి పంపు చుట్టూ ప్లాట్‌ఫాం నిర్మాణం చేపడతాం.
– మోహన్‌బాబు, పంచాయతీ కార్యదర్శి, మిన్నెకల్లు.



ఉమాసమేత ఉమామహేశ్వర స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

భక్తి శ్రద్ధలతో శివునికి పూజలు

దైవాలరావూరు (మేదరమెట్ల), న్యూస్‌టుడే: శివముక్కోటి పర్వదినాన్ని మండలంలో మంగళవారం వైభవంగా నిర్వహించారు. దైవాలరావూరులోని శ్రీహరసాయి హనుమత్ క్షేత్రంలో కొలువైన గంగాఉమాసమేత ఉమామహేశ్వర స్వామి వారు ఉత్తరద్వారంలో భక్తులకు దర్శనమిచ్చారని పూజారి గోపి శరవణశర్మ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

పనులు చేయలేదని దంపతులపై దాడి

అద్దంకి, న్యూస్‌టుడే: పట్టణంలోని కలవకూరు రోడ్డులోని ఇటుకబట్టీల్లో పని చేస్తున్న దంపతులపై యజమాని దాడిచేశాడు. దీంతో కూలీలంతా బట్టీలో పనులు నిలిపివేసినట్టు తెలిసింది. ఈ సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. గాయపడిన కూలీ దంపతులు అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. ఇరు వర్గాలకు చెందిన పెద్దమనుషులు సర్దిచెప్పటంతో తిరిగి బట్టీలో పని చేసేందుకు కూలీలు అంగీకరించారు. దీంతో వివాదం సద్దుమణిగినట్టు సమాచారం.

ప్రసన్నాంజనేయస్వామిపై అపార నమ్మకం

● బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉదయలక్ష్మి

శింగరకొండ(అద్దంకి), న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామిపై తనకు అపార నమ్మకం ఉందని, అందువల్లే జిల్లాకు ఎపుడు వచ్చినా కచ్చితంగా స్వామిని దర్శించుకుంటానని బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బి.ఉదయలక్ష్మి అన్నారు. దర్శిలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి- మాఊరు కార్యక్రమానికి హాజరైన ఆమె ముఖ్యమంత్రి పాల్గొన్న బహిరంగ సభకు హాజరయ్యారు. తిరుగు ప్రయాణంలో రోడ్డు మార్గం ద్వారా శింగరకొండకు చేరుకున్నారు. ఆలయానికి వచ్చిన ఆమెకు ఆలయ అర్చకులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. స్వామి వారి ప్రదోషకాలార్చనలో ఆమె పాల్గొన్నారు. అనంతరం వేదపండితులు వంగల హరిశంకరావధాని ఆశీర్వచనం అందించారు. ఆమె వెంట అదనపు ఎస్పీ ఎబీటీ ఎస్.ఉదయరాణి, బీసీ సంక్షేమ శాఖ ఉపసంచాలకులు లక్ష్మీదుర్గ తదితరులు ఉన్నారు. మాజీ జడ్పీటీసీ సభ్యుడు సందిరెడ్డి శ్రీనివాసరావు అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. ఉదయం జరిగిన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ అధికారులు పర్యవేక్షించారు.



ఉదయలక్ష్మిని ఆశీర్వదిస్తున్న వేదపండితులు, అర్చకులు

ఏబీసీలో 1,015 క్యూసెక్కుల సాగర్ జలాలు

అడవిపాలెం (సంతమాగులూరు), న్యూస్‌టుడే: అద్దంకి బ్రాంచి కాలువలో జిల్లా పరిధి మొదలయ్యే అడవిపాలెం 18/0 మైలు వద్ద మంగళవారం 1,015 క్యూసెక్కుల సాగర్ జలాలు విడుదలైనట్లు సంతమాగులూరు ఎన్నెస్పీ డీఈ అప్పారావు తెలిపారు. విడుదలైన నీటిని సాగు, తాగు నీటి చెరువులకు, ఆరుతడి పంటలకు, ఆయకట్టు చివరి భూములకు రైతులు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. మేజరు, మైనరు కాలువలకు నీటిని సరఫరా చేస్తున్నట్టు ఆయన తెలిపారు.



వాహనాల వల్ల రేగుతున్న దుమ్ము

దుమ్ము రేగుతోంది..

అద్దంకి, న్యూస్‌టుడే: పట్టణంలో నామ్ రహదారి విస్తరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. వాహనాల తాకిడికి రోడ్డుపై దుమ్ము లేవకుండా ఉదయం, సాయంత్రం వేళల్లో నీరు చల్లుతున్నారు. అయితే మధ్యాహ్న సమయంలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉండి విపరీతంగా దుమ్ములేస్తోంది. దీంతో రహదారి పక్కనే ఉన్న దుకాణదారులు, ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మధ్యాహ్నం కూడా రోడ్డుపై నీళ్లుచల్లి దుమ్ము లేవకుండా చూడాలని కోరుతున్నారు.

ప్రమాద ఘటనపై కేసు నమోదు

అద్దంకి, న్యూస్‌టుడే: మార్టూరు మండలం బొబ్బేపల్లికి చెందిన చింతల నాగేశ్వరరావు గతనెల 30వ తేదీన ద్విచక్ర వాహనంపై వెళ్తూ చిన్నకొత్తపల్లి సమీపంలో డివైడర్‌ను ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడిన బాధితున్ని కుటుంబసభ్యులు ఒంగోలులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి వచ్చిన నివేదిక ఆధారంగా ఘటనపై మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుబ్బరాజు తెలిపారు.

ఆలయాల్లో విశేష పూజలు

తాళ్లూరు: మండల పరిధిలోని పలు ఆలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా ప్రస్తుత నెల ఈశ్వరుడు జన్మించిన నెల కావడంతో రుద్రాభిషేకాలు చేశారు. తాళ్లూరు శివారునున్న గంగా, పర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వరాలయంలో అన్నాభిషేకాలు చేపట్టారు. ముందుగా అర్చకులు సాయి, రాజా, నరసింహాచార్యులు ఈశ్వరునికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అన్నంతో శివలింగాకారంలో చేసిన అలంకరణ భక్తులను ఆకర్షించింది.

గ్యాస్ సమాచారం

అద్దంకి: వీఎస్ఎన్ఆర్ ఎంటర్‌ప్రైజెస్(భారత్‌గ్యాస్), శ్రీరాధాకృష్ణ ఇండేన్ గ్యాస్ పంపిణీదారులు మంగళవారం వరకు నమోదు చేసుకున్న వారికి బుధవారం సిలిండర్లు సరఫరా చేయనున్నారు, **కొరిశపాడు:** శ్రీ ఉమామహేశ్వర ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ వారు ఈ నెల 26 వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు బుధవారం సిలిండర్లు సరఫరా చేస్తారు. **బల్లికురవ:** స్థానిక హనుమాన్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 2 వ తేదీ వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు బుధవారం సిలిండర్లు సరఫరా చేస్తామని నిర్వాహకులు తెలిపారు. **పంగులూరు:** పంగులూరు ఓం దివ్యా ఇండేన్‌గ్యాస్ వారు ఈ నెల 2 వరకు గ్యాస్ నమోదు చేసుకున్న ఖాతాదారులకు బుధవారం సిలిండర్లు సరఫరా చేస్తారు.

సంతమాగులూరు: వెంకట సాయి హెచ్‌పీ గ్యాస్ పంపిణీదారు ఈ నెల 2 వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు బుధవారం గ్రామీణంలో సిలిండర్లు సరఫరా చేస్తారు.

బస్సు సౌకర్యం లేక విద్యార్థుల అవస్థలు



ఆటోలో ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న విద్యార్థులు

కొత్తూరు (బల్లికురవ) న్యూస్‌టుడే: కొత్తూరు-కొప్పెరపాడు గ్రామాల మధ్య సరైన బస్సు సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. స్థానికంగా ఉన్నత పాఠశాల లేక కొత్తూరు విద్యార్థులు కొప్పెరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వస్తున్నారు. పాఠశాల సమయానికి బస్సు లేక ఆటోల్లో ప్రమాదకర ప్రయాణం సాగిస్తున్నారు. అడుగడుగుకో గుంతున్న రహదారిపై ఆటోలో వెళ్లడం ప్రమాదమని తెలిసికూడా తప్పడం లేని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాల సమయానికి అనువుగా బస్సు నడిపించాలని కోరుతున్నారు.

ప్రకటన

ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా శ్రీ **కొత్తమాసు వెంకట సుబ్బారావు** S/o **కాశీ విశ్వనాథం,** అద్దంకి వాస్తవ్యులు వారి తండ్రి రాసినట్లుగా చెప్పబడుచున్న ఒక వీలునామాను అద్దంకి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కొరకు ప్రవేశపెట్టియున్నారు. ఆ వీలునామాలో 2014 సం॥ మార్చి నెలలో రాసి సంతకం పెట్టినట్లుగా చూపబడియున్నది. కాని 2014 సం॥లో రాయబడినట్లుగా చెబుతున్న వీలునామాను సం॥ అనగా 2017లో రిజిస్ట్రేషన్ కొరకు సమర్పించియున్నారు. కనుక ఏ వ్యక్తులకైనా ఈ వీలునామాకి సంబంధించి ఏ విధమైన అభ్యంతరములు ఉన్న యెడల 15 రోజులు లోగా ఈ కార్యాలయమునకు వచ్చి వారి యొక్క అభ్యంతరములు సమర్పించగలరు మరియు వారికి ఈ వీలునామాతో ఏ విధముగా సంబంధము ఉన్నదో తెలుపగలరు.

ఇట్లు:- సం/- జాయింట్ సబ్ రిజిస్ట్రార్, అద్దంకి

సుమలతకు సావిత్రిబాయి పూలే పురస్కారం

గంగవరం(ఇంకొల్లు)న్యూస్‌టుడే: గంగవరం వలేటి కృష్ణయ్య ఉన్నత పాఠశాల సైన్స్ టీచర్ మేడికొండ సుమలత సావిత్రిబాయి పూలే పురస్కారానికి ఎంపికయ్యారు. ఏపీ సర్వశిక్ష అభియాన్ గత సంవత్సరం నుంచి విద్యారంగానికి ఉత్తమ సేవలు అందించిన వారిని ఎంపిక చేసి పురస్కారాలు అందజేస్తోంది 2016-17 సంవత్సరానికి ప్రకాశం జిల్లా నుంచి సుమలతను ఎంపిక చేశారు. బుధవారం విశాఖపట్నంలో జరిగే ప్రభుత్వ కార్యక్రమంలో సుమలత పురస్కారం అందుకోనున్నారు.

రాత పుస్తకాల అందజేత

చీరాల పట్టణం, న్యూస్‌టుడే: పూర మస్తాన్‌రావు ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో స్థానిక కస్తూర్బా గాంధీ మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు రాత పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా దాతలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పీవీ బాబు అభినందించారు. కార్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపకులు పూర మస్తాన్‌రావు, ఎంజీసీ కాలనీ అధ్యక్షుడు చారుగుళ్ల గురుప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





వేటపాలెం : రేషన్ కార్డు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆమంచి, జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజలు



పత్రాలను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్

ఉత్సాహంగా జన్మభూమి ప్రారంభం

▸ సభల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆమంచి

వేటపాలెం, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమం ఉత్సాహంగా ప్రారంబమైంది. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో సభలు నిర్వహించి రేషన్ కార్డులు పంపిణీ చేశారు. స్థానిక గోరీల తోట వద్ద మంగళవారం సర్పంచి కర్పూరపు రమాదేవి అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మా ఊరు గ్రామసభలో ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రం విడిపోయిన తరువాత ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నవ్యాంధ్రను అభివృద్ధి పథంలో నడిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులకు అందడంతోపాటు ఇంకా వాటిని కావాల్సి వారు దరఖాస్తు చేసుకోవటానికి జన్మభూమి వేదికగా ఉపయోగపడుతోందన్నారు. ఈ సందర్భంగా రేషన్‌కార్డులు, విద్యార్థులకు ఉపకార వేతనాలు, చంద్రన్న కానుక, డ్వాక్రా మహిళకు రుణాలను ఆమంచి పంపిణీ చేశారు. తన ప్రసంగాన్ని ఎమ్మెల్యే కొనసాగిస్తూ ప్రస్తుతం సభ నిర్వహిస్తున్న గోరీల తోట వేటపాలెం పట్టణానికి ఎంతో విలువైందన్నారు. ఈ స్థలంలో సగభాగం పార్కుగా అభివృద్ధిచేస్తామని, మిగిలిన సగాన్ని ముస్లింల శ్మశానవాటికగా వినియోగించుకోవాలన్నారు. సభలో ముఖ్యమంత్రి సందేశాన్ని ఓఆర్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంబాబు చదివి వినిపించారు. ఎంపీపీ బండ్ల తిరుమలాదేవి, ఎంపీడీవో కె.నేతాజీ, తహసీల్దార్ కేఎల్ మహేశ్వరరావు, వ్యవసాయాధికారి పూర్ణచంద్రరావు, ఈవోఆర్డీ బీఆర్‌టీ సుబ్రహ్మణ్యం, పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి గౌస్‌మొహిద్దీన్ అలీ, మండలపార్టీ అధ్యక్షుడు పృథ్వి చంద్రమోహన్, ఉపసర్పంచి పృథ్వి చంద్రమోహన్, ఎంపీటీసీ సభ్యులు ఉమామహేశ్వరరావు, పలు శాఖాధికారులు పాల్గొన్నారు.



తెలుగుతల్లి గీతాన్ని ఆలపిస్తున్న చిన్నారులు

దేవినూతలను తీర్చిదిద్దుతాం...

చీరాల గ్రామీణం: గ్రామస్థాయిలోని సమస్యలన్నింటినీ పరిష్కరించి అభివృద్ధిలో దేవినూతలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని శాసనసభ్యుడు ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. మంగళవారం దేవినూతల గ్రామపంచాయతీలో జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. దేవినూతల గ్రామం ప్రస్తుతం అభివృద్ధిలో భాగమైందన్నారు. మొన్నటివరకు పూరిపాకలతో ఉన్న ఈ ప్రాంతంలో చాలా మార్పు వచ్చిందన్నారు. పుల్లాయిపాలెం ఎత్తిపోతల పథకాన్ని త్వరలోనే పూర్తిచేస్తే సాగునీరు సమస్య కూడా దూరమవుతుందన్నారు. ఇంకా ప్రభుత్వ పథకాలు మరింతగా గ్రామప్రజలకు చేరవేసి అభివృద్ధిలో పరిపూర్ణత సాధించి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. జన్మభూమి కార్యక్రమం అంటే ఒక పెద్ద పండుగని గుర్తుచేశారు. స్థిరమైన అభివృద్ధికి నిర్దిష్టమైన లక్ష్యాలను సాధించాలన్నదే జన్మభూమి కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రతి పేదవాడికి లబ్ధి కూర్చే ఈ గ్రామసభలు ప్రభుత్వ, అధికార యంత్రాంగం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. నూతన రేషన్ కార్డులు, పెన్షన్లు, రుణాలు, యంత్రపరికరాలు, ఇలా అనేక విధాలుగా ఈ గ్రామసభల ద్వారా అందజేస్తామన్నారు. ముందుగా కార్యక్రమానికి సంబంధించి ప్రతిజ్ఞచేశారు. మండల ప్రత్యేకాధికారి రాజకుమారి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోటేశ్వరరావు, సర్పంచి మార్తమ్మ, గొడుగుల గంగరాజు, మురళి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఏపీఎం మోహన్‌రావు, హౌసింగ్, ఇరిగేషన్, వ్యవసాయం, విద్యుత్తు, ఆర్‌డబ్ల్యూఎస్, ఇతర శాఖల అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





దేవినూతల: రేషన్‌కార్డు అందజేస్తున్న శాసన సభ్యుడు ఆమంచి, గ్రామసభకు హాజరైన అధికారులు, ప్రజలు

ఉత్సాహంగా పాల్గొన్న ప్రజలు

చీరాల: ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి జన్మభూమి చక్కని వేదికని పురపాలక సంఘం అధ్యక్షుడు ఎం.రమేష్‌బాబు పేర్కొన్నారు. జన్మభూమి, మా ఊరు కార్యక్రమం మంగళవారం పట్టణంలో ప్రారంభమైంది. మొదటి రోజు 1,2,3,4 వార్డులలో సభలు నిర్వహించారు. మొదటి రోజు గ్రామసభలకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. అధికారులు నేరుగా ప్రజల వద్దకు వచ్చి వారి సమస్యలు తెలుసుకుంటారని వాటిని త్వరితగతిన పరిష్కరిస్తారన్నారు. ప్రజలు జన్మభూమిని సద్వినియోగం చేసుకొని సమస్యలు పరిష్కరించుకొవాలన్నారు. కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ జన్మభూమి సందర్భంగా అధికారులు ఆయా వార్డులకు వస్తారని ప్రజలు వారి సమస్యలను అర్జీల ద్వారా అందజేయాలన్నారు. అనంతరం కొత్తరేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ చేశారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించారు. గర్భిణిలకు సీమంతం చేశారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. 1వ వార్డులో 54, రెండులో 160, మూడులో 354, నాలుగులో 90 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఆయా కార్యక్రమాలలో కౌన్సిలర్లు మొగిలి బాబ్జి, ఏ.వనజ, వైస్‌ఛైర్మన్ సురేష్‌బాబు, విజయకుమారితోపాటు డీఈ గణపతి, పీటీవో శ్రీనివాసులు, రామకృష్ణ, ఆర్వో లక్ష్మయ్య, మేనేజర్ భాస్కరరావు ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కావూరివారిపాలెంలో...

కావూరివారిపాలెం(చీరాల గ్రామీణం), న్యూస్‌టుడే: పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం చేపడుతోందని ఎంపీపీ గవిని శ్రీనివాసరావు అన్నారు. కావూరివారిపాలెంలో మంగళవారం జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపడుతున్న జన్మభూమి సభలు పేదల్లో ఆనందాన్ని నింపుతున్నాయన్నారు. ముఖ్యంగా రేషన్‌కార్డులు, పెన్షన్‌లు, రుణాలు, వ్యవసాయానికి సంబంధించి ఇలా అన్నింటినీ వారికి చేరువ చేస్తున్నట్లు గుర్తుచేశారు. ఆదర్శవంతమైన పాలనకు చిరునామా తెదేపా ప్రభుత్వం నిలుస్తోందన్నారు. అనంతరం ఎంపీపీ శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యురాలు అరుణ, సర్పంచి ధనలక్ష్మీ చేతుల మీదుగా అర్హులకు రేషన్‌కార్డులు అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి రాజకుమారి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

శంభులింగేశ్వరునికి అన్నాభిషేకం



శంభులింగేశ్వరునికి అన్నాభిషేకం చేసిన దృశ్యం

వేటపాలెం, న్యూస్‌టుడే: ధనుర్మాసంలో వచ్చే ఆరుద్ర నక్షత్రానికి అత్యంత ప్రాధన్యం ఉంది. దీన్ని పురస్కరించుకొని మండలంలోని పలు శివాలయాల్లో ప్రత్యేక పూజలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శంభులింగేశ్వరునికి వేకువజామునే అన్నాభిషేకం చేశారు. నాయునిపల్లిలో ఉన్న భోగలింగేశ్వరునికి, ఆణుమల్లిపేటలో ఉన్న అమరలింగేశ్వర స్వామికి కూడా ప్రత్యేక పూజలు చేశారు. వీటిని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో భోగలింగేశ్వరుడు

చీరాల

తెరపై ఈనాడు

చీరాల గ్రామీణం: సాయి ప్యాలెస్: ఒక్క క్షణం, సంగం:ఎంసీఏ, మోహన్: హలో, శాంతి: 2 కంట్రీస్ , **వేటపాలెం:** విజయభాస్కర్: జవాన్

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

కొత్తపేట (చీరాల పట్టణం), న్యూస్‌టుడే: కొత్తపేట ప్రసాద్‌నగర్ ప్రార్థనా మందిరంలో యొనుమల ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వృద్ధులకు మంగళవారం దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ కాపరి శామ్యూల్, ట్రస్టు నిర్వాహకుడు వై.వెంకట బాబు, బీసీ ఫెడరేషన్ ప్రతినిధి వై.యానాదిరావు, వంశీ, సూర్యప్రకాష్, సాంబశివరావు, వెంకయ్య, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు అవగాహన సదస్సు

ముంతావారికూడలి (చీరాల పట్టణం), న్యూస్‌టుడే: వీఎస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాంపిటేటివ్ సెంటర్ ఆధ్వర్యంలో ముంతావారికూడలిలోని ఇన్‌స్టిట్యూట్‌లో బుధవారం ఉదయం టెట్, డీఎస్సీపై అవగాహన సదస్సును నిర్వహించనున్నట్లు ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ ఎన్.కోటేశ్వరరావు తెలిపారు. ప్రముఖ విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు పాల్గొంటారన్నారు.

భార్యపై భర్త దాడి

చీరాల పట్టణం, న్యూస్‌టుడే: భార్య భర్తల మధ్య మనస్పర్థల కారణంగా భార్యపై భర్త దాడిచేసి గాయపరచిన సంఘటన కడవకుదురులో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం ... కడవకుదురుకు చెందిన డి.సుభాషిణి, ఏసుబాబు దంపతులు. వీరిద్దరూ మూడు సంవత్సరాల క్రితం విభేదాలతో వేర్వేరుగా ఉంటున్నారు. అయితే కొన్నిరోజుల క్రితం బంధువుల ఇంటికని సుభాషిణి చీరాల వచ్చింది. అనంతరం మంగళవారం కడవకుదురుకు రావటంతో దంపతుల మధ్య గొడవ జరిగింది. దీంతో సుభాషిణిపై ఏసుబాబు దాడిచేసి గాయపరిచాడు. బాధితురాలు చికిత్స నిమిత్తం చీరాల ప్రభుత్వ వైద్యశాలలో చేరగా ఈమె నుంచి అవుట్‌పోస్టు పోలీసులు వివరాలను నమోదు చేసుకున్నారు.

శ్రీనివాసనగర్‌లో...

చీరాల పట్టణం, న్యూస్‌టుడే: డబ్బుల విషయంలో అక్కపై తమ్ముడు దాడిచేసి గాయపరచిన సంఘటన చీరాల శ్రీనివాసనగర్‌లో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం శ్రీనివాసనగర్‌కు చెందిన ఎ.దుర్గాభవానీ, ప్రభు అక్కాతమ్ముళ్లు. దుర్గాభవానీ అన్న భార్య నాగమణికి కొంతకాలం క్రితం రూ.32వేల నగదును అప్పుగా ఇచ్చింది. ఈ డబ్బులు ఇవ్వకపోవటంతో మంగళవారం పెద్దల సమక్షంలో అడిగింది. దీంతో ఆగ్రహించిన దుర్గాభవానీ తమ్ముడు ప్రభు దాడిచేసి గాయపరిచాడు. బాధితురాలు ప్రభుత్వ వైద్యశాలలో చేరగా ఈమె నుంచి అవుట్‌పోస్టు పోలీసులు వివరాలను నమోదుచేసుకున్నారు.

సామాజిక సేవ అభినందనీయం



రక్తదానం చేస్తున్న కార్యకర్త

చీరాల, న్యూస్‌టుడే : సీపీఎం కార్యకర్తలు ప్రజా సమస్యలపై పోరాటంలో ముందుండటంతోపాటు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనటం అభినందనీయమని కామాక్షి కేర్ వైద్యశాల ఎండీ తాడివలస దేవరాజ్ పేర్కొన్నారు. సీపీఎం జిల్లా మహాసభలను పురస్కరించుకొని చీరాల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం విఠల్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం ప్రారంభించారు. ఈ శిబిరాన్ని దేవరాజ్‌తోపాటు డాక్టర్ జీ.సుబ్బారావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు కమ్యూనిస్టులంటే పోరాటాలకే పరిమితమైనవారని ముద్ర ఉందని, ఇప్పుడు సేవా కార్యక్రమాలలో కూడా వీరి ముద్ర కనిపిస్తుందన్నారు. మహాసభల సందర్భంగా ఓ మంచి నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. డివిజన్ కార్యదర్శి ఎన్.బాబురావు మాట్లాడుతూ ప్రజలకు అండగా ఉండి వారి సమస్యలు పరిష్కరించటంలో తాము ఎప్పుడూ ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.వసంతరావు, డి.నాగేశ్వరరావు, గవిని నాగేశ్వరరావు, జానీ బాషా, శివరాజు, సుధాకర్, ఆదిత్య, చిరంజీవి, కాలేషా, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు మీతోడు

మీ సమస్య ఏదైనా దాని పరిష్కారానికి మీకు 'ఈనాడు' తోడుగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా మీరు ఎదుర్కొంటున్న సమస్య, మీ పేరు, గ్రామం తెలుపుతూ మాకు ఫోన్ చేయడమే. సంబంధిత అధికారి దృష్టికి మీ ఇబ్బందిని తీసుకెళ్లి ఆయన సమాధానాన్ని పత్రికలో ప్రచురిస్తాం.

ఫోన్ చేయాల్సిన నెంబర్లు:

చీరాల	80085 74098
చీరాల పట్టణం	80085 52660
చీరాల గ్రామీణం	70329 75860
వేటపాలెం	80085 74099



పేరాల(చీరాల పట్టణం), న్యూస్‌టుడే:

సమస్య: పేరాల స్టార్ స్టూడియో పక్కరోడ్డులో చెత్త పేరుకుపోయి అధ్వానంగా ఉంది. సమస్యను పరిష్కరించగలరు. **– వెంకటేశ్వర్లు, పేరాల**

సమాధానం: సిబ్బందిని పంపి వెంటనే సమస్యను పరిష్కరిస్తాం.

–రాంభోపాల్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షకులు, చీరాల

వేటపాలెం, న్యూస్‌టుడే:



సమస్య: రావూరి రోడ్డు నుంచి ఆంజనేయస్వామి ఆలయం రోడ్డు వరకు ఏర్పాటుచేసిన మురుగు కాలువలో చెత్త పేరుకపోయింది. దీనివల్ల మురుగు ముందుకుపోవటం లేదు. **–రంగారావు, వేటపాలెం**

సమాధానం: వెంటనే బాగు చేయిస్తా.

–కర్పూరపు రమాదేవి, సర్పంచి, వేటపాలెం

దుద్దుకూరులో వాలీబాల్ పోటీలు

దుద్దుకూరు(ఇంకొల్లు) న్యూస్‌టుడే: జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సహకారంతో ఘట్టమనేని యువజన సంఘం ఆధ్వర్యాన దుద్దుకూరులో ఈనెల 12నుంచి 15వరకు జిల్లాస్థాయిలో వాలీబాల్ పోటీలు జరుపుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీలో గెలుపొందే నాలుగు జట్లకు వరుసగా రూ.20,000, 15,000, 10,000, 5,000లను బహుమతులుగా అందజేస్తారు. వివరాలకు 995151 9519 కు సంప్రదించాలి.

కళాశాలను ఉన్నతస్థానంలో నిలపాలి



కాలమానిని ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

చీరాల, న్యూస్‌టుడే : ఈ నూతన సంవత్సరంలో ప్రత్యేక ప్రణాళికలతో కళాశాల అభివృద్ధికి కృషిచేయాలని వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాల కార్యదర్శి ఏ.వేణుగోపాల్ పేర్కొన్నారు. కొత్త సంవత్సరం వేడుకలు ప్రిన్సిపల్ బ్రహ్మయ్య అధ్యక్షతన కళాశాలలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల కాలమానిని ప్రతినిధులు ఆవిష్కరించారు. వేణుగోపాల్ మాట్లాడుతూ కళాశాలను క్రీడలతోపాటు చదువులోనూ ఉన్నతస్థానంలో నిలపాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది అధ్యక్షుడు యార్లగడ్డ సుబ్బరాయుడు, టి.సాంబశివరావు, డి.వెంకటేశ్వర్లు, పోలయ్య, సతీష్‌బాబు, రఘునాధరెడ్డి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

5న చలో విజయవాడను జయప్రదం చేయండి

చీరాల, న్యూస్‌టుడే : స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సెలెక్టడ్ ప్యానల్ సబ్ స్టాఫ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 5న చలో విజయవాడ కార్యక్రమంలో బాధిత అభ్యర్థులు పాల్గొనాలని ఆ సంఘం అధ్యక్షుడు పి.ఆనంద్ పేర్కొన్నారు. ఆరోజు ఉదయం 10గంటలకు అలంకార్ సెంటర్‌లోని ధర్నా చౌక్ వద్ద జరిగే కార్యక్రమంలో పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఘనంగా లక్ష్మీపద్మావతి జన్మదిన వేడుకలు

చీరాల పట్టణం, న్యూస్‌టుడే: మాజీ మంత్రి, చీరాల మహిళామండలి వ్యవస్థాపకురాలు జాగర్లమూడి లక్ష్మీపద్మావతి జన్మదిన వేడుకలు మంగళవారం స్థానిక మహిళా మండలి కార్యాలయంలో జరిగాయి. ఈ సందర్భంగా కార్యాలయంలో కేకును కోసి ఆమెకు పలువురు శుభాకాంక్షలను తెలియజేశారు. కార్యక్రమంలో మహిళా మండలి ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు సావిత్రీబాయి పూలే జయంతి

చీరాల, న్యూస్‌టుడే : సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు ఊటుకూరి వెంకటేశ్వర్లు తెలిపారు. గడియారస్తంభం వద్ద ఉదయం నివాళి అర్పిస్తామన్నారు. సాయంత్రం 6 గంటలకు బహిరంగ సభ ఉంటుందని బీసీ ప్రతినిధులు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

గ్యాస్ సమాచారం

చీరాల: 29.12.2017, వేటపాలెం:29.12.2017

కూరగాయల ధరలు

చీరాల: టమాటా: 20, దుంప:30, బీరకాయ:35, బెండకాయ: 35, దొండకాయ:40, కాకరకాయ :40, క్యారెట్:60, మిర్చి: 50

బస్సు సమాచారం

తేది: 03-01-2018

సమయం	సర్వీసు	ఊరిపేరు	వయా	ఖాళీలు
5.30	ఎక్స్‌ప్రెస్	శ్రీశైలం	ఒంగోలు	31
7.45	అల్ట్రాడీలక్స్	కాకినాడ	విజయవాడ	22
1.30	అల్ట్రాడీలక్స్	బెంగళూరు	కడప	10
3.00	సూపర్‌లగ్జరీ	షాపూర్	పర్చూరు,ఒంగోలు	12
4.00	సూపర్‌లగ్జరీ	షాపూర్	మార్టూరు, అద్దంకి	15
8.30	సూపర్‌లగ్జరీ	బీహెచ్‌ఈఎల్	మిర్యాలగూడ	17
9.00	సూపర్‌లగ్జరీ	బీహెచ్‌ఈఎల్	మిర్యాలగూడ	14
9.30	సూపర్‌లగ్జరీ	బీహెచ్‌ఈఎల్	మిర్యాలగూడ	19
10.00	సూపర్‌లగ్జరీ	ఈసీఐఎల్	మిర్యాలగూడ	16
10.30	ఇంద్రా ఏసీ	బీహెచ్‌ఈఎల్	మిర్యాలగూడ	18

రిజర్వేషన్ ఫోన్ నంబర్ 9959225734

మల్లన్నకు ఘనంగా అభిషేకాలు



స్వామికి హారతినిస్తున్న అర్చకస్వామి



ద్రవ్యాభిషేకంలో స్వామివారు

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళవారం పేరాల శ్రీ గంగా భ్రమరాంబ సమేత పునుగు రామలింగమల్లేశ్వరస్వామివారి దేవస్థానంలో సోమవారం అర్థరాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు స్వామివారికి 21 ద్రవ్యాలతో మహాన్యాసపూర్వకంగా 21 రుద్రాలతో విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఉత్తరద్వారా దర్శనం, నగరోత్సవం వంటి కార్యక్రమాలు చేపట్టారు. అదేవిధంగా చీరాల శివాలయంలో స్వామివారికి విశేష అభిషేకాలు, పూజా కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో అర్చకస్వాములు, ప్రతినిధులు ఉన్నారు.

ప్రకటన

ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా శ్రీ కొత్తమాసు వెంకట సుబ్బారావు S/o కాశీ విశ్వనాథం, అద్దంకి వాస్తవ్యులు వారి తండ్రి రాసినట్లుగా చెప్పబడుచున్న ఒక వీలునామాను అద్దంకి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కొరకు ప్రవేశపెట్టియున్నారు. ఆ వీలునామాలో 2014 సం॥ మార్చి నెలలో రాసి సంతకం పెట్టినట్లుగా చూపబడియున్నది. కాని 2014 సం॥లో రాయబడినట్లుగా చెబుతున్న వీలునామాను సం॥ అనగా 2017లో రిజిస్ట్రేషన్ కొరకు సమర్పించియున్నారు. కనుక ఏ వ్యక్తులకైనా ఈ వీలునామాకి సంబంధించి ఏ విధమైన అభ్యంతరములు ఉన్న యెడల 15 రోజులు లోగా ఈ కార్యాలయమునకు వచ్చి వారి యొక్క అభ్యంతరములు సమర్పించగలరు మరియు వారికి ఈ వీలునామాతో ఏ విధముగా సంబంధము ఉన్నదో తెలుపగలరు.

ఇట్లు:– సం/– జాయింట్ సబ్ రిజిస్ట్రార్, అద్దంకి



దర్శి



వివిధ పథకాలకు సంబంధించి కరపత్రాలను ఆవిష్కరిస్తున్న చంద్రబాబు, మంత్రులు

ముస్లిం జంటకు దుల్హన్ పథకం కింద రూ. 50 వేల మంజూరు పత్రాన్ని అందజేస్తున్న చంద్రబాబు

దర్శిలో అర్హులకు పక్కా ఇళ్లు

◆ జన్మభూమి గ్రామసభలో ముఖ్యమంత్రి ప్రకటన
◆ పంచాయతీలో అభివృద్ధిపై సమీక్ష

దర్శి, ఒంగోలు, ముండ్లమూరు, న్యూస్‌టుడే: దర్శి పంచాయతీ పరిధిలో పేదలకు పక్కా ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. దర్శి పంచాయతీపై జన్మభూమి గ్రామసభలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రజలతో ముఖాముఖి చర్చ నిర్వహించారు. మంత్రి శిద్దా రాఘవరావు పక్కా గృహాల కొరత విషయాన్ని సీఎం దృష్టికి తెచ్చారు. స్పందించిన సీఎం జీ ప్లస్ 3 బహుళ అంతస్థుల భవనాలు నిర్మించి అర్హులందరికీ పక్కా ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. అర్బన్ ఏరియా కింద దర్శిని పరిగణనలోకి తీసుకోవాలని సంబంధిత శాఖ మంత్రి నారాయణకు సూచించారు. వెంటనే లబ్ధిదారులను ఎంపిక చేయాలని మంత్రి శిద్దాకు చెప్పారు.

అంతకుముందు గ్రామసభను సీఎం స్వయంగా నిర్వహించారు. తొలుత గత నాలుగు విడతల జన్మభూమి కార్యక్రమాలకు సంబంధించి వచ్చిన అర్జీలు, అవి వ్యక్తిగత, సామాజిక సమస్యలా, వాటి పరిష్కారం ఎంతవరకు జరిగిందని ఎంపీడీవో శ్రీనివాసరావును ప్రశ్నించారు. దీనిపై ఆయన బదులిస్తూ, మొదటి విడత జన్మభూమిలో 1,713, రెండో విడతలో 65, మూడో విడతలో 1,163, నాలుగో విడతలో 862 అర్జీలు వచ్చాయనీ, వాటిని పూర్తిగా పరిష్కరించామని చెప్పారు. గ్రామంలో మొత్తం 15 పాఠశాలలు ఉండగా అన్నింటికీ తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు ఉన్నాయని అన్నారు. డిజిటల్ తరగతి గదులు అయిదు పాఠశాలల్లో ఉన్నాయని, మరో పది పాఠశాలల్లో చేయాల్సి ఉందని వివరించారు. 31 అంగన్‌వాడీ కేంద్రాల్లో మూడింటికి సొంత భవనాలు ఉన్నాయని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని, శిశు మరణాలు పూర్తిగా తగ్గించామని చెప్పారు. వ్యవసాయపరంగా 620 మందికి ఇప్పటివరకు భూసార పరీక్ష ఫలితాల కార్డులు పంపిణీ చేశామని తెలిపారు. సూక్ష్మ పోషకాలు 708 ఎకరాలకు అందజేశామని అన్నారు. రూ.2.06 కోట్ల వ్యవసాయ రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. సూక్ష్మ సేద్యం పరిధిలోకి 110 ఎకరాలు తెచ్చినట్లు తెలిపారు. మైనర్ ఇరిగేషన్ కింద 55 ఎకరాలు కొత్తగా సాగులోకి వచ్చిందని అన్నారు. సూక్ష్మ, స్థూల పారిశ్రామిక వేత్తల పథకం కింద రూ.45 లక్షలతో నలుగురికి ఉపాధి అవకాశం కల్పించినట్లు తెలిపారు. 64 ఎల్ఈడీ వీధి దీపాలు ఏర్పాటు చేశామని అన్నారు. గ్రామంలో ఫైబర్ నెట్ కనెక్టివిటీ 20 చోట్ల ఉందన్నారు. అనంతరం వివిధ పథకాలపైనా సమీక్ష చేశారు. రేషన్, వృద్ధాప్య పింఛన్లు, నివేశన స్థలాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. జెరూసలేమ్ వెళ్లేందుకు క్రైస్తవ మత ప్రబోధకులు కేశవస్వామి, సువార్తరాజులకు రూ.40 వేల చొప్పున పంపిణీ చేశారు. దుల్హన్ పథకం కింద ఇటీవల వివాహం చేసుకున్న ముస్లిం జంటకు రూ.50 వేలు అందజేశారు. తమకు వేతనాలు ఇస్తామన్న సీఎం ప్రకటన పట్ల ఇమామ్‌లు ఆయన్ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తమకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సీఎంను బ్రాహ్మణ ప్రతినిధులు సత్కరించారు. 35 కుటుంబాలకు ఒకరిచొప్పున సాధికారమిత్రలను ఎంపిక చేసి తమకు గౌరవం కల్పించటం పట్ల డ్వాక్రా మహిళలు సీఎంకు కృతజ్ఞతలు చెప్పారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన బాలికకు శ్యాంసంగ్ ట్యాబ్‌ను సీఎం బహూకరించారు.



చంద్రబాబు ప్రసంగం

ముఖ్యమంత్రికి వినతులు

దర్శి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై పలువురు ముఖ్యమంత్రికి వినతిపత్రాలు ఇచ్చారు. మంగళవారం నిర్వహించిన గ్రామసభలో దర్శి సర్పంచి జి.సి. గురవయ్య ఎర్రచెరువును మంచినీటి చెరువుగా చేయాలని విన్నవించారు. తద్వారా పట్టణంలో నీటి సమస్య శాశ్వతంగా నిర్మూలించవచ్చని వివరించారు. మండలంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ఎంపీపీ పూసల సంజీవయ్య నివేదిక ఇచ్చారు. ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. సాగర్ నీరు మరికొంత కాలం సరఫరా చేసేలా చూడాలని ముండ్లమూరు ఎంపీపీ మందలపు వెంకట్రావు మంత్రి శిద్దా ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. ఆయకట్టులో ఉన్న పైర్ల పరిస్థితి గురించి వివరించారు. ఒక తడి నీరు అందిస్తే పంట చేతికి వస్తుందన్నారు. ప్రస్తుత రైతుల ఆర్థిక పరిస్థితి గురించి ఏకరువు పెట్టారు. సంఘ సేవకులు జి.వి.రత్నం దర్శిలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసేందుకు ఇచ్చిన హామీని గుర్తుచేశారు. దర్శి పట్టణాన్ని నగర పంచాయితీగా చేయాలని, ఆర్టీసీ డిపో, ప్రభుత్వ వ్యవసాయ కళాశాల నిర్మించాలని వినతిపత్రాలు సమర్పించారు.

సీఎం సభలో చమక్కులు...

ముఖ్యమంత్రి 2.13 నిమిషాలకు ప్రసంగం ప్రారంభించి 3.42 నిమిషాల వరకు ఏకధాటిగా మాట్లాడారు. నేరుగా తానే ప్రసంగం మొదలుపెట్టి చివరిలో కొద్దిసేపు మంత్రి శిద్దాకు మాట్లాడే అవకాశం ఇచ్చారు. ఇతర నాయకులెవరికీ మాట్లాడే అవకాశం ఇవ్వలేదు.

- సీఎం తన ప్రసంగంలో పలుమార్లు తడబడ్డారు.
- సంక్రాంతి కానుక ముస్లింలకు పంపిణీ చేస్తున్నామని సీఎం పొరపాటుగా మాట్లాడారు.
- క్రికెట్ బెట్టింగ్ గురించి ప్రస్తావించారు. ఎవరో ఎక్కడో ఆడితే మనం పందాలు పెట్టుకొని డబ్బు పోగోట్టుకోవడం ఎంత మూర్ఖత్వం అని వివరించారు.
- ఫైబర్ నెట్ సౌకర్యం వల్ల భార్య, భర్త చెరో టీవీలో తమకు నచ్చిన కార్యక్రమాలు చూసుకోవచ్చని సరదాగా మాట్లాడి అందరినీ నవ్వించారు.
- తరచూ గొడవలు పడే గ్రామాలకు ఓ స్టార్ ఇస్తామని.. అప్పుడు ఆ గ్రామాల్లో యువకులను పెళ్లి చేసుకునేందుకు ఎవరూ ముందుకు రారని చెబుతూ అభివృద్ధి అందరి మంత్రం కావాలన్నారు.
- జన్మభూమి ప్రతిజ్ఞను సైతం ముఖ్యమంత్రి స్వయంగా చదివి అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.
- అధికారులు, రాజకీయ నాయకుల్లోనూ చాలా మంది ముదురు కేసులు ఉన్నారని సీఎం చురక వేశారు.
- విజయ్ కుమార్ అనే విద్యార్థిలా అందరికీ అవగాహన కలిగితే 95 శాతం ఓట్లు తనకే పడతాయని చంద్రబాబు చెప్పారు.
- విద్యార్థులు మాట్లాడిన తీరును ఉదహరిస్తూ.. జాగ్రత్తగా ఉండకపోతే వారు ఉపాధ్యాయులకే పాఠాలు చెప్తారని సీఎం హెచ్చరించారు.
- జిల్లా పరిషత్ ఛైర్మన్ ఈదర హరిబాబు సీఎం సభకు హాజరయ్యారు.
- మంత్రి శిద్దా కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రిని ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.
- అనేక మందితో ముఖ్యమంత్రి సెల్ఫీలు దిగారు
- రంగవల్లులు వేసిన చిన్నారులతో సరదాగా కాసేపు నృత్యం చేశారు.
- తెలుగు తల్లి వేషధారణతో బాలికలు అలరించారు.
- హెలికాప్టర్‌ను చూసేందుకు మహిళలు సైతం పరుగులు తీశారు.
- హరిదాసుకు సీఎం బోగిపళ్లు పోశారు.
- ముఖ్యమంత్రి సభ ముగిసిన పది నిమిషాలకే అనేక మంది ఫ్లెక్సీలను తీసుకెళ్లేందుకు పోటీ పడ్డారు.



గురుకుల పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతున్న చంద్రబాబు



చంద్రబాబు సమక్షంలో మాట్లాడుతున్న డ్వాక్రా మహిళ

సీఎం సభకు తరలిన నాయకులు

ముండ్లమూరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామసభలకు మండలం నుంచి ఎంపీపీ మందలపు వెంకట్రావు, పార్టీ మండల అధ్యక్షుడు సోమేపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దర్శికి ద్విచక్రవాహనాలు, బస్సులు, ప్రత్యేక వాహనాలతో నాయకులు, అభిమానులు, మహిళలు తరలివెళ్లారు. శంకరాపురం నుంచి ద్విచక్రవాహనాలతో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. పెదఉల్లగల్లులో ఎన్టీఆర్ విగ్రహానికి సర్పంచి జిల్లెలమూడి పార్వతీచౌదరితో కలసి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు, సర్పంచి మేదరమెట్ల వెంకట్రావు ఉన్నారు. మండలం నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 80 బస్సుల్లో దర్శికి తరలివెళ్లారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కొక్కెర నాగరాజు, సర్పంచులు పావనిగోపాల్, పిచ్చిరెడ్డి, చావా బ్రహ్మయ్య, మాలెంపాటి మల్లిఖార్జునరావు, హనుమంతరరావు, రామానాయక్, మానం నరసింహారావు, ఏడుకొండలరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సుంకర రాఘవరెడ్డి, తులసీనాయక్, శ్రీనివాసరావు, నాయకులు మట్టా సుబ్బారెడ్డి, వాకా బ్రహ్మానందరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ నారాయణరెడ్డి, వీరాంజనేయులు, దేవినేని కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

● దొనకొండ, న్యూస్‌టుడే: దర్శిలో నిర్వహించిన గ్రామసభలకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో వాహనాల్లో తరలివెళ్లారు. ఎంపీపీ నాగులపాటి గాలెమ్మ ఆధ్వర్యంలో విజయవంతం చేయడానికి తరలివెళ్లారు.



ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా బయలుదేరిన ఎంపీపీ మందలపు వెంకట్రావు తదితరులు

స్పందించకుంటే ముప్పే

రజానగరం(తాళ్లూరు), న్యూస్‌టుడే: మండలంలోని రజానగరంలో తక్కువ ఎత్తులో విద్యుత్తు తీగలు వేలాడుతున్న కారణంగా ప్రమాదాలకు నెలవుగా మారింది. అక్కడి బస్టాండు సెంటరులో తీగలు తక్కువ ఎత్తులోకి జారి ప్రమాదాలుకు దారితీసే పరిస్థితులు నెలకొన్నా పట్టించుకునే నాధులు కరువయ్యారు. ఆ తీగలు అటువైపుగా వచ్చే ఏవేని పెద్ద వాహనాలకు తగిలే విధంగా ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ్డాయి. బస్సులకు కేవలం పదిహేను సెంటీమీటర్ల ఎత్తు తేడాతోనే ఉన్నాయి. ఒకవేళ వాహనాలను చోదకులు జాగ్రత్తగా గమనించక నడిపితే తప్పకుండా ప్రమాదాలకు దారి తీస్తాయి. ఏవేని పెద్ద ప్రమాదాలకు దారి తీసేందుకు వీల్లేకుండా సంబంధిత అధికారులు సత్వరచర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించాలని ఆగ్రామ ప్రజలు కోరుతున్నారు.



బస్సుకు తగిలే విధంగా తక్కువ ఎత్తులో ఉన్న తీగలు

దర్శి

కూరగాయల ధరలు

దొండ కిలో రూ.20, పచ్చిమిర్చి-30, తోటకూర-07, గోంగూర-05, టమోట-10, క్యాబేజీ-30, దోస-20, దుంపలు-25, బీట్‌రూట్-60, క్యారెట్-60, బీన్స్-100, గోరుచిక్కుళ్లు-30, వంకాయలు-30, మునగకాయలు-120, కాకర-30, బెండ-30, బీర-40, పొట్ల-30, సొర-15, కీరదోస-40

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



దొనకొండ: మాట్లాడుతున్న ఎంపీడీవో రాజేందర్

తాళ్లూరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా దర్శి పట్టణంలో మంగళవారం ప్రారంభించిన 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమాలకు మండలం నుంచి భారీ సంఖ్యలో తెదేపా నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. మండల తెదేపా నాయకులు శాగం కొండలు, మానం రమేష్, షేక్ కాలేషావలి, ఎం.ఇంద్రసేనారెడ్డి, జి.రమణారెడ్డి, బి.ఓబులరెడ్డి, పులి బ్రహ్మారెడ్డి, షేక్ ఖాసింసైదా, ఎం.చంద్రా ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాల్లో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంతో దర్శికి వెళ్లి అక్కడి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వెలుగు అధికారులు, ఎంఎంఎస్ అధ్యక్షురాలు జి.భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలూ తరలివెళ్లారు. గ్రామానికో బస్సు వంతున ఏర్పాటు చేశారు. దీంతో గ్రామాల్లో సందడి నెలకొంది.

తూర్పుకంభంపాడు, నూజెల్లపల్లి(ముండ్లమూరు), న్యూస్‌టుడే: అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకలు అందుతాయని ఈవోఆర్డీ బి.చూడామణి అన్నారు. తూర్పుకంభంపాడు, నూజెల్లపల్లి గ్రామాల్లో అయిదో విడత 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి జీవన, ఆరోగ్య, ఆహార భద్రత కల్పించి ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సందేశాన్ని చదివి వినిపించి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. వైద్యుడు వెంకట్రావు వైద్యశిబిరాలు నిర్వహించి పరీక్షలు చేశారు. పశువైద్యులు దేవారెడ్డినాయక్, ప్రతాప్‌రెడ్డిలు పశువైద్య శిబిరం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి వేణు, వీఆర్వో పెద్దన్న, గ్రామస్థులు పాల్గొన్నారు.

దొనకొండ, న్యూస్‌టుడే: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేందుకే జన్మభూమి గ్రామ సభలు జరుగుతున్నాయని ఎంపీడీవో అనుమల్ల రాజేందర్ చెప్పారు. ఇచ్చిన అర్జీలు తీసుకొని వాటిని విచారించి సంబందితశాఖల ద్వారా అందరికీ పథకాలు మంజూరు అవుతున్నాయన్నారు. దొనకొండ మండలంలోని కొచ్చర్లకోట, పోలేపల్లి గ్రామాల్లో జన్మభూమి మాఊరు కార్యక్రమం మంగళవారం జరిగింది. పథకాల కోసం 101 అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సాంబశివరావు, ఏఎస్‌వో మహబూబ్‌బాష తదితరులు పాల్గొన్నారు.

తాళ్లూరు, న్యూస్‌టుడే: మంగళవారం ప్రారంభమైన జన్మభూమి- మా ఊరు కార్యక్రమాల్లో భాగంగా తాళ్లూరులోని వీకే ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ప్రదర్శన నిర్వహించారు. ప్రధానాచార్యులు మాల్యాద్రి, పలువురు అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు గ్రామ వీధుల్లో ప్రదర్శన చేశారు. దళితవాడలోని ప్రాథమిక పాఠశాల వద్దకు చేరుకుని అక్కడ గ్రామసభ నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాల గురించి అవగాహన కల్పించారు. రాష్ట్రాభివృద్ధికి తోడ్పడతామంటూ ప్రతిజ్ఞ చేశారు. జన్మభూమి పథకం సమన్వయకర్త రాజేశ్వరమ్మ, అధ్యాపకులు తారకనాథ్, పాండు రంగరాజు, గురవయ్య, శ్రీధర్, లక్ష్మయ్య, నంసింహారావు, ఉపాధ్యాయులు ఐ.కృష్ణారెడ్డి, పలువురు కాలనీ పెద్దలు పాల్గొన్నారు.



జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

సదుపాయాలు కల్పించని కార్యక్రమాలెందుకు?



రజానగరం సభలో మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు వెంకటరెడ్డి

రజానగరం, లక్కవరం(తాళ్లూరు), న్యూస్‌టుడే: గతంలో నిర్వహించిన 'జన్మభూమి-మా ఊరు' గ్రామసభల్లో పేదలకు కొంతమేరకు ప్రయోజనాలు కల్పించారని.. ప్రస్తుత సభల్లో ఎటువంటి లబ్ధి చేకూర్చనప్పుడు కార్యక్రమాలెందుకని జడ్పీటీసీ మారం వెంకటరెడ్డి ప్రశ్నించారు. ప్రజలకు కొంత మేరకైనా ప్రయోజనాలు చేకూర్చే విధంగా ప్రభుత్వం తోడ్పాటునిస్తే బాగుండేదన్నారు. రజానగరంలో మంగళవారం గ్రామసభలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి పక్షపాతాలకు తావులేకుండా అర్హులందరికీ పథకాల ద్వారా ప్రయోజనాలు అందజేయాలన్నారు. ముఖ్యంగా అభివృద్ధికి అవరోధంగా ఉన్న జన్మభూమి కమిటీలను రద్దు చేయడం శ్రేయస్కరంగా ఉంటుందన్నారు. మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ కాలేషావలి మాట్లాడుతూ గతంలో అధికార పార్టీ నాయకులు వత్తిడి కారణంగా చాలా మంది పేదలకు పించన్లు అందజేయలేదన్నారు. ఇక నుంచి పేదల కోసం వీలున్న పథకాల్లో చోటు కల్పించాలని విన్నవించారు. ఎంపీడీవో ఎం.రాజేష్‌బాబు

◗ రజానగరంలో అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం

మాట్లాడుతూ.. సమాజ వికాసానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కానీ ప్రస్తుత కార్యక్రమాల్లో మంజూరుకు అవకాశాలు ఇవ్వకున్నా త్వరలో కొత్తగా పేదలకు పింఛన్లు, రేషన్‌కార్డులు, పక్కాగృహాలు మంజూరు చేసేందుకు అవకాశం ఉందన్నారు.

అడుగడుగునా నిలదీతలు

వాస్తవంగా అర్హులకు రేషన్‌కార్డులు మంజూరు చేయలేదని.. వచ్చిన కార్డులను నిలిపివేసిన పరిస్థితి ఉందని కొందరు పేదలు అధికారుల తీరును నిలదీశారు. ఇదే విధంగా పింఛన్ల పంపిణీకి వీలు కల్పించలేదన్నారు. ఉపాధి పథకం పనులకు వెళ్లి కష్టపడి పని చేసినా కూలీ సక్రమంగా ఇవ్వడం లేదని మరికొందరు కూలీలు అధికారుల వైఖరిపై ఆగ్రహం చెందారు. అయితే ఈ విషయమై ఎంపీడీవో వివరణ ఇచ్చే ప్రయత్నాల్లోనూ వారు ఆగ్రహం చెందారు. పలు దఫాలుగా జడ్పీటీసీ సభ్యుడు, మండల కో ఆప్షన్ సభ్యుడు, అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఇకనుంచైనా సక్రమ పద్ధతిలో పేదలకు న్యాయం చేయాలని వారు కోరారు. పశువైద్య శాఖ సిబ్బంది వైద్యం కోసం ముడుపులు అడుగుతున్నట్లు కొందరు ఫిర్యాదు చేయడంతో ఎంపీడీవో ఆగ్రహించి వేదికవద్దకు పిలిపించి మందలించారు. మరో పర్యాయం తప్పులు పునరావృతమైతే ఇబ్బందులకు గురవుతావంటూ హెచ్చరించి పంపి వేశారు. కార్యక్రమంలో సర్పంచి ఎ.హెప్సిబా, ఎంపీటీసీ సభ్యుడు పి.రమణ, ఎంఈవో జి.సుబ్బయ్య, ఏఈలు సూర్యప్రకాశరావు, ఎం.సుబ్బారావు, ఈసీ భార్గవి, హెచ్‌ఎం ఐ.హనుమారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



రేషన్‌కార్డులు, పింఛన్ల గురించి అధికారులను ప్రశ్నిస్తున్న ప్రజలు

లక్కవరంలో..

లక్కవరంలోని మండల పరిషత్తు కార్యాలయ పర్యవేక్షుడు ఎస్.సత్యం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ప్రభుత్వ ప్రగతి గురించి వివరించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచి తూము వెంకట రమణమ్మ, ఎంపీటీసీ సభ్యుడు తూము రమణమ్మ, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా పశువైద్య శిబిరాలు నిర్వహించారు. రజానగరంలో వైద్యులు డాక్టర్ ఎన్.శివరాం ప్రసాదు, లక్కవరంలో డాక్టరు బి.రత్నం వైద్య శిబిరాలు నిర్వహించి రోగులకు పరీక్షలు చేశారు. తాళ్లూరు ఇన్‌ఛార్జి పశు వైద్యాధికారి డాక్టర్ యోగమ్మ, తూర్పుగంగవరం పశు వైద్యాధికారి డాక్టర్ వసుంధరలు సిబ్బందితో కలసి పశువులకు వైద్య పరీక్షలు చేశారు.

విద్యార్థులకు రాతపుస్తకాలు, సంచుల పంపిణీ

దర్శి, న్యూస్‌టుడే: మండలంలోని తానంచింతల జనరల్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం అసిస్ట్ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు సంచులు, రాత పుస్తకాలు, న్యాప్‌కిన్స్, టై, బెల్ట్‌లు అందజేశారు. అలాగే పౌష్టికాహార పదార్థాలయిన గుడ్లు, అరటికాయలు, వేరుశనగ ముద్దలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామారావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులు బాగా చదువుకునేందుకు దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా అసిస్ట్ ఇండియా సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతినిధులు వజ్రం, ఉపాధ్యాయులు విజయభాస్కర్, కె.మురళీకృష్ణ, శ్రీగిరి, వలంటీర్లు ఆంజనేయులు, వై.సతీష్ పాల్గొన్నారు.



అందుకున్న సామగ్రితో విద్యార్థులు

ఆలయాల్లో విశేష పూజలు

● తాళ్లూరులో ఈశ్వరుడికి అన్నాభిషేకం ● విఠలాపురంలో రుద్రాభిషేకం

తాళ్లూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పలు ఆలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.







అలంకరణలో పరమేశ్వరుడు, వీరభద్రస్వామి, రామలింగేశ్వరస్వామి

ముఖ్యంగా ప్రస్తుత నెల ఈశ్వరుడు జన్మించిన నెల కావడంతో రుద్రాభిషేకాలు చేశారు. తాళ్లూరు శివారునున్న గంగా, పర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వరాలయంలో అన్నాభిషేకాలు చేపట్టారు. ముందుగా అర్చకులు సాయి, రాజా, నరసింహాచార్యులు ఈశ్వరునికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అన్నంతో శివలింకారంలో చేసిన అలంకరణ భక్తులను ఆకర్షించింది. తరవాత పూలతో సుందరంగా అలంకరణ చేసి ఉత్సవాలకు ముస్తాబు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి ఉత్సవాలు తిలకించారు. అలాగే పురాతన వీరభద్రస్వామి ఆలయంలోనూ ఘనంగా పూజలు చేపట్టారు. ప్రముఖ భక్తుల గోత్రనామాలతో సహస్రనామార్చనలు, అష్టోత్తర పూజలు చేశారు. విఠలాపురంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద పరమేశ్వరుడికి అర్చకుడు బి.ప్రసాదు రుద్రాభిషేకాలు నిర్వహించారు. సీహెచ్.శివ రాంకృష్ణ, స్వాతి దంపతులతో అర్చకులు పూజలు చేయించారు. దీంతో గ్రామాల్లో సందడితో పండగ వాతావరణం నెలకొంది.



వేకువజామున పూజల్లో పాల్గొన్న భక్తులు

గ్యాస్ సమాచారం

దర్శి: స్థానిక ఇండేన్ గ్యాస్ ఏజన్సీ పరిధిలో ఐవీఆర్ఎస్ ద్వారా ఈ నెల 2 వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు మంగళవారం నుంచి సిలిండర్లు సరఫరా చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

తాళ్లూరు: తాళ్లూరులోని శ్రీ మంగా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 2 వరకు నమోదు చేసుకున్న అన్ని గ్రామాల్లోని వినియోగదారులకు బుధవారం సిలిండర్లు అందజేస్తారు.

ముండ్లమూరు: స్థానిక వైష్ణవి భారత్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటలలోపు ఐవీఆర్ఎస్ ద్వారా నమోదు చేసుకున్న వినియోగదారులకు అదేరోజు సిలిండర్లు సరఫరా చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

తెరపై ఈనాడు

దర్శి: వెంకటేశ్వర (హలో), శివశంకర (ఎంసీఏ), శ్రీనివాస (ప్రోజెక్ట్ జెడ్), భాస్కర (ఒక్క క్షణం).

కందుకూరు



వీవీపాలెం: మాట్లాడుతున్న నియోజకవర్గ నోడల్ అధికారి నాగభూషణశర్మ



కందుకూరు: చంద్రన్న సంక్రాంతి కానుకను అందజేస్తున్న ఎమ్మెల్యే పోతుల

ప్రజలందరి ఆనందమే ప్రభుత్వ లక్ష్యం...

◗ ఘనంగా జన్మభూమి గ్రామసభల ప్రారంభం ◗ పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు



మొగిలిచర్ల: గ్రామ సభలో మాట్లాడుతున్న ఎంపీడీవో



ఆత్మకూరు: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, గ్రామస్థులు



కొత్తపేట: గ్రామసభలో పాల్గొన్న ప్రజలు



గుండ్లపాలెంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, గ్రామస్థులు



వీవీపాలెం: చెత్త తరలించే వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పోతుల రామారావు

పలుకూరు(కందుకూరు గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రతి పథకం ప్రజలకు అందించేందుకు తెదేపా ప్రభుత్వం కృషిచేస్తోందని, అంతా సంతోషంగా ఉండాలనేదే లక్ష్యమని, ఇందులో అందరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పోతుల రామారావు పేర్కొన్నారు. కందుకరు పట్టణంలోని 1వ వార్డులో మంగళవారం ఏర్పాటుచేసిన 'జన్మభూమి- మా ఊరు' గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర బడ్జెట్ ఆశాజనకంగా లేకున్నా పథకాల అమలులో సీఎం చంద్రబాబు ఎక్కడా రాజీ పడటం లేదన్నారు. ప్రతి పేదవాడు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో రాయితీపై అనేక పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆదెన్న, ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పిడికిటి వెంకటేశ్వర్లు, కమిషనర్ శ్రీనివాసన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

◗ పలుకూరులో ఎంపీడీవో జి.హనుమంతరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమంలో ఎంపీపీ జి. అనూరాధ పాల్గొని ప్రసంగించారు. రైతులకు మూడో విడత రుణ ఉపశమన పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మొత్తం 228 అర్జీలు రాగా అందులో పింఛన్లకు 60, రేషన్ కార్డులకు 50, మరుగుదొడ్లకు 39 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి డా. రామచంద్రరావు, ఏవో అబ్దుల్‌రహీం, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

◗ మహదేవపురంలో ఉప తహసీల్దార్ వీరారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కె. శ్రీకాంత్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మొత్తం 33 అర్జీలు వచ్చాయి. జన్మభూమి కమిటీ సభ్యులు గుళ్లా శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గుడ్లూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రజల సంతోషాలే ప్రభుత్వ లక్ష్యమని మండల ప్రత్యేకాధికారి నాగరాజు అన్నారు. మండలంలోని కొత్తపేట, గుండ్లపాలెంలలో 'జన్మభూమి- మా ఊరు' గ్రామసభలను మంగళవారం నిర్వహించారు. కొత్తపేటలో నాగరాజు మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు అందుకున్న ప్రజల్లో సంతృప్తి చూడటానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన ప్రగతిని వివరించారు. తొలుత మహిళలు తీర్చిదిద్దిన రంగవల్లులను అధికారులు పరిశీలించారు. కొత్తపేటలో 44 మందికి, గుండ్లపాలెంలో 42 మంది విద్యార్థులకు వెలుగు ఆధ్వర్యంలో ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. చంద్రన్న బీమా నగదును అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ ఇందిరాదేవి, ఎంపీపీ శ్రీనివాస్, ఈవో ఆర్డీ వెంకటేశ్వర్లు, కార్యదర్శి రాధిక, వీఆర్వో ప్రసాదు, కొత్తపేట ప్రత్యేకాధికారి ప్రసాదు, సర్పంచులు బొబ్బూరి నాగేశ్వరరావు, శివకుమారి, మొగిలయ్య, అధికారులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఉలవపాడు), న్యూస్‌టుడే: తమకు తెలియకుండానే తమ పొలాలకు పట్టాలివ్వడమేమిటని ఆ గ్రామస్థులు కొందరు 'జన్మభూమి- మా ఊరు' గ్రామసభలో ప్రశ్నించారు. ఆత్మకూరులో మంగళవారం నిర్వహించిన సభలో గ్రామస్థులు కొద్దిసేపు తహసీల్దార్ పద్మావతితో వాగ్వాదానికి దిగారు. దీనికి తహసీల్దార్ మాట్లాడుతూ.. య 1.34 సెంట్ల భూమికి పది సంవత్సరాల నాడే పట్టాలిచ్చినట్టు ఉందని, అప్పుడు ఏం జరిగిందో రికార్డు పరిశీలించి చూడాల్సిందేనని జవాబు చెప్పారు. ఆర్డీవో కార్యాలయంలోని దస్త్రాలు పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకరబాబు, తహసీల్దార్ పద్మావతి, వ్యవసాయ శాఖ ఏవో కిశోర్‌బాబు, విద్యాశాఖ ఎంఈవో కోటేశ్వరరావు, విద్యుత్తు శాఖ ఏఈ జడ్డయ్య, ఆరోగ్యశాఖ వైద్యులు శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ రాజశేఖర్, ఏపీఎం సుబ్బారావు, ఏపీఓ వెంకట సుజాత, ఆయా శాఖల పథకాలను వివరించారు.

శాఖవరం(వలేటివారిపాలెం): జన్మభూమి అభివృద్ధికి ప్రతి ఒక్కరం కట్టుబడుదాం అంటూ శాఖవరంలో అధికారులు, గ్రామస్థులు ప్రతిజ్ఞ చేశారు. 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమంలో భాగంగా స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి సుభాను ఆధ్వర్యంలో బుధవారం ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మభూమి గ్రామ కమిటీ సభ్యుడు ఉన్నం పాండురంగారావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో తెదేపా గ్రామ అధ్యక్షుడు మాలకొండయ్య, ఉన్నం శ్రీనివాసులు, పలు శాఖల గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

మొగిలిచర(లింగసముద్రం): ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మండల ప్రత్యేకాధికారి కె.ఎన్.రమేష్ అన్నారు. ఆర్.ఆర్.పాలెం, మొగిలిచర్ల గ్రామాల్లో జన్మభూమి- మా ఊరు గ్రామసభలను మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, విద్యార్థులకు ఐకేపీ ద్వారా ఉపకార వేతనాలను అందజేస్తున్నట్టు తెలిపారు. మొగిలిచర్ల గ్రామ సభలో విద్యుత్తు శాఖ ఏఈ మాట్లాడుతున్న సమయంలో కొందరు రైతులు వ్యవసాయానికి లైన్ల ఏర్పాటుకు డీడీలు తీసి ఇచ్చినప్పటికీ ఇంత వరకు ఏర్పాటు చేయడం లేదని ఏఈ రాఘవేంద్రను ప్రశ్నించారు. ఎంపీడీవో మహాలక్ష్మి మాట్లాడుతూ.. అర్జీ ఇస్తే వెంటనే సమస్యను విద్యుత్తు శాఖ ఎస్ఈ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారిస్తామని చెప్పడంతో రైతులు శాంతించారు. కార్యక్రమంలో మొగిలిచర్ల, ఆర్.ఆర్.పాలెం సర్పంచులు శ్యామలా, తిరుపతయ్య, మండల ఉపాధ్యక్షుడు గోరంట్ల సింహాద్రి, ఉప తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచి రాఘవరెడ్డి, రవేంద్ర, మాలకొండయ్య, వైద్యుడు డాక్టర్ సునీల్ గవాస్కర్, ఎంఈవో కాంతారావు, ఏపీఎం మధు, ఏపీవో నాగరాజు, ఏఈ రవిచంద్ర, పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యంతో పాటు పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బడేవారిపాలెం, కాకుటూరు(వలేటివారిపాలెం): గ్రామాల్లో మౌలిక సమస్యల పరిష్కారానికి జన్మభూమి -మా ఊరు గ్రామ సభలు దోహదపడతాయని ఎమ్మెల్యే పోతుల రామారావు అన్నారు. మండలంలోని బడేవారిపాలెం, కాకుటూరు గ్రామాల్లో తహసీల్దార్ సుబ్బారావు, ఎంపీడీవో విజయశేఖర్‌ల అధ్యక్షతన మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. బడేవారిపాలెం గ్రామసభకు హాజరైన ఎమ్మెల్యే రామారావు మాట్లాడారు. నియోజకవర్గ నోడల్ అధికారి నాగభూషణశర్మ మాట్లాడుతూ. . ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఓడీఎఫ్‌కు కృషి చేస్తోందన్నారు. కార్యక్రమాల్లో ఎంపీపీ బండారు మాధవి, జన్మభూమి కమిటీ సభ్యుడు ఘట్టమనేని సుబ్బారావు, బండారు సోమరాజు, ఏడీ బ్రహ్మయ్య, డీఈ జయరావు, మాజీ ఎమ్మెల్యే ఆదెన్న, ఎంపీటీసీ సభ్యురాలు పెరుగు రాధ, సర్పంచి సాదం సుశీల, పలు శాఖల అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.



గుడ్లూరు: ముగ్గులను పరిశీలిస్తున్న అధికారులు



పలుకూరు: రుణ ఉపశమన పత్రాలను అందజేస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో



ఆత్మకూరు: భూ సమస్య గురించి అడుగుతున్న గ్రామస్థులు



బడేవారిపాలెం జన్మభూమి మాఊరు సభకు హాజరైన ప్రజలు



ఆర్.ఆర్.పాలెం: ఓ వైపు అధికారులు, ఎదుటి వరుసలో ప్రజలు, వివిధ శాఖల సిబ్బంది

ఉలవపాడు చేరిన పోలీసుల సైకిల్ ర్యాలీ

ఉలవపాడు: సైకిల్ ఉపయోగించడం వల్ల ఒనగూరే ప్రయోజనాలను తెలుపుతూ పోలీసులు చేపట్టిన ర్యాలీ మంగళవారం ఉలవపాడుకు చేరింది. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్యంగా ఉండటంతో పాటు కాలుష్యం సమస్యలు తగ్గుతాయని, పర్యావరణాన్ని కాపాడిన వాళ్లమవుతామని వివరించారు. ఉలవపాడులోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు ర్యాలీకి సంఘీభావం తెలిపారు.



పోలీసుల సైకిల్ ర్యాలీకి సంఘీభావం తెలుపుతున్న విద్యార్థులు

ఆరుద్ర నక్షత్ర ప్రత్యేక పూజలు

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: శివుని జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకుని స్కంధపురి సోమేశ్వరాలయంలో సోమవారం ఆరుద్ర నక్షత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయదాతలైన ఎం.వెంకటేశ్వర్లు, జయసుధలతో శివునికి రుద్రాభిషేకం, పార్వతీ దేవికి కుంకుమార్చన చేయించారు. అనంతరం నగరోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో ఎన్టీ.రామ్‌కుమార్, ఆలయ ఛైర్మన్ గోపాల్, కమిటీ సభ్యులు కె.మాధవ, మాలకొండయ్య, సుబ్బారావు, శ్రీను, ఇస్కాల మధు, భక్తులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

నేడు మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: కందుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని బుధవారం సాయంత్రం నిర్వహిస్తున్నట్టు యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎం. లెనినా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని మహిళా ఉపాధ్యాయులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

కందుకూరు

గ్యాస్ సమాచారం

కందుకూరు:స్థానిక లక్ష్మీవెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల రెండో తేదీ వరకు నమోదు చేసుకున్న పట్టణం, మండలంలోని వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

ఆటల పోటీల్లో మొగళ్లూరు బాలికల ప్రతిభ

మొగళ్లూరు(గుడ్లూరు), న్యూస్‌టుడే: ఇటీవల కందుకూరులో నిర్వహించిన కస్తూర్బా గాంధీ బాలికల డివిజన్ స్థాయి ఆటల పోటీల్లో మండలంలోని మొగళ్లూరు కేజీబీవీ బాలికలు ఉత్తమ ప్రతిభ కనబరిచారని ప్రత్యేకాధికారిణి సింధు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో బాలికలకు మంగళవారం అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బి.పావని కుమారి(ప్రథమ, 100మీ పరుగు), ఆర్.విష్ణు ప్రియ(ప్రథమ, 800మీ పరుగు), ఇ.ఈశ్వరమ్మ (ప్రథమ, లాంగ్‌జంప్), ఎ.పెంచల లహరి(జావెలిన్ త్రో, ప్రథమ), యు.శైలజ (1500 మీ పరుగు, ప్రథమ), డి.ఇందు (3000మీ పరుగు, ద్వితీయ), ఆర్.గంగాభవానీ (1500 మీ పరుగు తృతీయ) విజేతలుగా నిలిచారన్నారు. అలాగే పి.అశ్విని (హైజంప్, తృతీయ), ఎం.మల్లీశ్వరి (100 మీ పరుగు తృతీయ) సాధించారని చెప్పారు. అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ మొగళ్లూరు బాలికలు సాధించారన్నారు.



విజేతలైన బాలికలతో ప్రత్యేకాధికారిణి సింధు, ఉపాధ్యాయనులు

వీరిని సింధు, పీఈటీ చిట్టెమ్మ, ఉపాధ్యాయనులు అభినందించారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

కోటారెడ్డినగర్(కందుకూరు), న్యూస్‌టుడే: పట్టణంలో కవర్డ్ విద్యుత్తు తీగలు ఏర్పాటుచేస్తున్నందున బుధవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ మధుబాబు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఐపీడీఎస్ పథకంలో భాగంగా ప్రమాదానికి తావు లేని తీగలను ఏర్పాటుచేస్తున్నట్లు వివరించారు. ఇందులో భాగంగా కొటారెడ్డినగర్, ఆదిఆంధ్రకాలని, తూర్పుకమ్మపాలెం, మారెమ్మమిట్ట, తూర్పు వడ్డిపాలెంలలో ఉదయం గం.8 నుంచి సాయంత్రం గం.4 వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఒగూరు(కందుకూరు గ్రామీణం): మండలంలోని ఒగూరు విద్యుత్తు ఉపకేంద్రంలో మరమ్మతులు చేస్తున్నట్లు గ్రామీణ ఏఈ పి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు సబ్ స్టేషన్ పరిధిలోని పలుకూరు, గనిగుంట, ఒగూరు గ్రామాలకు ఉదయం గం.8.30ల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

కూరగాయల ధరలు

కందుకూరు: స్థానిక రైతుబజారులో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి...టమోటా రూ.12, కాకర రూ.12, వంకాయలు రూ.18, బెండకాయలు రూ.22, కాకరకాయలు రూ.16, పచ్చిమిర్చి రూ.18, బీరకాయలు రూ.36, బీన్స్ రూ.40, క్యారెట్ రూ.60, దొండకాయలు రూ.20, కాలీఫ్లవర్ రూ.32, క్యాబేజి రూ.45, ఉర్లగడ్డలు రూ.16, చామగడ్డలు రూ.34, దోసకాయలు రూ.15, మునగకాయలు రూ.70, సొరకాయ రూ.10, కీరదోసకాయ రూ.15, ఆకుకూర కట్ట రూ.05

తెరపై ఈనాడు

రాజ్...: 2 కంట్రీస్, యువరాజ్: సాఖి, కోటేశ్వర: ఒక్క క్షణం, ప్రశాంతి: ప్రాజెక్టు జడ్, రాఘవ మల్టీఫ్లెక్స్: 1. ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి), 2; హలో

ఈనాడు మీతోడు

మీ సమస్య ఏదైనా దాని పరిష్కారానికి మీకు 'ఈనాడు' తోడుగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా మీరు ఎదుర్కొంటున్న సమస్య, మీ పేరు, గ్రామం తెలుపుతూ మాకు ఫోన్ చేయడమే. సంబంధిత అధికారి దృష్టికి మీ ఇబ్బందిని తీసుకెళ్లి ఆయన సమాధానాన్ని పత్రికలో ప్రచురిస్తాం.

ఫోన్ చేయాల్సిన నంబర్లు:

కందుకూరు	:	70939 81624
కందుకూరు గ్రామీణం	:	99126 10809
గుడ్లూరు	:	80085 74112
లింగసముద్రం	:	80085 74109
వలేటివారిపాలెం	:	80089 02892
ఉలవపాడు	:	80085 74111



పాఠశాలలో దస్త్రాలను పరిశీలిస్తున్న ఎంఈవో కాంతారావు

పాఠశాల దస్త్రాల తనిఖీ

మొగిలిచర్ల(లింగసముద్రం), న్యూస్‌టుడే: మొగిలిచర్ల ప్రాథమిక పాఠశాలను ఎంఈవో టి.కాంతారావు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరుతెనున్నలను పరిశీలించారు. విద్యార్థుల నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయడంతో పాటు అర్థమైయ్యే రీతిలో బోధన ఉండేలా చూడాలన్నారు. అనంతరం దస్త్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు మంత్రి శిద్దా పర్యటన

సింగరాయకొండ: రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శిద్దా రాఘవరావు, కొండపి శాసనసభ్యుడు డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి బుధవారం ఉదయం 10.30 గంటలకు ఊళ్లపాలెం గ్రామంలో జరిగే జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి హాజరుకానున్నట్లు మండల తెదేపా ప్రధాన కార్యదర్శి సుదర్శి ప్రసాద్ తెలిపారు. కార్యకర్తలు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మాజీ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డికి అభిమానులు అందించిన పండ్లను ఆయన ప్రాంతీయ వైద్యశాలలోని రోగులకు మంగళవారం పంపిణీ చేయించారు. మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ తోకల కొండయ్య ఆధ్వర్యంలో రోగులకు వీటిని అందజేయించారు. కార్యక్రమంలో సూరం వేణుగోపాల్ రెడ్డి, కాపులూరి మురార్జీ, మాజీ కౌన్సిలర్ ఖాదర్‌బాషా,



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న తోకల కొండయ్య, వేణుగోపాల్‌రెడ్డి

జాజుల కోటేశ్వరరావు, మాల్యాద్రి, దారం కృష్ణ, పాశం కొండయ్య, దారం అజయ్ పాల్గొన్నారు.

ఆంగ్ల భాషపై అవగాహన సదస్సు

కందుకూరు: నిత్య జీవితంలో ఆంగ్లభాషపై పట్టుసాధించాలని ఆంగ్ల అధ్యాపకులు నీలం రామకృష్ణ అన్నారు. స్థానిక వివేక జూనియర్ కళాశాలలో కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్స్‌పై విద్యార్థులకు మంగళవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడారు. ఉన్నత చదువులు చదివినప్పటికీ ఆంగ్లంలో నేర్పరితనం అవసరం అన్నారు. కార్యక్రమంలో డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ మహేశ్వరరావు, వెంకటేశ్వర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

దళిత బహుజనులపై దాడులు తగవు

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పుణె పరిసర ప్రాంతాల్లో భీంకోరేగావ్ ర్యాలీపై ఆర్ఎస్ఎస్ దాడులను ఖండించాలని బీటీపీ నాయకుడు కె.మోహన్ రావు అన్నారు. స్థానిక అంబేడ్కర్ కూడలిలో దాడికి వ్యతిరేకంగా మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళిత బహుజనులు తమ విజయాలను కూడా చెప్పుకొనే పరిస్థితి లేకపోవడం దారుణమన్నారు. ఈ దాడిని జైభీమ్ సేన ఖండిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గేరా మనోహర్, జి.హరిప్రసాద్, డి.నాగేశ్వరరావు, పి.బాలయ్య కొండలరావు, మనోజ్, బీటీపీ నాయకులు వీరనారాయణ, కేశవులు, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న బీటీపీ నాయకులు

నేడు జన్మభూమి గ్రామసభలు

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని దొడ్డిచింతల, కూటాగుండ్ల గ్రామాల్లో బుధవారం జన్మభూమి - మాఊరు గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మల్లికార్జున రావు తెలిపారు. ఆయా పంచాయతీల ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కారం పొందాలన్నారు.

కనిగిరి

నేడు కనిగిరిలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని కనిగిరిలోని దాచూరి రామిరెడ్డి భవన్‌లో బుధవారం సాయంత్రం నిర్వహించనున్నట్టు యూటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.సురేష్, ఇర్ల కొండయ్య తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో యూటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయనులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.



చంద్రన్న సంక్రాంతి కానుకను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కదిరి బాబూరావు



సీఎస్‌పురం: మాట్లాడుతున్న ఎంపీపీ పెదఅల్లూరయ్య



జాబ్‌కార్డులను పంపిణీ చేస్తున్న కదిరి ప్రకాశరావు



హాజీపురం: ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

అందరి ఆనందమే తెదేపా ప్రభుత్వ లక్ష్యం...

▸ ప్రజల వద్దకే పాలనకు చంద్రబాబు పెద్దపీట ▸ 'జన్మభూమి- మా ఊరు'లో ఎమ్మెల్యే బాబూరావు



అయ్యన్నకోట: సంక్రాతి కానుకలు అందజేస్తున్న ఏఎంసీ ఛైర్మన్ దారపనేని

కనిగిరి, న్యూస్‌టుడే: ప్రజలందరూ ఆనందంగా ఉండటమే తెదేపా ప్రభుత్వ లక్ష్యమని, అందుకుగాను అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే కదిరి బాబూరావు పేర్కొన్నారు. మండలంలోని పునుగోడులో 'జన్మభూమి -మా ఊరు' గ్రామసభను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అర్జీల రూపేణా సమస్యలను తెలిపితే వాటిని సత్వరమే పరిష్కరించి న్యాయం చేస్తామన్నారు. పార్టీలకతీతంగా ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు. గడచిన మూడేళ్ల పాలనలో ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు వేయించానన్నారు. ప్రతిపక్ష నాయకులు చెప్పే అబద్ధపు మాటలను జనం నమ్మడం లేదన్నారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం నిర్వహించారు. అదేవిధంగా చంద్రన్న బీమా కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నంబుల వెంకటేశ్వర్లు, ఎంపీడీవో పి.కోదండ రామయ్య, తహసీల్దార్ కె.సత్యనారాయణ, ఆర్ఐ ధర్మతేజ, తెదేపా మండల అధ్యక్షుడు బేరి పుల్లారెడ్డి, నాయకులు ఆర్.శ్రీనివాసరెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, ఓబులరెడ్డి, కె.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చెన్నపునాయునిపల్లి: గర్భిణులకు సీమంతాలు చేస్తున్న దృశ్యం

చెన్నపునాయునిపల్లి(సి.ఎస్.పురం), న్యూస్‌టుడే: తెలుగుదేశం ప్రభుత్వం సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసి విజయవంతంగా అమలు చేస్తోందని ఎంపీపీ టి.పెదఅల్లూరయ్య, జడ్పీటీసీ సభ్యుడు ఎం.డేవిడ్, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి కదిరి ప్రకాశరావు తెలిపారు. మండలంలోని చెన్నపునాయునిపల్లి, చెర్లోపల్లి పంచాయతీల్లో జన్మభూమి- మా ఊరు గ్రామసభలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు వర్గాలకు రాయితీ రుణాలు, సంక్షేమ పథకాలు, మహిళల అభివృద్ధికి అన్నివిధాలా కృషిచేస్తున్నారన్నారు. సంక్షేమం- సంతృప్తి అనే అంశంపై ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రజలకు వినిపించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామస్థులు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. పలువురు అర్జీలను అందజేశారు. అనంతరం ఉపాధి కూలీలకు నూతన జాబ్‌కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చెర్లోపల్లి, చెన్నపునాయునిపల్లి సర్పంచులు పి.ఆదినారాయణ, డి.జానకీరాములు, గొర్రెల పెంపకందారుల సహకార సంఘం జిల్లా డైరెక్టర్ కె.వెంకటాద్రి, మండల ప్రత్యేకాధికారి సీహెచ్.చెంచురామయ్య, ఎంపీడీవో కె.శ్రీనివాసులు, ఉప తహసీల్దార్ పి.వెంకటేశ్వర్లు, ఎంఈవో జె.ప్రసాదరావు, ప్రభుత్వ వైద్యాధికారి మహబూబ్‌వలి, పశువైద్యాధికారి షేక్ మునీర్, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, విద్యుత్తు, గృహ నిర్మాణ, జల వనరుల శాఖల ఏఈఈలు జె.పవన్‌కుమార్, షేక్ మస్తాన్‌వలి, బి.రామకోటి, పి.రామనాథం, పి.రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

అయ్యన్నకోట(పామూరు), న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఏఎంసీ ఛైర్మన్ దారపనేని చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని అయ్యన్నకోట, అయ్యవారిపల్లి గ్రామాల్లో గ్రామసభను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దారపనేని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. తీవ్ర వర్షాభావంతో రైతులు, కూలీలు ఇబ్బందుల్లో ఉన్నారని వారిని కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా సమస్యలను పరిష్కరించుకునేందుకు సభలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలన్నారు. తాము సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలివ్వాలని అయ్యన్నకోటలో పలువురు అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆవుల నాగేశ్వరరావు, ఎంపీడీవో నాగభూషణరావు, డిప్యూటీ తహసీల్దార్ వాసుదేవరావు, ఏపీడీ భాస్కర్‌రావు, ఎంపీటీసీ సభ్యులు సవరం సులోచన, అయ్యన్నకోట ఉప సర్పంచి తుమ్మా ఆంజనేయరెడ్డి, దేవరపు మాల్యాద్రి, వేమూరి ప్రభాకర్ చౌదరి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి గ్రామసభలను ప్రభుత్వం నిర్వహిస్తోందని, ప్రజలు సభల్లో పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎంపీడీవో కేఎస్.మల్లికార్జునరావు కోరారు. మండలంలోని హాజీపురం, కిష్టంపల్లి గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన గ్రామసభల్లో అధికారులు పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. హాజీపురంలో 11మంది లబ్ధిదారులకు, కిష్టపల్లిలో ఇద్దరికి కొత్తగా రేషన్ కార్డులు మంజూరవగా పంపిణీ చేశారు. హాజీపురంలో మంచినీటి సమస్య, విద్యుత్తు స్తంభాల ఏర్పాటు వంటి అంశాలపై ప్రజలు ఫిర్యాదు చేశారు. కిష్టంపల్లి గ్రామసభ తహసీల్దార్ జి.సావిత్రీదేవి అధ్యక్షతన నిర్వహించగా.. గ్రామంలో ప్రాథమిక పాఠశాల పునరుద్ధరించాలని కోరారు. సభల్లో ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, ఉప తహసీల్దారు జగదీశ్వరరావు, వైద్యాధికారులు ప్రతాపరెడ్డి, ఆర్.రమేష్‌తో పాటు ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, జన్మభూమి కమిటీల సభ్యులు డి.రఘునాథకాశిరెడ్డి, గాయం తిరుపతిరెడ్డి, మురహరి నరసయ్య, ఎస్.తిరుపతిరెడ్డి, గాయం రామిరెడ్డి, గాయం సుబ్బయ్య, బ్రహ్మం గౌడ్, శ్యామల వెంకటేశ్వర్లు, కోఆప్షన్ సభ్యుడు మౌలాలితో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీసీపల్లి ఎంపీడీవో సురేష్‌బాబు

పీసీపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవలని ఎంపీడీవో డి.సురేష్‌బాబు పేర్కొన్నారు. మండలంలోని గుదేవారిపాలెం, చౌటగోగులపల్లి గ్రామాల్లో జన్మభూమి -మా ఊరు కార్యక్రమంలో భాగంగా గ్రామసభలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజల కోసం ఎన్నో ప్రభుత్వ పథకాలు చేపడుతోందని, వాటిని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులై ఉండి ఏవైనా ప్రభుత్వ పథకాలు అందకుంటే అర్జీల రూపేణా అధికారులకు తెలపాలన్నారు. ప్రతిఒక్కరికి ప్రభుత్వం పథకం అందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్దేశమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి వేణుగోపాల్, ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులు, ఎంఈవో ఎం.నరసింహారావు, వైద్యాధికారి డా.ఎ.సుజన తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న బీమా కార్డులను అందజేస్తున్న చినమస్తాన్, మనోహరరావు

కనిగిరి, న్యూస్‌టుడే: తెదేపా హయాంలోనే కనిగిరి నగర పంచాయతీ అభివృద్ధి చెందిందని ఛైర్మన్ షేక్ చినమస్తాన్ పేర్కొన్నారు. నగర పంచాయతీలోని మాచవరంలో 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చినమస్తాన్ మాట్లాడుతూ.. నగర పంచాయతీలోని 20వ వార్డుల్లో పార్టీలకు అతీతంగా సీసీరోడ్లు వేయించినట్టు చెప్పారు. సైడ్ కాల్వలు నిర్మించామన్నారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయించినట్టు చెప్పారు. ఎమ్మెల్యే కదిరి బాబూరావు ఆధ్వర్యంలో ఎన్నో నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తున్నట్టు వివరించారు. ఈ సందర్భంగా చంద్రన్న సంక్రాంతి కానుకలు, చంద్రన్న బీమా కార్డులను అందజేశారు. కార్యక్రమంలో కమిషనర్ కేవీ.పద్మావతి, వైస్ ఛైర్మన్ వీవీ.మనోహరరావు, వార్డు సభ్యులు వంటిపెంట దీప్తి, ఆర్.శ్రీనివాసరెడ్డి, షేక్ ఫయాజ్, తెదేపా నాయకులు నాగిరెడ్డి, బారా ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు ఆర్థిక సాయం అందజేత



చంద్రన్న సంక్రాంతి కానుక సరకులు అందుకుంటున్న లబ్ధిదారులు

చెర్లోపల్లి(సి.ఎస్.పురం), న్యూస్‌టుడే: మండలంలోని చెర్లోపల్లి గ్రామానికి చెందిన కుక్కల తిరుపతయ్య అదే గ్రామానికి చెందిన అయిదుగురు గర్భిణులకు ఒక్కొక్కరికి రూ.4 వేలు వంతున రూ.20 వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. చెర్లోపల్లిలో మంగళవారం నిర్వహించిన 'జన్మభూమి- మా ఊరు' గ్రామసభలో గర్భిణులకు నగదు అందించారు. అలాగే ఏకునాంపురంలో గర్భిణులకు సీమంతం నిర్వహించారు. ఆ గ్రామానికి చెందిన పబ్బా తిరుపతయ్య సహకారంతో ఆరుగురు గర్భిణులకు చీర, జాకెట్‌లను ఐసీడీఎస్ పర్యవేక్షకులు షేక్ షకీలాబేగం, అంగన్‌వాడీ కార్యకర్త పెద్దక్క అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ టి.పెదఅల్లూరయ్య, జడ్పీటీసీ సభ్యుడు ఎం.డేవిడ్, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి కదిరి ప్రకాశరావు, చెర్లోపల్లి సర్పంచి పి.ఆదినారాయణ, గొర్రెల పెంపకందారుల సహకార సంఘం జిల్లా డైరెక్టర్ కె.వెంకటాద్రి, ఎంపీడీవో కె.శ్రీనివాసులు, ఎంఈవో జె.ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

హాజీపురంలో...

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: చంద్రన్న సంక్రాంతి కానుక సరకులను మంగళవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. తహసీల్దార్ సావిత్రీదేవి, ఎంపీడీవో మల్లికార్జునరావులు వీటిని లబ్ధిదారులకు అందజేరు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, సర్పంచులు సుధాకరరెడ్డి, మాలకొండమ్మ, జన్మభూమి సభ్యులు డి.రఘునాథకాశిరెడ్డి, గాయం తిరుపతిరెడ్డి, రామిరెడ్డి, బ్రహ్మంగౌడ్, శామల వెంకటటేశ్వర్లు, మురహరి నరసయ్య, గాయం సుబ్బయ్య, వీరనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి

కూరగాయల ధరలు

టమాటా-10, మిర్చి-20, దొండ-24, బెండ-30, బంగాళదుంప-25, దోస-10, వంగ-25, క్యారెట్-40, గోరుచిక్కుడు-30, కాకర-60, చిక్కుళ్లు-60, చామదుంప-25



భూములు పంపిణీ చేయాలని ఆందోళన

● గుడిపాటిపల్లి సభలో గ్రామస్థులు


అధికారులతో గుడిపాటిపల్లి గ్రామస్థుల వాగ్వాదం

వెలిగండ్ల, న్యూస్‌టుడే: ఇందిరమ్మ భూ పంపిణీ కింద పన్నెండేళ్ల కింద పట్టాలు ఇచ్చారు.. భూములు చూపించలేదని గుడిపాటిపల్లి గ్రామస్థులు 'జన్మభూమి- మా ఊరు' గ్రామసభలో మంగళవారం ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని సార్లు అధికారుల చుట్టూ తిరిగినప్పటికీ కనికరించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2005లో 79 మందికి పట్టాలివ్వారని 34 మంది లబ్ధిదారులకు భూములు చూపించారు. మిగతా 35 మందికి భూములు చూపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరికి గుడిపాటిపల్లి రెవెన్యూ పరిధిలో కాకుండా జిల్లపాలెం, మునిపల్లి గ్రామాల్లో భూములు ఇచ్చిన ఆయా గ్రామాల రైతులు రానీయటం లేదని అధికారుల ముందు ఏకరువు పెట్టారు. ఈవోఆర్డీ రామ్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీతో గొడవ కొంతమేర సద్దుమణిగింది. పందువ నాగులవరంలో ఎంపీపీ ముక్కు జయరాంరెడ్డి గ్రామసభలో పాల్గొని ప్రజలకు సంక్షేమ పథకాల అమలు కావడం లేదని అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యజ్ఞేశ్వరరావు, మండల జన్మభూమి కమిటీ సభ్యులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, దొడ్డా సుబ్బారెడ్డి, సర్పంచులు అన్నపురెడ్డి హేమలత, తిరుపతిరెడ్డి, ముక్కు మహాలక్ష్మమ్మ, గోనా ప్రతాప్, వెన్నా రమణారెడ్డి, గ్రామ జన్మభూమి కమిటీ సభ్యులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించిన ప్రజలు

వెలిగండ్ల, న్యూస్‌టుడే: జన్మభూమి -మా ఊరు సందర్భంగా టీవీలో ప్రసారమయ్యే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని మండల వాసులు వీక్షించారు. 21 పంచాయతీల్లో నోడల్ అధికారులు మధ్యాహ్నం నుంచి పంచాయతీ కార్యాలయాల్లో టీవీలను ఏర్పాటు చేశారు. ప్రజలు ఆనందంగా జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని, ప్రజల సంక్షేమం కోసమే తెదేపా ప్రభుత్వం పని చేస్తుందని ముఖ్యమంత్రి ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు వీఆర్వోలు, గ్రామ జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఈనాడు మీతోడు

మీ సమస్య ఏదైనా దాని పరిష్కారానికి మీకు 'ఈనాడు' తోడుగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా మీరు ఎదుర్కొంటున్న సమస్య, మీ పేరు, గ్రామం తెలుపుతూ మాకు ఫోన్ చేయడమే. సంబంధిత అధికారి దృష్టికి మీ ఇబ్బందిని తీసుకెళ్లి ఆయన సమాధానాన్ని పత్రికలో ప్రచురిస్తాం.

కనిగిరి	: 80085 74114
హనుమంతునిపాడు	: 80085 74120
వెలిగండ్ల	: 80089 02891
పామూరు	: 95422 78304



సమస్య: మండలంలో సాగర్ నీరు విడుదల చేస్తున్న వేళల్లో పైపులైన్లకు ఏర్పాటు చేసిన గాలితొట్ల నుంచి నీరంతా వృథాగా పోతోంది. వీటికి మూతలు లేక పోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. నీటి వృథాను అరికట్టేలా చర్యలు తీసుకోగలరు.

– డి.మాలకొండయ్య, సీపీఎం నాయకుడు

సమాధానం: గాలితొట్లకు మూతలు ఏర్పాటు చేయాలని, నీరు వృథాగా పోకుండా చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు విన్నవిస్తాం.

– ఎస్.రాంప్రసాదు, పంచాయతీ కార్యదర్శి


బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కదిరి, మాజీ ఎమ్మెల్యే నరసింహారెడ్డి

బుక్కాపురం మాజీ సర్పంచి మృతి

బుక్కాపురం(పామూరు), న్యూస్‌టుడే: మండలంలోని బుక్కాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచి పిండిక ఓబయ్య(59) సోమవారం అర్ధరాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు, కుమారుడున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కదిరి బాబూరావు, మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వైకాపా నాయకుడు బుర్రా మధుసూదన్ యాదవ్, ఏఎంసీ ఛైర్మన్ దారపనేని చంద్రశేఖర్, ఎంపీపీ ఆవుల నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, తెదేపా మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు తదితరులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

భూ సమస్యలను పరిష్కరించాలి

ఆనికాళ్లపల్లి(సి.ఎస్.పురం), న్యూస్‌టుడే: రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను రెవెన్యూ అధికారులు వెంటనే పరిష్కరించాలని సీపీఎం ఆనికాళ్లపల్లి శాఖ కార్యదర్శి షేక్ ఖాజావలి కోరారు. ఆనికాళ్లపల్లి గ్రామంలో సీపీఎం శాఖ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో నిర్మించిన అంతర్గత సిమెంట్ రహదారులకు రెండు వైపులా మట్టిని తోలకపోవడంతో రహదారి దిగి ఎక్కేందుకు ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కనిగిరిలో ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించే సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో బాలగోవిందయ్య, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన వైకాపా నాయకుడు బుర్రా

కనిగిరి, న్యూస్‌టుడే: పాదయాత్రలో ఉన్న వైకాపా అధినేత వైఎస్ జగన్‌ను ఆ పార్టీ నియోజకవర్గ నాయకుడు బుర్రా మధుసూదన్ యాదవ్ చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గం చింతపల్లిలో మంగళవారం కలిశారు. నియోజకవర్గంలో పరిస్థితులను ఆయనకు వివరించినట్లు బుర్రా తెలిపారు.

తెరపై ఈనాడు

కనిగిరి: సుదర్శన్– హలో, శ్రీనివాస– ఎంసీఏ(మిడిల్ క్లాస్ అబ్బాయి), పామూరు: శేషమహల్: ఎంసీఏ(మిడిల్ క్లాస్ అబ్బాయి), కేవీ సినీమ్యాక్స్: 2 కంట్రీస్

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

తిమ్మారెడ్డిపల్లి(హనుమంతునిపాడు), న్యూస్‌టుడే: మండలంలోని తిమ్మారెడ్డిపల్లి విద్యుత్తు ఫీడర్ కింద లైన్ మరమ్మతుల దృష్ట్యా బుధవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్తు శాఖ ఏఈ దిన కర్‌బాబు తెలిపారు. ఈ ఫీడర్ కింద తిమ్మారెడ్డిపల్లి, నల్లగండ్ల, కుడుములకుంట, లింగంగుంట్ల, వేములపాడు, మహమ్మదాపురం, గాయంవారిపల్లి, హనుమంతునిపాడు, మల్లవరం, కొండారెడ్డిపల్లి, దాసరపల్లి, లింగారెడ్డిపల్లి, కోటతిప్పల, రసీదుపురం గ్రామాలున్నాయి. వీటికి ఆయా వేళల్లో విద్యుత్తు సరఫరా ఉండదన్నారు. ఈ విషయాన్ని రైతులు, ప్రజలు గుర్తించి సహకరించాలని కోరారు.

వృద్ధాశ్రమానికి 'అభాగ్యుడు'

ఈనాడు కథనానికి స్పందన


వృద్ధునితో రమణయ్య, సింగరాజు నరసింహారావు, రమేష్‌బాబు, సుధీర్

కనిగిరి, న్యూస్‌టుడే: అతను పట్టణానికి చెందిన ధూళిపాళ్ల శ్రీనివాసులు పంతులు. ఆయనకు నా అనేవారెవరూ లేకపోయారు. వయసు మీద పడటంతో రోగాలూ ఒంట్లోకి ప్రవేశించాయి. నడిచే ఓపికా లేదు. రోడ్డు మీదనే జోగాడుతూ దిన దిన గండంగా బతుకును నెట్టుకొస్తున్నారు. ఈ విషయమై 'అందరిలో అభాగ్యుడు' అనే శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనికి పలువురు సేవాతత్పరులు స్పందించారు. అనారోగ్యంతో రోడ్డు మీద ఉన్న శ్రీనివాసులు పంతులును స్థానిక కమ్యూనిటీ వైద్యశాలలో చేర్పించారు. వారం రోజుల పాటు ప్రభుత్వ వైద్యాధికారి డా.సంగు సుబ్బారెడ్డి పర్యవేక్షణలో చికిత్స చేయించారు. కోలుకున్న అతన్ని కనిగిరి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తాళ్లూరి రమణయ్య, సింగరాజు నరసింహారావు, ఉషారాణి దంపతులు, గుడ్‌హెల్ప్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి, పారా లీగల్ సభ్యుడు రమేష్‌బాబు, గుడ్‌హెల్ప్ సచ్ఛంద సంస్థ ప్రతినిధి డి.సుధీర్‌బాబులు గార్లపేట రోడ్డులోని వృద్ధాశ్రమంలో మంగళవారం చేర్చారు. అతని ఖర్చులు భరించేందుకు ముందుకొచ్చారు. ఆశ్రమ నిర్వాహకుడు రంగనాయకులు మాట్లాడుతూ.. భోజనం వరకు తాను ఉచితంగా అందిస్తానని తెలిపారు.

భక్తిశ్రద్ధలతో శివపార్వతుల ఉత్తర ద్వార దర్శనం


శివపార్వతులకు మొక్కుతున్న భక్తులు

కనిగిరి, న్యూస్‌టుడే: కనిగిరి పట్టణంలో శివపార్వతుల ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమాన్ని మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముక్కోటి తర్వాత వచ్చే అంత్యంత పవిత్రమైన రోజు కావడంతో ప్రజలు శివాలయం, విజయ మార్తాండేశ్వర దేవస్థానం, గణపతి దేవాలయం తదితర ప్రాంతాల్లో శివపార్వతుల దర్శనం కోసం తరలివచ్చారు. గణపతి దేవాలయం వద్ద దేవస్థానం అధ్యక్షుడు తాళ్లూరి రమణయ్య, సభ్యులు వలేటి చిన్నా, పేరూరి వెంకటేశ్వర్లు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఆటల పోటీల్లో కస్తూర్బా విద్యార్థుల ప్రతిభ

పామూరు, న్యూస్‌టుడే: కందుకూరులోని టీఆర్ఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో ఇటీవల నిర్వహించిన డివిజన్ స్థాయి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ ఆటల పోటీల్లో పామూరు కస్తూర్బా గాంధీ విద్యార్థులు ప్రతిభ చూపారు. 200, 1500, 3000 మీటర్ల పరుగు పందెంలో, షటిల్ డబుల్స్‌లో ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ మేరకు ఆ పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో విద్యార్థినులను ప్రత్యేక అధికారిణి శిరీష, ఉపాధ్యాయులు అభినందించారు.


విద్యార్థినులతో ప్రత్యేక అధికారి శిరీష, ఉపాధ్యాయులు


వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కదిరి బాబూరావు


నల్లమడుగుల పాఠశాలలో నూతన సంవత్సర వేడుకల్లో విద్యార్థినులు

సందడిగా నూతన సంవత్సరం వేడుకలు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలోని కదిరి బాబూరావు వ్యవసాయ బీఎస్సీ, ఉద్యాన బీఎస్సీ కళాశాలల్లో సోమవారం రాత్రి ఆయా కళాశాలల విద్యార్థులు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే ఎమ్మెల్యే కదిరి బాబూరావు పాల్గొని కేక్ కోసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు కేరింతలతో ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకున్నారు. మండలంలోని నల్లమడుగుల ఉన్నత పాఠశాల, సి.ఎస్.పురం ప్రధాన మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల, తదితర పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు మంగళవారం కేకులు కోసి నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకున్నారు.

కొండపి



మర్రిపూడి: చంద్రన్న బీమా పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే స్వామి



పొన్నలూరు: రేషన్‌కార్డు ఇస్తున్న ఎంపీపీ, తదితరులు



సింగరాయకొండ: టెలివిజన్ ద్వారా ముఖ్యమంత్రి సందేశాన్ని వింటున్న సర్పంచి నాగమణి తదితరులు



కొండపి: విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, సర్పంచి, అధికారులు

సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యం

◗ జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్యే స్వామి ◗ ఊరూరా ప్రారంభమైన గ్రామ సభలు

మర్రిపూడి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెంది సంతోషకరమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మారాలనేదే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం మండలంలోని గుండ్లసముద్రం, కెల్లంపల్లి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. గుండ్లసముద్రంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేదరికం లేని సమాజం చూడాలనే ధ్యేయంతో ప్రతి కుటుంబ తలసరి ఆదాయం రూ.పది వేలు అందించేలనే మార్గాలను ఏర్పాటుచేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్‌కార్డు, పింఛన్, గ్యాస్, మరుగుదొడ్డి వంటి సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 19,000 రేషన్‌కార్డులు, రూ.26 కోట్లతో శ్మశానాల అభివృద్ధి 150 కిలోమీటర్ల సీసీరోడ్లు నిర్మాణాలు పూర్తి చేశామన్నారు. మరో 75 కిలోమీటర్ల సీసీ రోడ్లు పనులు జరుగుతున్నాయని, మార్చి నాటిని నూరుశాతం సీసీరోడ్లు వేయించిన ఘనత తెదేపా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా కూచిపూడికి చెందిన పడిదపు శ్రావణికి చంద్రన్నబీమా పత్రాన్ని అందించారు. చంద్రన్న కానుకలు, రేషన్‌కార్డులు, ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. అనంతరం డంపింగ్ యార్డు శంకుస్థాపన, ఎస్సీకాలనీలో నిర్మించిన నూతన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించారు. గ్రామసభకు ఐసీడీఎస్, వైద్యాధికారి, విద్యాశాఖాధికారి పలుశాఖల అధికారులు హాజరు కాకపోవటంతో ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఉమాదేవి, జడ్పీటీసీసభ్యులు నరసింహారావు, సహకారసంఘం అధ్యక్షులు శ్రీనువాసులు, సర్పంచి శ్రీరాములు, ఎంపీటీసీ సభ్యురాలు మాధవి, ఈవోఆర్డీ రాజశేఖర్, పీఆర్ డీఈ వెంకటరామయ్య, నరసారెడ్డి, హనుమారెడ్డి, వీరనారాయణ, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పొన్నలూరులో...

కోటపాడు, మేకపాడు, చెన్నిపాడు(పొన్నలూరు), న్యూస్‌టుడే: పేదల సంక్షేమం, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి తెదేపా ప్రధాన ఎజెండా అని ఎంపీపీ మండవ వీరకుమారి అన్నారు. మండలంలోని కోటపాడు, మేకపాడు, చెన్నిపాడు గ్రామాల్లో మంగళవారం జరిగిన అయిదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొని లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి సరకులు, చిన్నారులకు బాలామృతం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, మండల నాయకులు మండవ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొత్తం 41 అర్జీలు అందినట్లు ఎంపీడీవో పద్మజ తెలిపారు.

సింగరాయకొండలో...

సింగరాయకొండ, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 5వ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమం మంగళవారం అన్ని పంచాయతీల్లో ప్రారంభమయ్యాయి. సింగరాయకొండ పంచాయతీ కార్యాలయంలో సర్పంచి కుంభా నాగమణి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సందేశాన్ని టెలివిజన్ ద్వారా ఆలకించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి కార్యదర్శి వి.బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాకలలో...

పాకల(సింగరాయకొండ గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు నిరుపేదలందరికీ చేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపీడీవో జమీవుల్లా అన్నారు. జన్మభూమి-మా ఊరు అయిదో విడత కార్యక్రమం మండలంలోని పాకల గ్రామంలో మంగళవారం ప్రారంభించారు. ప్రభుత్వ వైద్యుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో బి.శివన్నారాయణ, ఏఎస్‌వో సుబ్రహ్మణ్యం, విద్యుత్తు శాఖ ఏఈ ఆళ్ల రాఘవరెడ్డి, సర్పంచి తిరుపతమ్మ, జేఈలు కె.శ్రీహరి, విజయలక్ష్మి, నవ కిషోర్, ఏఈ నాగరాజు, ఏవో శేషారెడ్డి, ఏపీఎం భాగ్యలక్ష్మి, ఏపీవో ప్రదీప్ పాల్గొన్నారు.

కొండపిలో...

కె.ఉప్పలపాడు, చినవెంకన్నపాలెం(కొండపి), న్యూస్‌టుడే: సంక్షేమ పథకాలతో ప్రజలను ప్రభుత్వం ముందుకు తీసుకెళుతోందని ఎంపీపీ డి.రత్తమ్మ అన్నారు. మంగళవారం కె.ఉప్పలపాడు, చినవెంకన్నపాలెం గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ సమస్యలపై 74, చినవెంకన్నపాలెంలో 30 అర్జీలు అందాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎ.ప్రభాకర్, ఎంఈవో కె.సురేఖ, డీ.టీ శర్మ, ఇతర శాఖల అధికారులు, సర్పంచులు వి.కోటేశ్వరమ్మ, పి.ఉషారాణి నాయకులు రామ్మూర్తినాయుడు తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరులో...

ఆలకూరపాడు, అనంతవరం(టంగుటూరు), న్యూస్‌టుడే: ఆలకూరపాడు గ్రామ రెవెన్యూలో నెలకొన్న భూముల ఆన్‌లైన్ సమస్యను వెంటనే పరిష్కరించాలని గ్రామ రైతులు జన్మభూమి గ్రామసభలో కోరారు. మండలంలోని ఆలకూరపాడు, అనంతరం గ్రామాల్లో మంగళవారం జన్మభూమి మా ఊరు గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆలకూరపాడు భూముల ఆన్‌లైన్ సమస్యను ఇప్పటికే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు కోటేశ్వరమ్మ, ఎంపీడీవో హనుమంతరావు, తహసీల్దార్ రాజ్యలక్ష్మి, జన్మభూమి కమిటీ సభ్యులు బెజవాడ వెంకటేశ్వర్లు, కామని విజయకుమార్, సర్పంచులు వెంకటేశ్వర్లు, సుందరరావు, ఎంపీటీసీ సభ్యులు వేణు, అనంతలక్ష్మి, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

జరుగుమల్లిలో...

కె.బిట్రగుంట, నందనవనం(జరుగుమల్లి), న్యూస్‌టుడే: తెదేపాతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ పోటు పద్మావతి అన్నారు. మండలంలోని కె.బిట్రగుంట, నందనవనం గ్రామాల్లో మంగళవారం 5వ విడత జన్మభూమి మా ఊరు గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం ఏర్పడ్డాక గత పదేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పరిష్కారానికి నోచుకోని సమస్యలను కూడా పరిష్కరించామన్నారు. అనంతరం రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు గాలి పద్మావతి, ఎంపీడీవో విజయలక్ష్మి, తహసీల్దార్ సువర్ణరావు, జన్మభూమి కమిటీ సభ్యులు పోకూరి రవీంద్ర, పోటు మురళి తదితరులు పాల్గొన్నారు.



టంగుటూరు: రేషన్‌కార్డు పంపిణీ చేస్తున్న ఎంపీపీ చంద్రశేఖర్



జరుగుమల్లి: మాట్లాడుతున్న ఎంపీపీ పద్మావతి

గ్యాస్ సమాచారం

కొండపి: సాయిరాం హెచ్.పి గ్యాస్ ఏజెన్సీ ద్వారా బుధవారం కొండపి, పెరిదేపి మిట్టపాలెం, గోగినేనివారిపాలెం, ముప్పవరం, చోడవరం, వెన్నూరు, చినవెంకన్నపాలెం, దేవిరెడ్డిపాలెం, కె.ఉప్పలపాడు, తుమాడు గ్రామాల్లో సిలిండర్లు సరఫరా చేస్తారు.

టంగుటూరు: నిర్మలా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ బుధవారం ఎం.నిడమలూరు, పొందూరు, కొణిజేడు, మర్లపాడు, జమ్ములపాలెం, కాకుటూరివారిపాలెం, జయవరం, సాధువారిపాలెం, పాలేటిపాడు, తూమాడు, కె.ఉప్పలపాడు గ్రామాల్లో సిలిండర్లు పంపిణీ చేస్తారు.

మర్రిపూడి: నివేదిత ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ వారు బుధవారం మండలంలోని వల్లాయిపాలెం, శివరాయునిపేట, వడ్డిపాలెం, కాకర్ల, శివరాయునిపేట గ్రామాల్లో సిలిండర్లు పంపిణీ చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

పొన్నలూరు: కందుకూరు లక్ష్మీవెంకటేశ్వర ఇండేన్ గ్యాస్ కంపెనీ వారు బుధవారం చెరుకూరు, పెరికపాలెం, పైరెడ్డిపాలెం, నాగిరెడ్డిపాలెం, పొన్నలూరు గ్రామాల్లో సిలెండర్లు సరఫరా చేస్తారు.

సింగరాయకొండ: సింగరాయకొండ శివసాయి హెచ్.పి.గ్యాస్ వారు బుధవారం మండంలోని కనమళ్ల, శానంపూడి, గవదగట్లవారిపాలెం, బాలయోగినగర్, అంబేద్కర్‌నగర్, చంద్రబాబునాయుడు కాలనీ, టంగుటూరు మండలంలోని కొణిజేడు, పొందూరు తదితర గ్రామాల్లోని వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

కొండపి, న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగ సందర్భంగా కొండపిలో ఓ ప్రైవేటు కంపెనీ ప్రతినిధులు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పట్టణంలోని కామేపల్లి రోడ్డులోని రామాలయం పక్క వీధిలో ఈ పోటీలు జరిగాయి. కార్యక్రమంలో కార్పొరేషన్ బ్యాంకు మేనేజర్ గడ్డం వెంకట్రావు, కంపెనీ ప్రతినిధులు సాల్మన్‌రాజు విజేతలకు బహుమతులు అందించారు.



పోటీల్లో వేసిన ముగ్గులు



అన్నంతో అలంకరించిన అగస్త్యేశ్వరస్వామి

భక్తిశ్రద్ధలతో శివునికి అన్నాభిషేకం

కె.ఉప్పలపాడు(కొండపి), న్యూస్‌టుడే: మండలంలోని కె.ఉప్పలపాడు అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం స్వామివారికి అర్చకులు రాఘవ శర్మ ఆధ్వర్యంలో అన్నాభిషేకం నిర్వహించారు. మంగళవారం శివుడి జన్మనక్షత్రమైన ఆరుద్ర కావడంతో ఈ కార్యక్రమం నిర్వహించిన్నట్లు ఆయన తెలిపారు. స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

5న సీపీఐ మండల మహాసభ

పొన్నలూరు, న్యూస్‌టుడే: సీపీఐ పార్టీ మండల శాఖ 4వ మహా సభ ఈ నెల 5న స్థానిక పార్టీ కార్యాలయంలో జరుగుతుందని నియోజకవర్గ పార్టీ కార్యదర్శి ఎన్.గురవయ్య తెలిపారు. సభలకు రాష్ట్ర నాయకులు రావుల వెంకయ్య, జిల్లా కార్యదర్శి కె.అరుణ ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. కార్యకర్తలు, అభిమానులు పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు.

ఘర్షణపై కేసు నమోదు

గుర్రపడియ(కొండపి), న్యూస్‌టుడే: మండలంలోని గుర్రపడియలో కె.కోటేశ్వరమ్మ, ఆమె భర్త హనుమంతరావుపై వారి బంధువైన పి.నాగరాజు తదితరులు దాడి చేసినట్లు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై సుబ్బయ్య తెలిపారు.

ఈనాడు మీతోడు

మీ సమస్య ఏదైనా దాని పరిష్కారానికి మీకు 'ఈనాడు' తోడుగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా మీరు ఎదుర్కొంటున్న సమస్య, మీ పేరు, గ్రామం తెలుపుతూ మాకు ఫోన్ చేయడమే. సంబంధిత అధికారి దృష్టికి మీ ఇబ్బందిని తీసుకెళ్లి ఆయన సమాధానాన్ని పత్రికలో ప్రచురిస్తాం.

ఫోన్ చేయాల్సిన నెంబర్లు

కొండపి	80086 27772
జరుగుమల్లి	80085 64422
సింగరాయకొండ గ్రామీణం	80085 52686
టంగుటూరు	80085 64422
సింగరాయకొండ	79950 67038
పొన్నలూరు	80085 74083
మర్రిపూడి	80085 64433

వల్లూరు(టంగుటూరు), న్యూస్‌టుడే:

◗ సమస్య: మండలంలోని వల్లూరు గ్రామ ఎస్సీకాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో ఇక్కట్లు పడుతున్నాం. – కోటేశ్వరరావు, వల్లూరు

◗ సమాధానం: మూడు రోజుల్లో దీపాలు వేయిస్తాం.
– హనుమంతరావు, ఎంపీడీవో

కొండపి

నేడు మంత్రి శిద్దా పర్యటన

సింగరాయకొండ: రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శిద్దా రాఘవరావు, కొండపి శాసనసభ్యుడు డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి బుధవారం ఉదయం 10.30 గంటలకు ఊళ్లపాలెం గ్రామంలో జరిగే జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి హాజరుకానున్నట్లు మండల తెదేపా ప్రధాన కార్యదర్శి సుదర్శి ప్రసాద్ తెలిపారు. కార్యకర్తలు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

తెరపై ఈనాడు

సింగరాయకొండ: ప్రశాంతి: ఎంసీఏ, శాంతి: ఒక్క క్షణం, **ఒంగోలు:** రత్నమహల్– ఒక్క క్షణం, జుమంజి, **గోరంట్ల కాంప్లెక్స్-** ఒక్క క్షణం, మళ్లీ రావా, ప్రాజెక్ట్ జడ్, టైగర్ జిందా హై, జుమంజి, **గోపి-** ఎంసీఏ, **సరోజ్‌మయూరి-** 2 కంట్రీస్, **తులసీరామ్-** ప్రాజెక్ట్ జడ్, **సత్యం-** హలో, **జయరామ్-** గరుడవేగ



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.వెంకట్రావు

'నీటిని సాధించాలంటే పోరాడాలి'

కొండపి, న్యూస్‌టుడే: ముసి ఏటికి నీటిని సాధించుకునేందుకు రైతులు ఐక్యంగా పోరాడాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు అన్నారు. మంగళవారం కొండపిలోని గుడిపల్లి చందు కల్యాణ మండపంలో నిర్వహించిన ముసి పరివాహక రైతుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తాగు, సాగు నీటి అవసరాల కోసం గతంలోనే నీటిని విడుదల చేయాలని సమస్యను నీటి పారుదల శాఖ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు విన్నవించామన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు ముప్పరాజు కోటయ్య, సాగర్ నీటి సాధన కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు. నాయకులు ఆర్.వెంకట్రావు, సర్పంచులు జీ.సుబ్రమణ్యం, సి.హెచ్.వెంకటేశ్వర్లు పి.వెంకట్రావు, కామని సత్యం కె.జీ.మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ సవారీ ఆరోగ్యకరం



పుష్పగుచ్ఛం అందిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కాశిం సాహెబ్

సింగరాయకొండ, న్యూస్‌టుడే: సైకిల్ సవారీ ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళం విజయవాడ బెటాలియన్ కమాండెంట్ డా.కె.నరసింహారావు తెలిపారు. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు చేపటుతున్న రిలే సైకిల్ ప్రదర్శన మంగళవారం ఉదయం సింగరాయకొండకు చేరుకుంది. తొలుత మూలగుంటపాడు సమీపంలోని బీఈడీ కళాశాల విద్యార్థులు వారికి స్వాగతం పలికి వారితో పాటూ పోలీసు స్టేషన్ వరకు పరుగు తీశారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ కాశిం సాహెబ్ బెటాలియన్ కమాండెంట్‌కు పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం బృందం ఉలవపాడుకు బయలుదేరి వెళ్లింది. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయుడు ఎన్.టి.ప్రసాద్, సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

వేమవరం దాహార్తి తీరుస్తా - ఎమ్మెల్యే స్వామి హామీ

వేమవరం(మర్రిపూడి), న్యూస్‌టుడే: వేమవరం గ్రామస్థులకు వారం రోజుల్లో దాహార్తి తీరుస్తానని కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి హామీ ఇచ్చారు. వేమవరంలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా తాగునీటికి గ్రామస్థులు ఇబ్బంది పడుతున్నారని గ్రామంలో నిర్మించిన రెండు ట్యాంకులు అలంకారప్రాయంగా మారాయని జనవరి 1న ఈనాడు మినీలో 'దృష్టి పెడితే దేదీప్యమానమే' శీర్షికన ఇచ్చిన కథనానికి ఆయన స్పందించారు. మంగళవారం గుండ్లసముద్రంలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో పాల్గొన్న అనంతరం ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వరరావుతో చర్చించి గ్రామంలో అయిదో తేదీన నిర్వహించనున్న జన్మభూమి గ్రామసభ నాటికి తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మార్కాపురం

యువతకు పోటీలు

మార్కాపురం పట్టణం: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని సీనియర్, జూనియర్ విభాగాల్లో 8న యువతకు పోటీలు నిర్వహించనున్నట్లు శ్రీసాధన డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ తెలిపారు. సీనియర్లకు సాధనలో, జూనియర్లకు మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో పోటీలు జరుగుతాయన్నారు. వివరాలకు 92464 68076, 89781 81909 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

4న వ్యాసరచన పోటీలు

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని కంభంకు చెందిన జీఆర్‌ఆర్, టీపీఆర్ డిగ్రీ కళాశాల, ఆర్‌జీఎం ఐటీఐ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు వ్యాపరచన పోటీలు నిర్వహించనున్నట్లు కృష్ణరంగారెడ్డి తెలిపారు. వివరాలకు 99855 12759, 94905 04482 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఘనంగా ప్రారంభమైన 'జన్మభూమి- మా ఊరు'

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో మంగళవారం 'జన్మభూమి- మా ఊరు' 5వ విడత గ్రామ సభలు ప్రారంభమయ్యాయి. మార్కాపురం మండలంలోని ఇడుపూరు, పట్టణంలోని 2, 3 వార్డుల్లో జరిగిన గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. కొత్తగా మంజూరైన పింఛన్లు, రేషన్‌కార్డులను అర్హులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూలేని విధంగా అర్హులైన వారందరికి ప్రభుత్వ ఫలాలు దక్కుతున్నాయన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు చేరుతున్నాయని తెలిపారు. గతంలో రూ.200గా పింఛను మొత్తాన్ని రూ. వెయ్యికి పెంచి వృద్ధులకు... ముఖ్యమంత్రి చంద్రబాబు అండగా నిలుస్తున్నారన్నారు. రైతులకు, డ్వాక్రా మహిళలకు రుణాలు మాఫీ చేసి వారి ముఖాల్లో ఆనందం వెల్లివెరిసేలా చేశారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నా ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలను సమర్థంగా అందిస్తున్నారన్నారు. ప్రపంచం గర్వించేలా రాజధాని నిర్మాణం చేస్తున్నారన్నారు. దేశవిదేశాలు తిరిగి ప్రపంచస్థాయి బహుళజాతి సంస్థలను రాష్ట్రానికి వచ్చేలా చేసి యువతకు ఉపాధి మార్గాలు పెంచుతున్నారన్నారు. సాగునీటి ప్రాజెక్టులను కూడా ప్రాధాన్యతాక్రమంలో పూర్తి చేస్తున్నారన్నారు. పట్టణంలో జరిగిన ఒకటో వార్డు గ్రామసభల్లో మార్కాపురం మున్సిపల్ ఛైర్‌పర్సన్ వక్కలగడ్డ రాధిక, కౌన్సిలర్ మల్లికార్జున్, కమిషనర్ షేక్ ఫజులుల్లా, డీఈ షేక్ సుభాని; ఇడుపూరు, బోడపాడు గ్రామసభల్లో తహసీల్దారు పి. ఉమారాణి, ఎంపీడీవో బీవీఎన్ సాయి కుమార్, జెడ్పీటీసీ సభ్యుడు జేవీ రంగారెడ్డి, సర్పంచి జవ్వాజి రామాంజులరెడ్డి, బోడపాడు తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షులు పోతిరెడ్డి నాగిరెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



వేలూరు గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీవో రత్నజ్యోతి

అభివృద్ధి లక్ష్యాలను సాధించుకోవాలి

వేలూరు (పొదిలి గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా గ్రామాల్లో అభివృద్ధి లక్ష్యాలను సాధించుకోవాలని ఎంపీడీవో రత్నజ్యోతి పేర్కొన్నారు. వేలూరులో ఆమె అధ్యక్షతన జన్మభూమి-మా ఊరు గ్రామ సభ నిర్వహించారు. అధికారులంతా గ్రామాలకే వస్తున్నందున... స్థానికులు తమ సమస్యలను నేరుగా వారి దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలన్నారు. జడ్పీటీసీ సభ్యుడు సాయిరాజేశ్వరరావు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. జన్మభూమి కమిటీ మండల అధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ అర్హులందరికీ పింఛను, రేషన్‌కార్డులు తప్పనిసరిగా వస్తాయన్నారు. గ్రామసభలో పింఛను కోసం 23, గృహాలకు 58, రేషన్ కార్డులకు 72, మరుగుదొడ్డి నిర్మాణానికి 1, నివేశన స్థలం కోరుతూ మరొకరు అర్జీలు అందజేసినట్లు కార్యదర్శి సుకాంతి తెలిపారు. ఉప్పలపాడు, వేలూరు గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కోవెలకుంట్ల నరసింహారావు, మండల తెదేపా బాధ్యులు కాటూరి వెంకటనారాయబాబు, గృహ నిర్మాణశాఖ డీఈ లక్ష్మీనారాయణ, వైద్యాధికారి షాహిద, ప్రాదేశిక సభ్యులు రాయి శ్రీను, మండల స్థాయి అధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ప్రాదేశిక సభ్యుడికే కార్డు లేదు!



సమస్య తెలియజేస్తున్న ప్రాదేశిక సభ్యుడు శ్రీను

తనకు రేషన్ కార్డు మంజూరు చేయాలని గత మూడేళ్లుగా అధికారులకు విన్నవించుకుంటున్నా ఇప్పటికీ కార్డు ఇవ్వలేదని... మామూలు జనం పరిస్థితి ఏంటని వేలూరు ప్రాదేశిక సభ్యుడు రాయి శ్రీనివాసరావు అధికారులను ప్రశ్నించారు. ఈ విషయమై రెవెన్యూ సిబ్బందిని అడిగేందుకు ఎంపీడీవో ప్రయత్నించినా వారు అక్కడ లేకపోవడంతో ఫలితం లేకపోయింది. దీంతో అసహనానికి గురైన శ్రీనివాసరావు సభ నుంచి వెళ్లిపోయారు.



ఇడుపూరులో రేషన్‌కార్డు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



మార్కాపురం పట్టణం ఒకటో వార్డులో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాధిక, అధికారులు



జాబ్ కార్డులు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో హనుమంతరావు

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

కొనకనమిట్ల, న్యూస్‌టుడే: కొనకనమిట్ల మండలం గనివినిపాడు, వాగుమడుగు గ్రామాల్లో జన్మభూమి - మా ఊరు గ్రామ సభలు నిర్వహించారు. ఎంపీడీవో హనుమంతరావు... ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేశారు. కొత్తగా రేషన్‌కార్డు, పింఛను, గృహాలు మంజూరైన లబ్ధిదారుల వివరాలను చదివి వినిపించారు. గనివినిపాడులో అందరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. పాఠశాలకు వెళ్లే రహదారి ముళ్లచెట్లతో నిండిపోవడంతో పాటు కొందరు బహిర్భూమిగా వినియోగిస్తుండడంతో... విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పలువురు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎంపీడీవో రహదారిలో ముళ్లచెట్లను తొలగించేందుకు సొంతంగా రూ.10 వేలు ఇస్తున్నట్లు చెప్పారు. ఎంపీపీ రాంనారాయణరెడ్డి స్పందిస్తూ మండల పరిషత్ నిధులు రూ.50 వేలు ఇస్తామని... అభివృద్ధి పనులు చేపట్టాలని పేర్కొన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. గృహ నిర్మాణ శాఖ ఏఈ శ్రీనివాసులు మాట్లాడుతూ గృహలబ్ధిదారులు పది రోజుల్లో పనులు ప్రారంభిచాలని... లేకపోతే వారి పేర్లు తొలగించి కొత్త వారికి అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఎంఈవో డాంగే షరీఫ్, డా.బాలయ్య, ఉపాధి హామీ నుంచి రవికుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీకాంత్, వెలుగు సీసీఈ కృష్ణారెడ్డి, సర్పంచులు రమణాదేవి, వెంకటేశ్వర్లు, జన్మభూమి కమిటీ సభ్యులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

నాగెళ్లముడుపులో గందరగోళం

నాగెళ్లముడుపు (తర్లుపాడు), న్యూస్‌టుడే: నాగెళ్లముడుపు, తాడివారిపల్లె గ్రామాల్లో 'జన్మభూమి-మా ఊరు' గ్రామ సభలు నిర్వహించారు. నాగెళ్లముడుపులో ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందడంలేదంటూ కొందరు స్థానికులు ఆందోళన చేపట్టారు. అర్హత ఉన్నా పింఛన్లు, గృహాలు, రేషన్‌కార్డులు మంజూరు కాకపోవడంపై... ముఖ్యఅతిథిగా హాజరైన కందుల నారాయణరెడ్డిని ప్రశ్నించారు. జన్మభూమి కమిటీల కారణంగా అర్హులకు అన్యాయం జరుగుతోందని వైకాపా కార్యకర్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ నిజమైన అర్హులుంటే గ్రామసభలో దరఖాస్తు చేసుకోవాలని... వెంటనే వారికి సంక్షేమఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మధ్యాహ్నం... తాడివారిపల్లెలో గ్రామసభ నిర్వహించారు. ఎంపీడీవో శ్రీకృష్ణ, డీటీ అంజిరెడ్డి, ఈవోఆర్డీ వీరభద్రాచారి, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



జన్మభూమి సభలో పాల్గొన్న గ్రామస్థులు

వేడుకగా పార్వతీపరమేశ్వరుల గ్రామోత్సవం

పొదిలి, న్యూస్‌టుడే: ఆరుద్రోత్సవం సందర్భంగా పొదిలిలోని పార్వతీసమేత నిర్మమహేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక అభిషేకాలు, స్వామివారి తూర్పుద్వార దర్శనం నిర్వహించారు. ముందుగా ఉభయదాతలు కలువా శేఖర్ దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారు తూర్పుద్వారం వద్ద భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం పట్టణంలో గ్రామోత్సవం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, డైరెక్టర్లు, దేవాదాయశాఖ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న పార్వతీపరమేశ్వరులు

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

తుమ్మలచెరువు (తర్లుపాడు), న్యూస్‌టుడే: తుమ్మలచెరువు విద్యుత్తు ఉప కేంద్రంలో మరమ్మతు పనులు చేపడుతున్నందున ఆ పరిధిలోని గ్రామాలకు బుధవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరా నిలిపేస్తున్నట్లు ఏఈ అనిల్ నాయక్ తెలిపారు. తరువాత యథావిధిగా సరఫరా పునరుద్ధరిస్తామని చెప్పారు.

రేపు పొదిలి పట్టణంలో...

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి 33/11 కేవీ విద్యుత్తు ఉప కేంద్రం నిర్వహణ పనుల కారణంగా గురువారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఆ పరిధిలో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ప్రసాద్ తెలిపారు. కొత్తూరు, పాతూరులోని ప్రాంతాలకు సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నాఉ. వినియోగదారులు ఈ విషయం గమనించాలన్నారు.

విజేతలకు అభినందన



పతకాలు సాధించిన విద్యార్థులతో విద్యాలయం సిబ్బంది

గొట్లగట్టు (కొనకనమిట్ల), న్యూస్‌టుడే: రాయవరంలో జరిగిన డివిజన్ స్థాయి కస్తూర్బా విద్యాలయాల క్రీడా పోటీల్లో... గొట్లగట్టు కస్తూర్బా విద్యార్థినులు కబడ్డీ, ఖోఖోలో సత్తా చాటి విజేతలుగా నిలిచారు. 800 మీటర్ల పరుగులో వసంత, ప్రభుకుమారి ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా విద్యాలయంలో మంగళవారం నిర్వహించిన అభినందన సభలో ప్రత్యేక అధికారి సురేఖ మాట్లాడారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విజేత విద్యార్థులు, పీఈటీ వనితాలతను అభినందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

మార్కాపురం

తెరపై ఈనాడు

మార్కాపురం: జగదీశ్వరి: ఒక్క క్షణం, శ్రీనివాస: ఎంసీఏ, విశ్వేశ్వర: ప్రోజెక్టు జెడ్, విజయా: ఆక్సిజన్, రాధాకృష్ణ: 2 కంట్రీస్, సాయిబాలాజీ: హలో! **పొదిలి:** శ్రీవెంకటేశ్వర: హలో!, హరికృష్ణ : ఒక్క క్షణం, రాఘవేంద్ర: ఎంసీఏ



నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

వనితా క్లబ్ అధ్యక్షురాలిగా పద్మావతి

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: మార్కాపురం పట్టణ వాసవీ వనితా క్లబ్ నూతన అధ్యక్షురాలుగా తడికమళ్ల పద్మావతి, కార్యదర్శిగా చీదెళ్ల వెంకటరత్నం, కోశాధికారి బొంతల భారతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీరామకృష్ణ విద్యాలయంలో మంగళవారం నూతన కార్యవర్గ ఎంపిక కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో గోళ్ల వరలక్ష్మి, నారాయణం తులసీ, లావణ్య, గాయత్రి, శ్రీను, రవి, కేశవ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ప్రచారం

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరుతూ రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారం... రాయవరం గ్రామంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ రజకసంఘం రాష్ట్ర కార్యదర్శి పోలిశెట్టి తిరుపతయ్య మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. రానున్న బడ్జెట్ సమావేశాల్లో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేలా బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వర్లు, నాయకులు టీవీ కాశయ్య, సురభి వెంకటేశ్వర్లు, నాసరయ్య, గట్టు వెంకటేశ్వర్లు, టి.కాశయ్య, పి.నాగమ్మ పాల్గొన్నారు.

నీటి సరఫరా వేళలు

మార్కాపురం: ఈ నెల 4న గురువారం ఉదయం 5 గంటలకు జవహర్‌నగర్ కాలనీలోని ట్యాంకు ద్వారా జవహర్‌నగర్ కాలనీ, నానాజాతుల కాలనీ, జగదీశ్వరి థియేటర్; ఒంగోలు రోడ్డులోని ట్యాంకు ద్వారా డ్రైవర్స్ కాలనీ, ఏకలవ్య కాలనీ, రవీంద్రనగర్ ప్రాంతాల్లో నీటి సరఫరా ఉంటుందని మున్సిపల్ డీఈ షేక్ సుభాని తెలిపారు.

గ్యాస్ సమాచారం

మార్కాపురం: స్థానిక సుధాగ్యాస్ ఏజెన్సీలో డిసెంబర్ 22న ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకున్న వినియోగదారులకు బుధవారం సిలిండర్లు సరఫరా చేస్తారు.

● స్థానిక భారత్, పీఎల్‌పీ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీల్లో ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకున్న వినియోగదారులకు మరుసటి రోజున సిలిండర్లు సరఫరా చేస్తారు.

కొనకనమిట్ల: కొనకనమిట్ల సహజ భారత్ గ్యాస్ ఏజెన్సీలో నేరుగా మంగళవారం నమోదు చేసుకున్న వినియోగదారులకు బుధవారం సిలిండర్లు పంపిణీ చేస్తారు. ఐవీఆర్‌ఎస్ ద్వారా నమోదు చేసుకున్న వారికి మరుసటి రోజున పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

పొదిలి: పొదిలి కరుణ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో డిసెంబరు 27 వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తున్నారు. 98488 24365 నెంబరుకు ఫోన్ చేసి గ్యాస్ బుక్ చేసుకోవాలి.

చెన్నకేశవ దర్శనం

మార్కాపురం: స్థానిక లక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థానంలో బుధవారం ప్రత్యేక పూజలు జరుగుతాయని అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు, నంద్యాల తిరుమలాచార్యులు తెలిపారు. ఉదయం 6 నుంచి 7 గంటల మధ్య లక్ష్మీచెన్నకేశవస్వామి, రాజ్యలక్ష్మి అమ్మవార్లకు అభిషేకాలు జరుగుతాయన్నారు. ఉదయం 7.30 గంటలకు స్వామివారికి సహస్ర నామార్చన, 8 గంటలకు పొంగలి, నివేదన, మంగళహారతి అనంతరం సర్వదర్శనం ఉంటుందన్నారు. రాత్రి... సర్వదర్శనం, 8.30 గంటలకు పూజ, నైవేద్యం, మంగళహారతి అనంతరం దేవాలయం తలుపులు మూసి వేయనున్నట్లు తెలిపారు.

ఆత్మవిశ్వాసంతో సాగితేనే విజయం



పరుగు పందెంలో పోటీపడుతున్న విద్యార్థులు

పొదిలి, న్యూస్‌టుడే: ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితేనే విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించగలరని పొదిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె.ఆంజనేయులు తెలిపారు. జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా పొదిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం... వివిధ అంశాలపై స్ఫూర్తిదాయకమైన సందేశాలు ఇచ్చే కార్యక్రమం ఏర్పాటుచేశారు. విద్యార్థులు సకారాత్మక ధోరణి అలవరచుకోవాలన్నారు. చిన్నప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా విద్యనభ్యసించాలన్నాఉ. విద్యాభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని తెలియజేశారు. బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సాంకేతిక, క్రీడారంగాల్లోనూ రాణించాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు సీహెచ్.తారావాణి, జి.సుబ్బారెడ్డి, జి.మనోహరరెడ్డి, విద్యాసాగర్, శంకర్, రమణారెడ్డి వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు వందమీటర్ల పరుగు పందెం, బాలికలకు స్కిప్పింగ్ పోటీలు నిర్వహించారు. 11 రోజుల పాటు రోజుకో రంగంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారని... విజేతలకు ఈ నెల 11న జరిగే జన్మభూమి గ్రామసభలో బహుమతులు అందజేస్తారని ప్రిన్సిపల్ ఆంజనేయులు తెలిపారు.



పరుగులో పోటీపడుతున్న విద్యార్థినులు



నిరసన తెలుపుతున్న ఐఎంఏ ప్రతినిధులు

బిల్లు ఉపసంహరించుకోవాలని నిరసన

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో నేషనల్ మెడికల్ కౌన్సిల్ పేరుతో పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ ఐఎంఏ ప్రతినిధులు మంగళవారం ఆందోళన చేపట్టారు. పురవీధుల్లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఐఎంఏ మార్కాపురం శాఖ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ మాధవరావు, డాక్టర్ సతీష్, వైద్యులు పిచ్చిరెడ్డి, రవీంద్రారెడ్డి, విజయ్, శరత్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి బయలుదేరిన సాధికారమిత్రలు

రోలుగుంపాడులో విషాదం

రోలుగుంపాడు (తర్లుపాడు), న్యూస్‌టుడే: రోలుగుంపాడు గ్రామానికి చెందిన మిట్ట సత్యనారాయణరెడ్డి(43).. . డిసెంబర్ 31న కర్నూలు జిల్లా అవుకు మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గత రెండేళ్లుగా అవుకులో కాలువ తవ్వకం పనుల్లో ఒప్పంద పద్ధతిన పని చేస్తున్నారు. సహచరులతో కలసి నూతన సంవత్సర సంబరాలు జరుపుకుని తిరిగి ఇంటికి వస్తుండగా... వీరి ద్విచక్ర వాహనానికి పంది అడ్డంగా రావడంతో ప్రమాదానికి గురయ్యారు. తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. అక్కడి పోలీసులు కేసు నమోదు చేసి... పోస్టుమార్టం అనంతరం కుటుంబసభ్యులకు మృతదేహాన్ని అప్పజెప్పారు. ఆయనకు భార్య, ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. స్వగ్రామమైన రోలుగుంపాడుకు మంగళవారం ఆయన మృతదేహాన్ని తెచ్చారు. ఆయన మృతితో గ్రామంలో విషాదం నెలకొంది. సాయంత్రం... మృతదేహాన్కిఇ అంత్యక్రియలు నిర్వహించారు.

వేసవి జలాశయం ఏర్పాటుకు వినతి

▸ సీఎంకు విన్నవించిన పొదిలి ఆర్యవైశ్యసంఘం నాయకులు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి పట్టణంలో తాగు, వాడుక నీటి కొరత తీవ్రంగా ఉన్నందున... శాశ్వత పరిష్కారంగా స్థానిక పెద్దచెరువు చెరువులో వేసవి జలాశయం మంజూరు చేయాలని పొదిలి ఆర్యవైశ్యసంఘం నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతిపత్రం అందజేశారు. మంగళవారం దర్శి వచ్చిన సీఎం దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు. 200 మంది సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. 1984లో నిర్మించిన ఎన్‌ఏపీ నీటి పథకం గడువు తీరిపోయినందున పూర్తిస్థాయిలో నీరందించలేకపోతోందన్నారు. ఫ్లోరైడ్ కారణంగా ఫ్లోరోసిస్, కిడ్నీ బాధితులు అధికంగా ఉన్నారన్నారు. తాగు, వాడుక నీటికోసం ప్రతి నెలా కనీసం రూ.రెండు వేల వరకు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. మండలంలోని సుమారు 60 వేల మంది జనాభాకు ఉపయోగపడేలా వేసవి జలాశయాన్ని మంజూరు చేసి ఈ ప్రాంత ప్రజల నీటికష్టాలు శాశ్వతంగా తీర్చాలని వినతిపత్రంలో కోరారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు జి.సి.సుబ్బారావు, కొత్తూరి చెంచు నారాయణ, మామిడి వెంకటేశ్వర్లు, పి.సునీల్, వెంకకృష్ణమూర్తి, ఎస్.చిరంజీవి తదితరులు ఉన్నారు.

చిన్నారుల సంరక్షణ

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో రోడ్డుపై తిరుగుతున్న ముగ్గురు చిన్నారులను మంగళవారం పోలీసులు ఛైల్డ్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్‌కు అప్పగించారు. ప్రకాశం జిల్లా మర్కాపురానికి చెందిన వెంకయ్య, పోలమ్మ, భవాని అనే ముగ్గురు చిన్నారులు ఎన్‌ఆర్‌టీ కూడలిలో తిరుగుతుండగా పోలీసులు అనుమానంతో చిన్నారులను ప్రశ్నించారు. తండ్రి చనిపోయాడని, తల్లి ఎక్కడకు వెళ్లిదో తెలియదని చెప్పడంతో వారిని పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చారు. ఎస్సై కోటయ్య గుంటూరు చిల్డ్రన్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులకు ఫోన్ చేసి సమాచారం అందించారు. చిన్నారుల వివరాలు నమోదు చేసుకున్న అనంతరం పోలీసులు ఆర్గనైజేషన్ సభ్యులకు చిన్నారులను అప్పగించారు.

సీఎం సభకు సాధికార మిత్రలు

కొనకనమిట్ల, న్యూస్‌టుడే: దర్శిలో నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశానికి కొనకనమిట్ల నుంచి 400 మంది సాధికార మిత్రలు పదిహేను వాహనాల్లో తరలివెళ్లారు. వెలుగు ఏపీఎం సుధాకర్ ఆధ్వర్యంలో వీరంతా సభకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకాల అమలులో సాధికార మిత్రలు కీలకమన్నారు. కార్యక్రమంలో బీమా మిత్ర దుర్గమ్మ, సీసీఈలు, సాధికార మిత్రలు పాల్గొన్నారు.

ఫసల్‌బీమా పరిహారం అందజేయాలని వినతి

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: పంట నష్టపోయిన రైతులందరికీ ఫసల్ బీమా పరిహారం సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని భాజపా కిసాన్ మోర్చా నాయకులు... మండల వ్యవసాయాధికారి లక్ష్మీనారాయణకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మోర్చా నాయకులు జంకె ఈశ్వరరెడ్డి, లోకేష్, పులిచర్ల రాము, రమణ పాల్గొన్నారు.

చంద్రన్న బీమా నగదు అందజేత

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక హరిజనవాడకు చెందిన అంకమ్మకు చంద్రన్న బీమా సొమ్మును కౌన్సిలర్ చిలకపాటి చిన్నవెంకటచెన్నయ్య మంగళవారం అందజేశారు. హరిజనవాడకు చెందిన జీడిపల్లి చక్రవర్తి డిసెంబర్ 30న అనారోగ్యంతో మృతిచెందారు. మట్టిఖర్చుల కింద రూ.5 వేలు అందజేసినట్లు బీమామిత్ర కె.శైలజ తెలిపారు. త్వరలో మరో రూ.1.95 లక్షలు నామినీ బ్యాంకు ఖాతాలో జమచేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్పీ చెన్నమ్మ, స్థానికులు పాల్గొన్నారు.

జిల్లాగా మారితేనే అభివృద్ధి సాధ్యం



నినాదాలు చేస్తున్న పీఏఎఫ్ నాయకులు

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: అన్ని రంగాల్లో వెనుకబడిపోయిన మార్కాపురాన్ని జిల్లాగా మార్చితేనే అభివృద్ధి సాధ్యపడుతుందని పీపుల్స్ యాక్షన్‌ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పులుగుజ్జు సురేష్ అన్నారు. స్థానిక ఏబీఎం పాఠశాలలో మంగళవారం పీపుల్స్ యాక్షన్ ఫోరం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ అన్ని రకాలుగా వెనుకబాటుతనం ఉన్న మార్కాపురాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జిల్లాగా మార్చితేనే అభివృద్ధి చేసేందుకు వీలుకలుగుతుందన్నారు. మూడు రెవిన్యూ డివిజన్లు, 30 మండలాలతో జిల్లా చేస్తే పరిపాలన సులువవుతుందన్నారు. కార్యక్రమంలో పీఏఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి నగదు అందజేస్తున్న కౌన్సిలర్ చిన్నవెంకటచెన్నయ్య

ఒంగోలు

మ్యాథ్స్ ట్యాలెంట్ టెస్టులో ప్రతిభ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: పదో తరగతి స్థాయిలో జరిగిన మ్యాథ్స్ ట్యాలెంట్ టెస్టులో పీవీఆర్ మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి సాధినేని యశ్వంత్ ప్రథమ స్థానం సాధించారు. ఒంగోలు, మద్దిపాడు, కొత్తపట్నం, ఒంగోలు అర్బన్ పరిధిలోని 45 మంది విద్యార్థులు ప్రతిభా పరీక్షలో పాల్గొన్నారు. శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా లింగంగుంట జడ్పీ పాఠశాలలో పరీక్ష జరిపారు. ప్రథమ స్థానంలో నిలిచిన యశ్వంత్‌ను పీవీఆర్ పాఠశాల హెచ్ఎం కె.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పి.వెంకట్రావు, అరుణశ్రీలు అభినందించారు. విద్యార్థికి రూ.1500 నగదు బహుమతిని అందజేశారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో మంగళవారం జరిగింది. తెల్లవారుజామున జరిగిన ఈ ఘటనలో గుర్తు తెలియని సుమారు 40 ఏళ్ల వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది. తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



పైపులైను పగిలిన చోట పనులు చేపడుతున్న సిబ్బందితో మాట్లాడుతున్న స్థానికులు

రహదారి విస్తరణలో పగిలిన పైపులైను

● పనులు నిలిపివేసిన స్థానికులు

పేర్నమిట్ట (సంతనూతలపాడు), న్యూస్‌టుడే: కర్నూలు రహదారి విస్తరణ పనుల్లో మరోమారు గుత్తేదారు నిర్లక్ష్యం బయటపడింది. పనుల కారణంగా ఎప్పటికప్పుడు బీఎస్ఎన్ఎల్ వైర్లు తెగుతూ... అంతర్జాల, ఫోన్ సేవలకు అంతరాయం కలుగుతున్న సంగతి తెలిసిందే. తాజాగా తాగు నీటి పైపులైను పగులగొట్టడంతో స్థానికులు పనులను నిలిపివేశారు. వివరాల్లోకి వెళ్తే... పేర్నమిట్ట పొగాకు బోర్డు ఎదుట ప్రస్తుతం విస్తరణ పనులు చేపడుతున్నారు. పేర్నమిట్ట 40వ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్, ద్వారకా నగర్ ప్రాంతాలకు వెళ్లే తాగునీటి పైపులైను ఇక్కడే ఉంది. తగిన జాగ్రత్తలు పాటించకుండా పనులు చేపట్టడంతో పైపులైను పగిలి... ఆ ప్రాంతవాసులకు ఇబ్బందులు తలెత్తాయి. స్థానికులు వెంటనే అక్కడకు చేరుకుని పనులను నిలిపివేశారు. నీటికోసం అవస్థలు పడుతున్నా... నగరపాలక సంస్థ అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. కనీసం ట్యాంకర్లతోనైనా సరఫరా చేపట్టాలని కోరారు. పేర్నమిట్ట కొండ ప్రాంతం నుంచి ఇక్కడి వరకు రహదారి వెంట పైపులైను ఉందని... ఆ పైపులైను దెబ్బతింటే అందరికీ ఇబ్బంది తప్పదని పేర్కొన్నారు. ఈ విషయమై పనులు నిర్వహిస్తున్న వారిని అడిగినా తగిన సమాధానం రావడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తగిన చర్యలు చేపట్టి తమకు ఇబ్బందులు లేకుడా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

అర్హులందరికీ పింఛన్లు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ జన్మభూమి కార్యక్రమంలో పింఛన్లు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అన్నారు. జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా నగరంలోని అయిదు డివిజన్లలో మంగళవారం సభలు జరిగాయి. కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ అధ్యక్షత వహించగా- గోపాల్‌నగర్, ఇస్లాంపేటలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ విడత నియోజకవర్గంలో రెండు వేల కొత్త పింఛన్లు ఇస్తున్నామని, నగరంలో అర్హులైన పేదలకు ఇల్లు నిర్మించేందుకు ఏర్పాట్లు చేశామని వివరించారు. త్వరలో అపార్టుమెంట్ తరహాలో 1500 ఇళ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. పేద పిల్లలకు కార్పొరేట్ పాఠశాలల తరహాలో మెరుగైన విద్యా బోధన చేయడానికి మున్సిపల్ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించామని, మహిళలు, నిరుద్యోగులకు వృత్తిపరమైన శిక్షణ ఇస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం చేశారు. సభకు నియోజకవర్గ ప్రత్యేక అధికారి, సర్వేల్యాండ్ రికార్డు కమిషనర్ సీహెచ్ విజయమోహన్ పరిశీలకునిగా హాజరయ్యారు. కార్పొరేషన్ ఎంఈ సుందరరామిరెడ్డి, సహాయ కమిషనర్ బ్రహ్మయ్య, హౌసింగ్ డీఈ నాగేశ్వరరావు, ఆనందకుమార్, వివిధశాఖల ఉద్యోగులు, నగర తెదేపా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగేశ్వరరావు, ధర్మ, తెలుగు మహిళా నాయకురాళ్లు టి.అరుణ, తదితరులు పాల్గొన్నారు. తొలి రోజు ఎక్కువ మంది ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు.

● **బొద్దులూరివారిపాలెం(ఒంగోలు గ్రామీణం), న్యూస్‌టుడే:** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని మండల ప్రత్యేక అధికారి, పశుసంవర్ధకశాఖ ఏడీ రవికుమార్ అన్నారు. జన్మభూమి-మా ఊరులో భాగంగా బొద్దులూరివారిపాలెం పంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో పింఛన్లు, రేషన్ కార్డులు లేని అర్హులు ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే గ్రామసభల్లో అధికారులకు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఒంగోలు డీఎల్‌పీవో సుమతికళ, ఎంపీడీవో బాలచెన్నయ్య, మండల వైద్యాధికారి రహిమున్నీసా, ఉద్యానశాఖ అధికారిణి సుధామయి, పశువైద్యాధికారి భూపాల్‌రెడ్డి, డ్వామా ఏపీవో నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఆరోగ్య, పశువైద్య శిబిరాలు నిర్వహించిన మందులు పంపిణీ చేశారు.

సాగు నీరివ్వండి

గ్రామాల్లో అభివృద్ధి పనులు కాదు.. గుండ్లకమ్మకు సాగునీరు విడుదల చేసి పంటలను పరిరక్షించాలని బొద్దులూరివారిపాలెం గ్రామ రైతులు అధికారులకు మొరపెట్టారు. పంటలు ఎండిపోయే దశలో ఉన్నాయని, ఉలిచి గ్రామం దగ్గర కట్టలు వేసి మా గ్రామానికి నీరు రాకుండా అడ్డుకుంటున్నారని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. నదిపై చెక్‌డ్యామ్ ఎత్తు పెంచేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

● చింతాయగారిపాలెం(ఒంగోలు గ్రామీణం), న్యూస్‌టుడే: పేదరిక నిర్మూలన దిశగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తహసీల్దారు చిరంజీవి అన్నారు. చింతాయగారిపాలెంలో జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. రేషన్‌కార్డుల్లో తప్పులు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. భూ సమస్యలపై వచ్చిన అర్జీలను ఇప్పటికే పరిష్కరించామని వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వేణుగోపాల్, పీఆర్ ఏఈ శివప్రసాద్, గృహనిర్మాణశాఖ ఏఈ నరసింహారావు, వెలుగు ఏపీఎం విజయకుమారి, సాంకేతిక సహాయకురాలు శాంతి పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా పత్రాలు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం చేశారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

పాలిటెక్నిక్ విద్యార్థినుల ప్రదర్శన

ఈతముక్కల(ఒంగోలు గ్రామీణం): కొత్తపట్నం మండలం ఈతముక్కల ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినులు మంగళవారం జన్మభూమి-మా ఊరులో భాగంగా ఉపాధి కోసం చదువు అన్న అంశంపై ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు సుషిల్‌కుమార్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.



బొద్దులూరివారిపాలెంలో ప్రతిజ్ఞ చేస్తున్న మండల అధికారులు



ఈతముక్కలలో ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థినులు

నేడు జన్మభూమి జరిగే ప్రాంతాలు

గోపాల్‌నగరం(ఒంగోలు నగరం), న్యూస్‌టుడే బుధవారం అయిదు డివిజన్లలో జన్మభూమి గ్రామ సభలు జరుగుతాయని కమిషనర్ వెంకటకృష్ణ తెలిపారు. ఆరో డివిజన్‌కు సంబంధించి గోపాల్‌నగరం శ్రీకృష్ణ యాదవ పాఠశాల, ఏడో డివిజన్‌కు సంబంధించి దేవుడు అరుగు ఎన్టీఆర్ బొమ్మ కూడలి, ఎనిమిదో డివిజన్‌కు సంబంధించి తూర్పు కమ్మపాలెం, తొమ్మిదో డివిజన్‌కు సంబంధించి కొప్పోలు రోడ్డులోని రాజీవ్‌గృహ కల్ప 41 రోడ్డులో, పదో డివిజన్‌కు సంబంధించి కొప్పోలు పంచాయతీ కార్యాలయం వద్ద సభలు జరుగుతాయని పేర్కొన్నారు.

● **ముక్తినూతలపాడు, త్రోవగుంట(ఒంగోలు గ్రామీణం), న్యూస్‌టుడే:** నగర పరిధిలోని ముక్తినూతలపాడు, త్రోవగుంట గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు జరిగాయి. మండల తెదేపా అధ్యక్షుడు కామేపల్లి శ్రీనివాసరావు, నోడల్ అధికారులు జాజుల వెంకటేశ్వర్లు, దాసరి హరికృష్ణ, మోహనరావు, బాజ్జీ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా పత్రాలు పంపిణీ చేశారు.

సామాజిక వికాసంతోనే అభివృద్ధి

మోటుమాల, గుండమాల(ఒంగోలు గ్రామీణం), న్యూస్‌టుడే: సామాజిక, కుటుంబ వికాసంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఈవోఆర్డీ అజిత అన్నారు. కొత్తపట్నం మండలం మోటుమాల, గుండమాల గ్రామాల్లో మంగళవారం జరిగిన జన్మభూమి-మా ఊరు గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. పేదలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో మండల తహసీల్దారు సుబ్బారావు, జడ్పీటీసీ సభ్యులు విజయ, గృహనిర్మాణశాఖ ఏఈ భగవాన్, మండల వ్యవసాయాధికారిణి సుచరిత, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కాలేషా, మండల తెదేపా అధ్యక్షుడు బలగాని వెంకటేశ్వర్లు, పార్టీ ఉపాధ్యక్షుడు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సీమంతాలు నిర్వహించారు.

వద్దన్నదే ముద్దు..!



బస్సులు ఆపవద్దన్న చోటే బస్సు ఆపి ప్రయాణికులను దింపుతున్న ఆర్టీసీ డ్రైవర్లు

ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సులు లోపలికి వెళ్లే మార్గంలో 'ఇక్కడ బస్సులు ఆపి ప్రయాణికులను దింపరాదు' అన్న బోర్డు పెట్టారు. కానీ, డ్రైవర్లు బస్సులను అక్కడే ఆపి ప్రయాణికులను దింపుతున్నారు. దీంతో వెనుక వచ్చే బస్సులు వరస కడుతున్నాయి. ఇదే మార్గంలో ఆటోలు, కార్లు అడ్డంగా ఉంచడంతో కొన్నిసార్లు బస్సులూ లోపలికి రాలేని పరిస్థితి నెలకొంది. బస్సులు ఇక్కడ నిలుపుతుండటంతో ప్రధాన రహదారి కర్నూలు రోడ్డులోనూ ట్రాఫిక్ నిలిచిపోతోంది. అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

– న్యూస్‌టుడే, కర్నూలు రోడ్డు



బస్టాండు లోపలికి వెళ్లే చోట ఆటోలు అడ్డంగా పెడుతుండడంతో బస్సులు లోపలికి వెళ్ళలేని పరిస్థితి

ఒంగోలు

ఘనంగా శివముక్కోటి వేడుకలు


రాజగోపుర దర్శనంలో గంగా పార్వతీ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి


హారతులందుకుంటున్న సంతపేట పరమేశ్వర స్వామి

ఒంగోలు సాంస్కృతిక విభాగం, న్యూస్‌టుడే: ఆరుద్ర నక్షత్రం, పూర్ణిమ కలిసి వచ్చిన పుష్యమాస మంగళవారం సందర్భంగా నగరంలోని శివాలయాల్లో శివముక్కోటి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేశవస్వామిపేట చెన్నకేశవాలయంలో స్వామి రాజగోపురం వద్ద గంగా పార్వతీ సమేతంగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఇన్‌ఛార్జి కార్యనిర్వహణాధికారి కట్టా ప్రసాద్‌బాబు ఆధ్వర్యంలో ప్రధానార్చకులు శంకరమంచి రామకృష్ణశాస్త్రి బృందం పూజలు నిర్వహించారు. శిఖాకొల్లి బాల, రవి సోదరులు ప్రసాద ఉభయదాతలుగా వ్యవహరించారు. సంతపేట సాయిబాబా మందిరంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు అళహరి చెంచలరావు నిర్వహణలో అర్చకులు శంకరమంచి శ్రీధర్‌స్వామి స్వామికి హారతి ఇచ్చారు. రంగారాయుడు చెరువు వద్ద ఉన్న భువనేశ్వరీ సమేత పశుపతీశ్వర ఆలయం, కొత్తపట్నం బస్టాండ్ శివాలయాల్లో శివముక్కోటి పూజలు జరిగాయి.


బాలినేనిని ఆశీర్వదిస్తున్న అర్చకులు

మల్లేశ్వరాలయంలో బాలినేని పూజలు

ఒంగోలు సాంస్కృతిక విభాగం, న్యూస్‌టుడే: వైకాపా పార్లమెంటరీ అధ్యక్షుడు బాలినేని శ్రీనివాసరెడ్డి మంగళవారం బాలాజీరావుపేట, పోలేరమ్మ, కనకదుర్గమ్మ ఆలయ ప్రాంగణంలోని మల్లేశ్వరాలయంలో పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ కమిటీ ప్రతినిధులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలందించారు.

4న శ్రీగిరిలో వకుళారాధన

ఒంగోలు సాంస్కృతిక విభాగం, న్యూస్‌టుడే: శ్రీగిరి వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం వకుళారాధన నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆలూరు వేంకటరమణారావు తెలిపారు. ఉదయం సువర్ణ పుష్పాలతో స్వామికి పూజలు, సాయంత్రం 6 గంటలకు సహస్రావధాని డాక్టర్ గరికపాటి నర్సింహారావు ఆధ్యాత్మిక ప్రసంగం ఉంటాయన్నారు.

భగవద్రామానుజుల మాస తిరు నక్షత్ర సేవ

ఒంగోలు సాంస్కృతిక విభాగం, న్యూస్‌టుడే: అష్టలక్ష్మీ వైభవ దీపిక ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి బాపూజీ గోసంరక్షణ సంఘం ఆవరణలో భగవద్రామానుజుల మాస తిరునక్షత్ర సేవ ఘనంగా జరిగింది. మహిళలు తిరుప్పావై పాశురాలు పఠించారు. నిర్వాహకులు చుండూరు శ్రీమన్నారాయణ, రేణుక, అన్నం చంద్రిక తదితరులు మాట్లాడారు. బుధవారం దీపిక వ్యవస్థాపకులు పీతాంబరం రఘనాథాచార్య స్వామి ఒంగోలుకు వస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి రామానుజ కూటమి కల్యాణ మండపంలో జరిగే తిరుప్పావై కాలక్షేప కార్యక్రమంలో ఆయన పాల్గొంటారన్నారు.




పూజలందుకున్న రామానుజచార్య విగ్రహం, పాల్గొన్న భక్తులు

నామమాత్రపు కార్యక్రమం తగదు

ఒంగోలు సంతపేట, న్యూస్‌టుడే: జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నగరంలో నామమాత్రంగా జరిగిందని సీఐటీయూ నగర అధ్యక్షుడు తంచి శ్రీనివాసులు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రారంభించిన సభల్లో నగరంలోని అయిదు డివిజన్ల సీఐటీయూ నాయకులు పాల్గొని సమస్యలపై అధికారులను నిలదీశారు. గత జన్మభూమి అర్జీలకు నేటికీ పరిష్కారం జరగలేదని, సమస్యలకు పరిష్కార మార్గంగా జన్మభూమి జరగడం లేదని, ప్రచార కార్యక్రమంలా ఉందని ఆయన విమర్శించారు. నగరంలో ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించలేదన్నారు. ప్రజలను మభ్య పెట్టడం మాని నిరుపేదలకు జాగా ఇవ్వాలన్నారు. నివాస స్థలాల కోసం భూమి సర్వే, ఎంపిక ప్రక్రియ ఎక్కడ చేశారో ప్రకటించాలన్నారు. జన్మభూమి కమిటీల ఎంపిక విధానం రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జె.అచ్చయ్య, బి.అమ్మయ్య, సీహెచ్ వెంకటేశ్వరమ్మ, షేక్ రష్మిని పాల్గొన్నారు.


లబ్ధిదారులకు నగదు అందజేసున్న డీఎల్‌పీవో సుమతికళ

పింఛన్ల పంపిణీ పరిశీలన

వలేటివారిపాలెం(ఒంగోలు గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని వలేటివారిపాలెం, గుండాయపాలెం పంచాయతీ కార్యాలయాల్లో జరుగుతున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం డీఎల్‌పీవో సుమతికళ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెలా మూడో తేదీలోపు లబ్ధిదారులు పింఛను నగదు తీసుకువెళ్లాలని సూచించారు. అనంతరం లబ్ధిదారులకు నగదు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి నలమోతు శేషగిరిరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీదేవి పాల్గొన్నారు.

జయరాంకు కన్నీటి వీడ్కోలు

ఒంగోలు సాంస్కృతిక విభాగం: వాసవిక్లబ్స్ రక్తదాన-నేత్రదాన కమిటీ అధ్యక్షుడు చలువాది జయరాం (58)అంత్యక్రియలు సన్నిహితులు, వివిధ సేవాసంస్థల ప్రతినిధుల పర్యవేక్షణలో మంగళవారం అశ్రు నయనాల మధ్య జరిగాయి. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు ఈదర హరిబాబు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ మంత్రి శ్రీనివాసరావు భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. రైజ్ ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ రంగమన్నారు, వాసవిక్లబ్స్ ప్రతినిధులు దేవతు వినోదుకుమార్, జంధ్యం రాధా రమణ గుప్తా, తాతా మధుసూధనరావు, తుమ్మపూడి బుచ్చిబాబు, వ్యాపార సంఘాల కార్యదర్శులు బియ్యపు బాబు, శిఖాకొల్లి సాంబశివరావు, ఎస్డీ.ఇస్మాయిల్, తాతా బదరీనాథ్ గుప్తా, ఏపీటీసీఏ నాయకులు ప్రకాష్ తదితరులు జయరాం అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

ఎస్‌బీఐలో ఆధార్ సేవలు

సమతానగర్, న్యూస్‌టుడే: స్థానిక ఎస్‌బీఐ ప్రధాన శాఖలో మంగళవారం ఆ సంస్థ రీజినల్ మేనేజరు పి.కృష్ణమూర్తి ఆధార్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ ప్రధాన శాఖ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎ.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆధార్ కార్డుల్లోని తప్పులను సవరించుకునేందుకు, కొత్త ఆధార్‌కార్డులు పొందేందుకు వినియోగదారులు ఈ కేంద్రాన్ని వినియోగించుకోవచ్చన్నారు. కొత్త ఆధార్‌ను ఉచితంగా పొందవచ్చని, మార్పులు చేర్పులకు రూ. 30 వసూలు చేస్తారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్లు కె.జానకిరామయ్య, నాగరాజు, ఆధార్ పర్యవేక్షకులు రాజశేఖర్, డైరెక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



వినియోగదారుకు ఆధార్ కార్డును అందజేస్తున్న దృశ్యం

ఆదర్శ నాయకుడు ఏబీ బర్ధన్

ఒంగోలు సంతపేట, న్యూస్‌టుడే: జీవితకాలం పేద బడుగులు, కార్మికుల పక్షాన నిలిచిన ఆదర్శ నాయకుడు సీపీఐ జాతీయ నాయకుడు ఏబీ బర్ధన్ అని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు నల్లూరి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మల్లయ్య లింగం భవన్‌లో బర్ధన్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బర్ధన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్ని వామపక్షాలను ఒక తాటిపైకి తెచ్చి ప్రజల పరిష్కారమే అజెండాగా ఉద్యమాలను నడిపిన మంచి నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ నగర కార్యదర్శి యు.ప్రకాశరావు, జిల్లా నాయకులు పీవీ ఆర్ చౌదరి, ఎస్డీ సర్దార్, కొత్తకోట వెంకటేశ్వర్లు, కరవది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్‌ఎన్‌ఎల్ ఉచిత సిమ్ మేళా ప్రారంభం

ఒంగోలు సమతానగర్, న్యూస్‌టుడే: బీఎస్‌ఎన్‌ఎల్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఉచిత సిమ్ మేళా ప్రారంభించనున్నట్లు సంస్థ జీఎం బి.చంద్రసేన ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తేదీ వరకూ ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. వినియోగదారులు 3జీ సిమ్‌లను పొందవచ్చని, 351 ఎంబీ ఉచిత డేటా కూడా లభిస్తుందన్నారు. మేళాలో బ్రాడ్ బ్యాండ్, ల్యాండ్ లైన్ సేవలు కూడా పొందవచ్చన్నారు.

ప్రమాదకరం

పిచ్చుక గూళ్లను తలపిస్తున్న తీగలు

ఒంగోలు మంగమూరురోడ్డు, న్యూస్‌టుడే:

మంగమూరు రోడ్డు పరిధిలోని పలు కాలనీల్లో కేబుల్ తీగలు ఎక్కడ పడితే అక్కడ వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. వివిధ కేబుల్ ఆపరేటర్లు, అంతర్జాల సంస్థలు తమ కేబుళ్లను ఇష్టారాజ్యంగా విద్యుత్తు స్తంభాలకు కట్టి వదిలేస్తున్నారు. ముఖ్యంగా గాంధీనగర్, సాంబశివనగర్, జడ్పీ కాలనీ, జర్నలిస్టు కాలనీ, వీఐపీ రోడ్డు, రాజీవ్‌నగర్, అయ్యప్ప ఆలయం రోడ్లలో ఈ సమస్య అధికంగా ఉంది.


మంగమూరురోడ్డులో స్తంభానికి వేలాడుతున్న తీగలు

భారీ వాహనాల రాకపోకల సమయంలో తీగలు తెగి పడిపోయినా. . పట్టించుకుంటున్న పరిస్థితి లేదు. చిన్నారులు ఇళ్ల బయట ఆడుకునేందుకూ భయపడాల్సి వస్తోందని పలువురు మహిళలు వాపోతున్నారు. కొన్ని కాలనీల్లో విద్యుత్తు స్తంభాలతోపాటు గృహాలకూ తీగలు అల్లుకుపోయి దర్శనమిస్తున్నాయి. కొంత మంది ప్రైవేటు సంస్థలకు చెందిన వారు విద్యుత్తుశాఖ అధికారుల అనుమతులు తీసుకోకుండా తీగలను అమర్చుతున్నారు. విద్యుత్తు సరఫరాలో సాంకేతిక సమస్యలు తలెత్తినప్పుడు స్తంభాలు ఎక్కేందుకు ఒప్పంద కార్మికులు సైతం భయపడుతున్నారు. విద్యుత్తు స్తంభాలపై పాకుతూ విధులు నిర్వర్తించేటప్పుడు ప్రమాదాల బారిన పడుతున్నారు. హైటెన్షన్ విద్యుత్తు తీగలకు అడ్డంగా ఉన్న కేబుళ్లను తొలగించాలని పలువురు కార్మికులు కోరుతున్నారు.

భయంగానే ఉంది



నగరంలోని అన్ని ప్రాంతాల్లో విద్యుత్తు తీగల మార్పిడి పనుల్లో పాల్గొంటున్నాం. కొన్ని సందర్భాల్లో కేబుల్ తీగలు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. నిచ్చెన వేసుకునేందుకూ వీలుండటం లేదు. స్తంభం ఎక్కేటప్పుడు కాళ్లకు చుట్టుకుంటున్నాయి. కట్ చేస్తే ఇబ్బంది పడతారేమోనన్న సందేహంతో వాటిని దాటుకుని స్తంభం మీదికి చేరుకుంటున్నాం.

– శివ, పొరుగు సేవల సిబ్బంది

వాట్సాప్ ఉందా.. స్పందించండి

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరిస్తూ వాట్సాప్ ద్వారా మీ పేరుతో సహా ఈ నంబర్లలో ఏదో ఒకదానికి పంపడమే.

ఈ నంబర్లకు పంపవచ్చు
98491 06401, 99121 17001, 79975 63999

రాత పుస్తకాల అందజేత

చీరాల పట్టణం, న్యూస్‌టుడే: వూర మస్తాన్‌రావు ఛారిటబుట్ ట్రస్టు ఆధ్వర్యంలో స్థానిక కస్తూర్బా గాంధీ మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు రాత పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా దాతలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పీవీ బాబు అభినందించారు. కార్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపకులు వూర మస్తాన్‌రావు, ఎంజీసీ కాలనీ అధ్యక్షుడు చారుగుళ్ల గురుప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పర్చూరు

భార్యపై భర్త దాడి

చీరాల పట్టణం, న్యూస్‌టుడే: భార్య భర్తల మధ్య మనస్పర్థల కారణంగా భార్యపై భర్త దాడిచేసి గాయపరచిన సంఘటన కడవకుదురులో చోటుచేసుకుంది. కడవకుదురుకు చెందిన డి.సుభాషిణి, ఏసుబాబు దంపతులు. వీరిద్దరూ మూడు సంవత్సరాల క్రితం విభేదాలతో వేర్వేరుగా ఉంటున్నారు. అయితే మంగళవారం సుభాషిణి కడవకుదురుకు రావటంతో దంపతుల మధ్య గొడవ జరిగింది. దీంతో సుభాషిణిపై ఏసుబాబు దాడిచేసి గాయపరిచాడు.

సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి-మా ఊరు'


అనంతవరం సభలో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి, అధికారులు


రాజుపాలెం సభలో అధికారులు, ప్రజాప్రతినిధుల ప్రతిజ్ఞ


చింతగుంపల జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప


బాలమృతం పొట్లాన్ని అందజేస్తున్న సర్పంచి మస్తాన్‌బీ, వీరయ్య తదితరులు


పెద్దివారిపాలెంలో సమస్యలు తెలుసుకుంటున్న తహసీల్దార్ శ్రీనివాసరావు

అనంతవరం, గన్నవరం, పూనూరు, (యద్దనపూడి),న్యూస్‌టుడే: క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు, పేదలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. యద్దనపూడి మండలం అనంతవరం గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభకు ఏలూరి విచ్చేసి గ్రామస్థులనుద్దేశించి మాట్లాడారు. సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు పారదర్శకంగా ఎంపికలు చేపట్టాలని సూచించారు. ఈసందర్భంగా చంద్రన్న సంక్రాతి కానుకలు, నూతనంగా మంజూరైన రేషన్ కార్డులు, రైతురథాన్ని పంపిణీచేశారు. గ్రామస్థుల వినతులను స్వీకరించి, సమస్యలను తెలుసుకున్నారు. పరిష్కారానాకి అధికారులకు సూచనలిచ్చారు. గ్రామంలో నిర్మించిన రక్షిత నీటి పథకం ట్యాంకును ప్రారంభించారు. ఎన్టీఆర్ గృహాల నిర్మాణాలను పరిశీలించారు. అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలో తెదేపా జెండాను ఆవిష్కరించారు. జాతీయ రహదారి నుంచి అనంతవరం వరకు ట్రాక్టర్లతో రైతులు నిర్వహించిన ప్రదర్శన ప్రత్యేకతను చాటింది. కార్యక్రమంలో ఎంపీడీవో రాంబాబు, తహసీల్దార్ శ్రీనివాసరావు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ఎంపీపీ వేల్పుల దేవమ్మ, గన్నవరం, పూనూరు సభల్లో సర్పంచులు నల్లపనేని వీరమ్మ, బోయపాటి సాంబశివరావు, సూరవరపుపల్లె సభలో జడ్పీటీసీ సభ్యురాలు ఇంటూరి సౌజన్యలు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీచేశారు. ఆయా కార్యక్రమాల్లో నల్లపనేని రంగయ్య చౌదరి, ఇంటూరి మురళి, రావిపాటి శీతయ్య, కొయి సతీశ్, పెరవలి సుబ్బారావు పాల్గొన్నారు.

నేడు మార్టూరు సభకు ఎమ్మెల్యే ఏలూరి

మార్టూరు, న్యూస్‌టుడే: మార్టూరు పంచాయతీ వద్ద బుధవారం నిర్వహించే జన్మభూమి మా ఊరు సభకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విచ్చేస్తారని గ్రామ ఉపసర్పంచి షేక్ ఫారూక్ తెలిపారు. గ్రామస్థులు తమ సమస్యలను సభలో అధికారులు, ప్రజాప్రతినిధులకు వివరించవచ్చన్నారు.

చెరుకూరు (పర్చూరు) న్యూస్‌టుడే: అర్హులందరికీ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ ఫలాలు అందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని జడ్పీటీసీ సభ్యురాలు దాసరి ఉషారాణి చెప్పారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని చెరకూరు, కొత్తపాలెంలో మంగళవారం గ్రామ సభలు జరిగాయి. ప్రతి కుటుంబం నెలకు రూ.10 వేలు ఆదాయం పొందేలా కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నట్లు ఉషారాణి చెప్పారు. ప్రభుత్వ పథకాలు పార్టీలకతీతంగా పారదర్శకంగా అర్హులందరికీ మంజూరు చేయాలనే ఆశయంతో జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చెరుకూరు 23, కొత్తపాలెంలో 8 మందికి రేషను కార్డులు పంపిణీ చేశారు. చంద్రన్న సంక్రాతి కానుకను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రమీలాదేవి, ఉప తహసీల్దార్ జి.ప్రభాకరరావు, వ్యవసాయాధికారి కె.శివనాగప్రసాద్, సీడీపీవో విజయగౌరి, ఉద్యాన శాఖాధికారిణి శ్రీలక్ష్మి, ఏపీఎం రామకృష్ణ, మండల తెదేపా అధ్యక్షులు షేక్ జమాలుద్దీన్, సర్పంచి వసంత, తదితరులు పాల్గొన్నారు. చెరుకూరులో 276 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. పింఛన్ల కోసం 77, రేషనుకార్డులకు 50, ఎన్టీఆర్ గృహాలకు 43, నివేశన స్థలాలకు 46, వ్యక్తిగత మరుగుదొడ్లకు 27, జాబ్‌కార్డులకు 27, ఓటు గుర్తింపు కార్డులకు 4, విద్యుత్తు, రెవెన్యూ సమస్యలపై ఒక్కొక్కటి చొప్పున అర్జీలు అందినట్లు వివరించారు. కొత్తపాలెంలో 23 అర్జీలొచ్చినట్లు చెప్పారు.

భీమవరం (ఇంకొల్లు): భీమవరంలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి గ్రామ సభలో వివిధ సమస్యల పరిష్కారం కోసం గ్రామస్థులు 30 వినతులు అందజేశారు. వినతులు స్వీకరించిన ఎంపిడీవో స్వరూపరాణి ప్రాధాన్య క్రమంలో పరిష్కరిస్తామన్నారు. గ్రామంలో 59మంది విద్యార్థులకు రూ.70, 800ల ఉపకార వేతనాలు అందజేశారు. పలువురికి పింఛన్లు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, అందజేశారు. దుద్దురూరు ఆరోగ్యకేంద్రం సిబ్బంది వైద్యశిబిరం నిర్వహించి పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచి కుమార్ అధికారులు జయరాజ్, కిరణ్‌కుమార్, రామకృష్ణ, చరణ్‌రాయ్, వంశీకృష్ణారెడ్డి శ్రీనివాసరావు, మహలక్ష్మి, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు

రాజుపాలెం,డేగరమూడి(మార్టూరు): ప్రభుత్వం పేదవర్గాలకు సంక్షేమ ఫలాలను చేరువ చేసేందుకు గ్రామాల్లో జన్మభూమి, మా ఊరు గ్రామసభలను ఏర్పాటుచేసిందని తహసీల్దార్ మధుసూదనరావు, ఎంపీడీవో శ్రీరామచంద్రమూర్తిలు తెలిపారు. మార్టూరు మండలం రాజుపాలెం, డేగరమూడిలో రెండు బృందాలుగా అధికారులు జన్మభూమి సభలు నిర్వహించారు. గ్రామస్థుల నుంచి వినతులు స్వీకరించి, సమస్యలను తెలుసుకున్నారు. నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను సభల్లో పంపిణీచేశారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీటీసీ సభ్యురాలు శివరాత్రి ఈశ్వరమ్మ, తొండెపు ఆదినారాయణ, అడుసుమల్లి శ్రీహర్ష, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, అధికారులు ఎఫ్రాయిమ్, కె.వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చింతగుంపల, (చినగంజాం), న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారానికి జన్మభూమి-మా ఊరు గ్రామసభలు మంచి వేదికలని ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప, సర్పంచి షేక్ మస్తాన్‌బీలు అన్నారు. మండల పరిధిలోని చింతగుంపలలో మంగళవారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభించారు. మండల ప్రత్యేకాధికారి గణేష్ అధ్యక్షతన గ్రామసభ జరిగింది. జన్మభూమి ప్రభుత్వ ఉపకారవేతనాల కింద 54 మంది విద్యార్థులకు రూ.64 వేలు నగదును అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన చిన్నారులకు బాలామృతం పొట్లాలను పంపిణీ చేశారు. పలువురు గర్భిణీలకు సర్పంచి మస్తాన్‌బీ, అంగన్‌వాడీ పర్యవేక్షకురాలు సులోచనరాణి, ఏవో మేరమ్మలు సీమంతాలు చేశారు. మండల జన్మభూమి కమిటీ సభ్యులు పొద వీరయ్య, వడ్లమూడి సత్యనారాయణ, అధికారులు డి.నిర్మల, ఎన్.మేరమ్మ, దుర్గారమేష్, బేగ్‌అబ్దుల్లా, రామచంద్రుడు, నల్లూరి వెంకటేశ్వర్లు, కె.వెంకటేశ్వరరావు, సులోచనరాణి, జె.కామేశ్వరీ, రాజేష్, పోతిని శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పెద్దివారిపాలెం (పర్చూరు) న్యూస్‌టుడే: ప్రజల సమస్యలు తెలుసుకొని పారదర్శకంగా పరిష్కరించేందుకే జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ బిట్రా శ్రీనివాసరావు తెలిపారు. పర్చూరు మండలం పెద్దివారిపాలెంలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా సర్పంచి కొల్లా శివపార్వతి అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నలుగురికి రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అయిదుగురికి పింఛన్లు మంజూరు చేయాలని సిఫార్సు చేసినట్లు తహసీల్దార్ చెప్పారు. గ్రామసభలో ప్రజలిచ్చే అర్జీలను పారదర్శకంగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. సమావేశంలో ఈవోఆర్డీ శ్రీలక్ష్మి, ఏంఈవో నాగేశ్వరరావు, విద్యుత్తు ఏఈ ఘననారాయణ, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని నూతలపాడులో ప్రభుత్వ పథకాలను జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాపిరెడ్డి విద్యార్థులకు వివరించారు.


చెరుకూరులో మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యురాలు దాసరి ఉషారాణి


సూరవరపుపల్లె సభలో జడ్పీటీసీ సభ్యురాలు సౌజన్య


జన్మభూమి సభకు హాజరైన చింతగుంపల ప్రజలు


జాతీయ రహదారి నుంచి అనంతవరం వరకు ట్రాక్టర్లతో ప్రదర్శన నిర్వహిస్తున్న రైతులు

తరలిన దీక్షాధారులు


ఇరుముడులు కట్టించుకుంటున్న దీక్షాధారులు

పర్చూరు: అయ్యప్పదీక్షాధారులు పర్చూరు నుంచి మంగళవారం శబరిమల బయలుదేరారు. స్థానిక అద్దంకి నాంచారమ్మ ఆలయంలో ఇరుముడులు కట్టించుకుంటున్న దీక్షాధారులు, వారికోసం వచ్చిన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కిటకిటలాడింది. గురుస్వామి జెట్టి హరిబాబు దీక్షాధారులకు ఇరుముడులు కట్టారు. దాదాపు వందమంది ఒక్కరోజే ఇరుముడులు కట్టించుకొని శబరిమల స్వామి దర్శనానికి బయలుదేరారు. దీక్షాధారులకు 40 రోజులుగా అద్దంకమ్మ ఆలయంలో దాతల సహకారంతో భోజన వసతి ఏర్పాటు చేస్తున్నారు. పర్చూరు, పరిసర గ్రామాల్లోని అయ్యప్ప దీక్షాధారుల్లో ఎక్కువమంది శబరిమల వెళ్లడంతో ఈ కార్యక్రమం మంగళవారంతో ముగించారు.


శబరిమలకు బయలుదేరిన దృశ్యం

పర్చూరు

కూరగాయల ధరలు

వంకాయ: 26, దొండకాయ: 24, బీరకాయ: 40, బెండకాయ: 30, చిక్కుళ్లు: 30, క్యాబేజి: 26, దోసకాయ: 24, దుంప: 22, టమాట: 20, క్యారెట్: 60, కాకరకాయ: 36, మిరపకాయ: 30, గోంగూర కట్ట: 5

రాజు 'బంగారం'

❑ ఆదర్శంగా నిలిచిన గ్రామం ❑ సొంత నిధులతో పూడికతీత


పూడిక తీయకముందు రాజుబంగారుపాలెం వద్ద ఎత్తిపోతల పథకం కాలువ పరిస్థితి


కాలువలో పొక్లెయిన్‌తో మట్టి తొలగింపు

రాజుబంగారుపాలెం, (చినగంజాం), న్యూస్‌టుడే: ఎవరి సాయం కోసమో వారు ఎదురుచూడలేదు. పదుగురూ కలిసి తమ కష్టాలను తామే దూరం చేసుకోవాలని నడుం బిగించారు. నిధులు సమీకరించి కాల్వ దశ మార్చారు. పూడికతో నిండిన చినగంజాం ఎత్తిపోతల పథకం కాలువను రాజుబంగారుపాలెం గ్రామస్థులు, యువకులు సొంత నిధులు రూ.20వేలతో బాగు చేయించారు. చినగంజాం ఎత్తిపోతల పథకం కింద సోపిరాల వద్ద నుంచి రాజుబంగారుపాలెం మీదుగా రాయదొరువు వరిచేల వరకు గతంలో కాలువ తవ్వారు. రాజుబంగారుపాలెం వద్ద రైల్వేట్రాక్ వరకూ ఉండే వరిపొలాలకు ప్రస్తుతం నీరు ప్రవహిస్తోంది. రైల్వేట్రాక్‌కు తూర్పు వైపునకు నీరు రాకపోవడంతో చాలాకాలంగా కాలువ పూడిపోయింది. పూడిన కాలువలో తుమ్మచెట్లు, చిల్లచెట్లు పెరిగాయి. రాజుబంగారుపాలెం వద్ద కాలువకు రెండు వైపులా ఉన్న భూముల్లో కూరగాయలు, ఆకుకూరల సాగు జరుగుతోంది. ఇప్పుడున్న వర్షాభావ పరిస్థితుల్లో భూగర్భ జలాలు బాగా అడుగంటాయి. దీంతో బోర్ల నుంచి నీరు సరిగా రావడం లేదు. దీంతో ఆ ప్రాంత వాసులకు తాగునీరుతో పాటు సాగు నీటికి ఇబ్బందిగా ఉంది. కాలువకు నీరు వస్తే భూగర్భ జలాలు చుట్టుపక్కల ప్రాంతంలో బాగా పెరుగుతాయి. దీనికి పరిష్కారం కాలువ పూడిక తీయడమేనని గ్రామస్థులు, యువకులు, పెద్దలు భావించారు. రూ.20వేలు వసూలు చేసి


బాగుపడిన ఎత్తిపోతల పథకం కాలువ

పొక్లెయిన్‌తో సుమారు కిలోమీటరు పరిధిలోని కాలువలోని పూడికను తీయించారు. కాలువకు నీరు ఇవ్వాలని కోరుతున్నారు. ఈ విషయమై చినగంజాం ఎత్తిపోతల పథకం నిర్వాహకులు తుమ్మలపెంట సీతారామయ్య, అక్కల రామకృష్ణారెడ్డిలను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ప్రజలకు అవసరం అయినందున త్వరలో పూడిక తీసిన ప్రాంతానికి నీటిని ఇస్తామని తెలిపారు.

ఈనాడు మీతోడు

మీ సమస్య ఏదైనా దాని పరిష్కారానికి మీకు 'ఈనాడు' తోడుగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా మీరు ఎదుర్కొంటున్న సమస్య, మీ పేరు, గ్రామం తెలుపుతూ మాకు ఫోన్ చేయడమే. సంబంధిత అధికారి దృష్టికి మీ ఇబ్బందిని తీసుకెళ్లి ఆయన సమాధానాన్ని పత్రికలో ప్రచురిస్తాం.

ఫోన్ చేయాల్సిన నంబర్లు:

పర్చూరు	8008574100
ఇంకొల్లు	8008574102
చినగంజాం	8008574103
మార్టూరు, యద్దనపూడి	8008574106

స్వర్ణలో గ్రామ సభ

❑ భారీగా అందిన అర్జీలు

స్వర్ణ (కారంచేడు) న్యూస్‌టుడే: జన్మభూమి మా ఊరు సభలో 238 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ సీహెచ్.రమేష్ తెలిపారు. కారంచేడు మండలం స్వర్ణలో మంగళవారం సర్పంచి కట్టా లక్ష్మణబాబు అధ్యక్షతన జన్మభూమి సభ జరిగింది. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అధికారులు వివరించారు. 23 మందికి కొత్తగా రేషను కార్డులు ఎంపీపీ మాదాసు మరియమ్మ పంపిణీ చేశారు. తాజాగా పింఛను, రేషను కార్డులు, ఇంటి నివేశన స్థలాలు, తదితర పథకాల కోసం 238 అర్జీలు ప్రజలు అధికారులకు అందజేశారు. ఎంపీడీవో ఉమ, వ్యవసాయాధికారిణి నక్కా ప్రవీణ, గృహనిర్మాణ శాఖ ఏఈ రాజశేఖర్, పంచాయతీరాజ్ ఏఈ ఆదినారాయణ, ఉపాధి ఏపీవో లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా ఆరుద్రాభిషేకం


పర్చూరు భీమేశ్వరస్వామి ఆలయంలో ఆరుద్రాభిషేకం

పర్చూరు, న్యూస్‌టుడే: పరమేశ్వరుని జన్మనక్షత్రం సందర్భంగా ఆరుద్రాభిషేకం సోమవారం అర్ధరాత్రి నుంచి శాస్త్రోక్తంగా నిర్వహించారు. పర్చూరు భీమేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి తైలాభిషేకం చేశారు. అనంతరం పంచామృతాలు, విభూదితో అభిషేకాదులు నిర్వహించారు. పరమేశ్వరునికి విశేష అలంకరణ చేశారు. పర్చూరు మండలంలోని చెరుకూరు, గర్నెపూడి, నాగులపాలెం, తదితర గ్రామాల్లోనూ వేడుకలు జరిగాయి. మంగళవారం వేకువజామునే భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు చేయించుకున్నారు.

ఘనంగా శివముక్కోటి పూజలు

పెదగంజాం, (చినగంజాం): శివముక్కోటి పూజలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పెదగంజాం శివాలయంలో పూజారి శ్రీనివాసశర్మ సమక్షంలో జరిగిన పూజల్లో కోడూరి సుబ్బారావు దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవస్థాన ట్రస్టీలు మార్ని శ్రీరామమూర్తిరెడ్డి, గాలి బ్రహ్మారెడ్డి, ఈవో ఈ.మధుసూదనరావు, వేణు, వేమూరి మురళీకృష్ణ, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. చినగంజాంలోని గంగాసమేత చిదంబరేశ్వరాలయంలో శివముక్కోటి సందర్భంగా స్వామివారికి అభిషేక పూజలు ఘనంగా జరిగాయి. పూజల్లో స్థానిక భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.


పెదగంజాం: శివాలయంలో ముక్కోటి పూజలు


కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

సుమలతకు సావిత్రిబాయి పూలే పురస్కారం


మేడికొండ సుమలత

గంగవరం(ఇంకొల్లు)న్యూస్‌టుడే: గంగవరం వలేటి కృష్ణయ్య ఉన్నత పాఠశాల సైన్స్ టీచర్ మేడికొండ సుమలత సావిత్రిబాయి పూలే పురస్కారానికి ఎంపికయ్యారు. ఏపీ సర్వశిక్ష అభియాన్ గత సంవత్సరం నుంచి విద్యారంగానికి ఉత్తమ సేవలు అందించిన వారిని ఎంపిక చేసి పురస్కారాలు అందజేస్తోంది 2016-17 సంవత్సరానికి ప్రకాశం జిల్లా నుంచి సుమలతను ఎంపిక చేశారు. బుధవారం విశాఖపట్నంలో జరిగే ప్రభుత్వ కార్యక్రమంలో సుమలత పురస్కారం అందుకోనున్నారు.

పదో తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్ష

పర్చూరు, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులకు ఈ నెల 5వ ప్రతిభా పరీక్ష నిర్వహిస్తున్నట్లు భవనం అంజిరెడ్డి, తులాబందుల రంగసాయి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ భవనం శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ జి.రత్నకుమారి తెలిపారు. పర్చూరులోని జూనియర్ కళాశాల ప్రాంగణంలో మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. అనంతరం వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కార్యక్రమం జరుగుతుందన్నారు. పరీక్ష రాసే విద్యార్థులకు ప్యాడ్, కలం ఉచితంగా అందజేస్తామన్నారు. అత్యధిక మార్కులు సాధించిన పది మందికి నగదు బహుమతులు అందజేస్తామని చెప్పారు. ప్రతి పాఠశాల విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు ఇస్తామని ప్రకటించారు. అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు.

తెరపై ఈనాడు

పర్చూరు: భాస్కర్: ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి , శేషుమహల్: ఒక్క క్షణం , **చినగంజాం:** అన్నపూర్ణ- మార్నింగ్‌షో, ఫస్ట్‌షో: హలో మ్యాట్నీ, సెకెండ్‌షో : ఎంసీఏ **ఇంకొల్లు: అలంకార్:** 2 కంట్రీస్, **రామకృష్ణ:** ఎంసీఏ, **చెంచులక్ష్మి:** ఒక్క క్షణం

గ్యాస్ సమాచారం

పర్చూరు: 29.12.17; **చినగంజాం: ఇండేన్ గ్యాస్:** 02.01.18; **ఇంకొల్లు: ఇండేన్ గ్యాస్:** 1.1.18. **మార్టూరు:** ఇండేన్ గ్యాస్ 29.12.17, భారత్ గ్యాస్ 29.12.17

మార్టూరు మార్కెట్ సమాచారం

మార్టూరు: కూరగాయల మార్కెట్‌లో మంగళవారం రైతుల నుంచి 10 కిలోల కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. వంకాయలు (130 -150), బెండకాయలు (180 -230), దొండకాయలు (90- 100), కాకరకాయలు (180-200), గోరుచిక్కుళ్లు (140- 160), బీరకాయలు (160-200), క్యారెట్ (270-300), బీట్‌రూట్ (200-230), క్యాబేజి (80-100), క్యాలీఫవర్ (100-120), మిర్చి (120-190), మునగకాయలు (1200-1300), పొట్లకాయలు (100-130), బంగాళదుంపలు (100-120), ఉల్లిపాయలు (300-330), టమాటా (26 కిలోలు రూ. 100- 150), దోసకాయలు (50 కిలోలు రూ.500-6000), సొరకాయ (ఒకటి రూ.4- 6).

నిబద్ధతతో పనిచేస్తే గుర్తింపు


జానీబాషా దంపతులను సన్మానిస్తున్న రోటరీ ప్రతినిధులు

ఇంకొల్లు, న్యూస్‌టుడే: వృత్తిలో నిబద్ధతతో పనిచేసిన వారికి తగిన గుర్తింపు, గౌరవం లభిస్తాయని రోటరీక్లబ్ ఆఫ్ ఇంకొల్లు సెంట్రల్ అధ్యక్షుడు షేక్ మస్తాన్‌బాబ(హన్ను) అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా స్థానిక రోటరి గంగ కార్యాలయంలో జరిగిన రోటరీ కుటుంబ సమ్మేళన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత 15 సంవత్సరాలుగా రోటరీ క్లబ్ ఆఫ్ ఇంకొల్లు సెంట్రల్ పలు సేవా కార్యక్రమాలను నిర్వహించిందన్నారు. ముఖ్యంగా రూ.70 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన రోటరి గంగ పథకం 24 గంటలు నిర్విరామంగా పనిచేస్తూ ఇంకొల్లు ప్రాంత ప్రజల దాహార్తి తీర్చుతోందన్నారు. రూ.8 లక్షల వ్యయంతో స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం జరిగిందన్నారు. స్థానిక బస్‌స్టేషన్‌లో ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు శీతల జలం అందుబాటులో ఉంచామన్నారు. కార్యదర్శి రాఘవరాజు కార్యదర్శి నివేదిక సమర్పించారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉత్తమ విద్యారంగ వార్తాకథన పురస్కార గ్రహీత షేక్ జానీ బాషాను క్లబ్ పక్షాన సన్మానించి జ్ఞాపికను అందజేశారు. రోటరి ప్రతినిధులు డాక్టర్ రాజగోపాలరావు శోభారాణి, డాక్టర్ శ్రీకృష్ణమూర్తి విజయలక్ష్మి, మద్దినేని, కమలేశ్వరరావు, ప్రసాద్, సాంబశివరావు, కమలేశ్వరరావు, డాక్టర్ బీరం, రామమోహనరావు, రామకృష్ణ సత్యనారాయణ, పాల్గొన్నారు.

కృత్రిమ అవయవాల ఏర్పాటుకు ప్రత్యేక శిబిరం

పర్చూరు: కృత్రిమ అవయవాల పరికరాలు అమర్చేందుకు బెంగళూరులో ఉచిత శిబిరం రోటరీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పి.చంద్రశేఖరరావు, పాబోలు వెంకటేశ్వర్లు తెలిపారు. 3వ తేదీ నుంచి 9 వరకూ శిబిరం కొనసాగుతుందని, అవసరమైన వారు పాల్గొనవచ్చన్నారు. దివ్యాంగులకు ప్రయాణ ఖర్చులను పర్చూరు రోటరీక్లబ్ సమకూరుస్తుందని, వసతిని బెంగళూరు రోటరీక్లబ్ వారు ఏర్పాటు చేస్తారని పేర్కొన్నారు. శిబిరానికి వెళ్లదలచిన వారు వివరాలు అందజేస్తే అందుకు ఏర్పాట్లు చేస్తామని చంద్రశేఖర్‌రావు తెలిపారు. జైపూర్‌కు చెందిన శ్రీభగవాన్ మహవీర్ వికలాంగ సాహిత్య సమితి సౌజన్యంతో శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

దుద్దుకూరులో వాలీబాల్ పోటీలు

దుద్దుకూరు(ఇంకొల్లు) న్యూస్‌టుడే: జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సహకారంతో ఘట్టమనేని యువజన సంఘం ఆధ్వర్యాన దుద్దుకూరులో ఈనెల 12నుంచి 15వరకు జిల్లాస్థాయిలో వాలీబాల్ పోటీలు జరుపుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీలో గెలుపొందే నాలుగుజట్లకు వరుసగా రూ. 20,000, 15,000, 10,000, 5,000లను బహుమతులుగా అందజేస్తారు. వివరాలకు 995151 9519 కు సంప్రదించాలి.

సంతనూతలపాడు


ఉపకార వేతనాల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్న ఛైర్మన్ రాఘవరావు

సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి'

చీమకుర్తి, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని చీమకుర్తి నగర పంచాయితీ ప్రత్యేకాధికారి రామ్మోహన్‌రావు, ఛైర్మన్ కౌత్రపు రాఘవరావు పేర్కొన్నారు. నగర పంచాయితీ పరిధిలోని 1, 2 వార్డుల్లో మంగళవారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఆయా వార్డుల కౌన్సిలర్లు ఎస్.ఏడుకొండలు, గొల్లపూడి కోటేశ్వరరావు సభలకు అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ రేషన్‌కార్డులు, పింఛన్లు, వివిధ వర్గాలకు ఉపకార వేతనాలు, చంద్రన్న బీమా తదితర అంశాలపై సభల్లో చర్చిస్తున్నట్లు తెలిపారు. ఆయా సమస్యలపై ప్రజల నుంచి అందే వినతులను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా మెప్మా ద్వారా విద్యార్థులకు ఉపకార వేతనాల ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. చంద్రన్న బీమా కార్డులు పంపిణీ చేశారు. కమిషనర్ బి.శ్రీనివాసులు, వైస్ ఛైర్మన్ గంగాధరరావు, గొల్లపూడి సుబ్బారావు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

- ఇలపావులూరు, పిడతలపూడి , రామచంద్రాపురం గ్రామాల్లో మంగళవారం జన్మభూమి, మా ఊరు గ్రామ సభలు జరిగాయి. ఆయా గ్రామాల సర్పంచులు మణిమేల లక్ష్మి, రమణయ్య, బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. ఇలపావులూరులో 26, పిడతలపూడిలో 5, రామచంద్రాపురంలో 13 దరఖాస్తులు అందాయి. ఎంపీపీ మేదరమెట్ల ఈశ్వరమ్మ శ్రీనివాసరావు, తహసీల్దారు యు.అశోక్‌వర్ధన్, ఎంపీడీవో కె.కుసుమ కుమారి, ఎంపీటీసీ సభ్యులు కె.పెదబ్రహ్మయ్య, భాస్కర్‌రెడ్డి వివిధ విభాగాల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



ఇలపావులూరు సభలో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి ఎంపీడీవో కుసుమ కుమారి

పండ్లు పంపిణీ

చీమకుర్తి, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని చీమకుర్తిలోని ఎస్.కె.ఆర్.బధిరుల, లయన్స్ అంధుల పాఠశాలల్లో అభయ కళారాధన, ఆర్డీఎఫ్ సంస్థల ఆధ్వర్యంలో మంగళవారం వేర్వేరుగా పండ్లు పంపిణీ చేశారు. నగర పంచాయతీ వైస్ ఛైర్మన్ గంగాధరరావు, చలువాది బదరీనారాయణ, మద్దాళి మాధవరావు, మారం రామిరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, సత్యనారాయణ, రవితేజ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

అమ్మనబ్రోలు (నాగులుప్పలపాడు), న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా తెదేపా ప్రభుత్వం పాలన సాగిస్తుందని పార్టీ నియోజకవర్గ బాధ్యుడు బీఎన్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం... అమ్మనబ్రోలు, కనపర్తిలో జన్మభూమి- మాఊరు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా... పింఛను మొత్తం అయిదు రెట్లు పెంచి అందజేయడంతో పాటు డ్వాక్రా, రైతు రుణమాఫీ చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదన్నారు. అన్ని సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేస్తున్నారన్నారు. ఎంపీపీ వీరయ్య చౌదరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా ముఖ్యమంత్రి చంద్రబాబు పని చేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు పింఛను కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ముందుగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం ఉపకార వేతనాలు, కొత్త రేషన్ కార్డులు, చంద్రన్న సరకులను పంపిణీ చేశారు. చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. సర్పంచులు అజ్జం సరోజని, చాట్ల నారాయణ, ఎంపీటీసీ సభ్యులు కొమరగిరి రమాదేవి, కావూరి సుబ్బమ్మ, చాట్ల చిట్టెమ్మ, ఎంపీడీవో కవితా చౌదరి, తహసీల్దారు సుజాత, పలుశాఖాధికారులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.


చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

రెవెన్యూ అధికారులపై ఫిర్యాదులు

మండల రెవెన్యూ కార్యాలయంలో ఒక్కో పనికి ఒక్కో రేటును నిర్ణయించి వీఆర్వో వసూలు చేస్తున్నారని కనపర్తి గ్రామస్థులు సభలో ఫిర్యాదు చేశారు. రాజకీయ నాయకులు చెబితేనో, డబ్బులు ఇస్తేనో కానీ ఏ చిన్న పని కూడా కావడం లేదని ఆరోపించారు. వీఆర్వో ఎప్పుడూ అందుబాటులో ఉండడం లేదని... పాస్‌పుస్తకాలు, ఏ ధ్రువపత్రాలు అవసరమైనా ఒక్కో ధర నిర్ణయించి వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. అధికారులు సైతం వీరికి వంత పాడుతున్నారని ఆరోపించారు. ఆన్‌లైన్ నమోదుకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని... దీంతో బ్యాంకు రుణాలు పొందలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. ఈ మేరకు అర్జీ అందజేశారు. స్పందించిన విజయ్‌కుమార్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పేర్కొన్నారు.


ఉపకార వేతన మంజూరు పత్రాలు అందజేస్తున్న బీఎన్ విజయ్‌కుమార్, ఎంపీపీ వీరయ్య చౌదరి

పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు

మంగమూరు (సంతనూతలపాడు): తెదేపా ప్రభుత్వ హయాంలో పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీపీ మాదాల అనిత పేర్కొన్నారు. మంగళవారం... మంగమూరు, కామేపల్లివారిపాలెంలో నిర్వహించిన జన్మభూమి- మాఊరు గ్రామసభల్లో మాట్లాడారు. గ్రామ సభల్లో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని... ఎటువంటి సమస్యలకైనా ఇక్కడ పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. జడ్పీటీసీ సభ్యుడు తన్నీరు శ్రీనివాసరావు మాట్లాడారు. చంద్రన్న సరకులు, నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ప్రత్యేక అధికారి మురళీకృష్ణ, తహసీల్దారు నీలకంఠేశ్వరరావు, సూపరింటెండెంట్ దేవసేనకుమారి, సర్పంచి కామేపల్లి పుష్పావతి, నాయకులు మాదాల రమేష్, నల్లూరి నారాయణరావు, వెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షుడు ఎర్రమనేని వెంకటేశ్వర్లు, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.


సరకులు అందజేస్తున్న ఎంపీపీ అనిత, జడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, ప్రత్యేక అధికారి మురళీకృష్ణ

గ్రామసభలు... పరిష్కార వేదికలు

కొలసనకోట (మద్దిపాడు), న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామసభలను... స్థానిక సమస్యలకు సంబంధించి పరిష్కార వేదికలుగా వినియోగించుకోవాలని ఎంపీడీవో సీహెచ్ కృష్ణ తెలిపారు. మండలంలోని కొలసనకోట, వెల్లంపల్లి గ్రామాల్లో జన్మభూమి మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఆయా సమస్యలను సభల్లో తెలియజేస్తే వాటి పరిష్కారానికి యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. ఇన్‌ఛార్జి తహసీల్దారు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భూ సమస్యలను సైతం గ్రామ సభల్లో పరిష్కరిస్తామన్నారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. ముగ్గుల పోటీలు నిర్వహించారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కొలసనకోటలో 29, వెల్లంపల్లిలో 31 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు, నాయకుడు ప్రసాద్, సర్పంచి శివమ్మ, మండలస్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో సీహెచ్ కృష్ణ


శాస్త్రీయ నృత్య ప్రదర్శనలో చిన్నారులు

పథకాల సద్వినియోగంతోనే అభివృద్ధి

పేర్నమిట్ట (సంతనూతలపాడు), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని... అభివృద్ధి చెందాలని ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ పేర్కొన్నారు. పేర్నమిట్ట పంచాయతీ కార్యాలయంలో జన్మభూమి- మా ఊరు గ్రామసభను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పథకాల అమలుతో ప్రభుత్వం అన్ని వర్గాలవారికి అండగా నిలుస్తోందన్నారు. పేదలకు ఎన్టీఆర్ గృహాలను అందజేస్తోందని వివరించారు. తెదేపా నాయకులు కరిచేటి శ్రీనివాసరావు మాట్లాడుతూ... పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు అహరహరం కృషి చేస్తున్నారన్నారు. అనంతరం స్థానికుల నుంచి అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంఈ సుందరరామిరెడ్డి, ఏఈ వెంగలదాసు, జన్మభూమి కమిటీ సభ్యులు పత్తిపాటి వెంకటేశ్వర్లు, తన్నీరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కరిచేటి శ్రీనివాసరావు


దీక్షలో కూర్చున్న నాయకులు

మాదిగలకు న్యాయం చేయాలి

మద్దిపాడు, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేపట్టి మాదిగలకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు వెంకట్రావు తెలిపారు. మంగళవారం... స్థానిక తహసీల్దారు కార్యాలయం ఆవరణలో ఎస్సీ వర్గీకరణ కోరుతూ నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు హామీ ఇచ్చినా ఆ దిశగా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. త్వరలో జరగనున్న పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించాలని కోరారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు విజయరాజు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు పోరు ఆగదన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్‌బీఐలో ఆధార్ సేవలు

సమతానగర్, న్యూస్‌టుడే: స్థానిక ఎస్‌బీఐ ప్రధాన శాఖలో మంగళవారం ఆ సంస్థ రీజినల్ మేనేజరు పి.కృష్ణమూర్తి ఆధార్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ ప్రధాన శాఖ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎ.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆధార్ కార్డుల్లోని తప్పులను సవరించుకునేందుకు, కొత్త ఆధార్‌కార్డులు పొందేందుకు వినియోగదారులు ఈ కేంద్రాన్ని వినియోగించుకోవచ్చన్నారు. కొత్త ఆధార్‌ను ఉచితంగా పొందవచ్చని, మార్పులు చేర్పులకు రూ. 30 వసూలు చేస్తారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్లు కె.జానకిరామయ్య, నాగరాజు, ఆధార్ పర్యవేక్షకులు రాజశేఖర్, డైరెక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సంతనూతలపాడు

మంత్రి రాకతోనైనా సమస్యలు తీరేనా...?


నగర పంచాయతీ భవనం కోసం ప్రతిపాదించిన స్థలం

న్యూస్‌టుడే - చీమకుర్తి

రాష్ట్ర పురపాలక శాఖామంత్రి పి.నారాయణ మొట్టమొదటి సారిగా చీమకుర్తి వస్తున్నారు. ఆ సందర్భంగానైనా... ఏళ్ల తరబడి నెలకొన్న సమస్యలకు పరిష్కారం దొరుకుతుందేమోనని పట్టణ ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. మేజరు పంచాయతీగా ఉన్న చీమకుర్తి నగర పంచాయతీగా రూపాంతరం చెంది నాలుగేళ్లు పూర్తవుతోంది. అయినా ఆ మేరకు పట్టణ వాసులకు వసతులు అందుబాటులోకి రాలేదు. పలు కీలకమైన ప్రతిపాదనలకు ప్రభుత్వం నుంచి ఆమోదం లభించలేదు. ఈ నేపథ్యంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో పాల్గొనేందుకు మంత్రి నారాయణ బుధవారం వస్తున్నారు. నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి... పరిష్కారం దిశగా మంత్రి చొరవచూపాలని పట్టణ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

ఇవీ ప్రధాన సమస్యలు...

- నగర పంచాయితీ ఏర్పాటై నాలుగేళ్లు గడుస్తున్నా పూర్తిస్థాయిలో డంపింగ్ యార్డు అందుబాటులోకి రాలేదు. డంపింగ్ ఏర్పాటుకు గత కొన్నేళ్లుగా స్థల పరిశీలన కొనసాగుతూనే ఉంది. ప్రస్తుతం ఉన్న కొద్ది పాటి స్థలంలోనే వ్యర్థాలను పోస్తుండడంతో... తరచూ అది నిండి ఇబ్బందులు తప్పడం లేదు.
- నగర పంచాయతీ కార్యాలయం నూతన భవన నిర్మాణానికి రూ.50 లక్షలు కేటాయించారు. ఇప్పటికీ స్థల వ్యవహారం కొలిక్కిరాక పనులు ప్రారంభం కాలేదు. ప్రస్తుత కార్యాలయానికి దక్షిణం వైపుగా ఉన్న రెవెన్యూ స్థలాన్ని నూతన భవనం కోసం ప్రతిపాదించారు. ఆ దస్త్రం ఇప్పటికీ ఆయా శాఖల మధ్య చక్కెర్లు కొడుతూనే ఉంది తప్ప... ఇంతవరకు స్థలం బదలాయింపునకు నోచుకోలేదు.
- చెంతనే సాగర్ కాలువ పారుతున్నా చీమకుర్తిలోని 60 శాతం మందికి పైగా ప్రజలకు బావి నీరే దిక్కవుతోంది. రామతీర్థం జలాశయం నుంచి పట్టణానికి నేరుగా తాగునీటి సరఫరా చేపట్టేందుకు సిద్ధం చేసిన ప్రతిపాదనలు ఆమోద దశలో ఉన్నాయి. ఈ విషయమై మంత్రి తగిన చొరవ చూపి... సాధ్యమైనంత త్వరగా నీటి పథకం పనులు కార్యరూపం దాల్చేలా చూడాలని పట్టణవాసులు ఆకాంక్షిస్తున్నారు.
- గెలాక్సీపురిలో ఇంత వరకు కూరగాయలు, మాంసం మార్కెట్‌లు లేవు. రోటరీక్లబ్ ఆధ్వర్యంలో నిర్మించిన కూరగాయల మార్కెట్ ప్రారంభించి నెలలు కావస్తున్నా... ఇప్పటికీ వినియోగంలోకి తీసుకు రాలేదు. ఈ సముదాయాన్ని వినియోగంలోకి తీసుకు రావడంతో పాటు... మాంసం మార్కెట్ నిర్మాణం దిశగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.
- చీమకుర్తి ఆసుపత్రి స్థాయిని పెంచి సామాజిక ఆరోగ్య కేంద్రంగా మార్చారు. స్థాయి పెంచారు తప్ప ఆ మేరకు వైద్యులు అందుబాటులో లేని పరిస్థితి. ఆరుగురు ఉండాల్సిన చోట ఇరువురు ఒప్పంద వైద్యులతో కాలం నెట్టుకు వస్తున్నారు. వైద్యులు, సిబ్బంది కొరత తీర్చడంతో పాటు వసతులు సరిగా లేక పేదలకు తగిన రీతిలో ప్రభుత్వ వైద్యసేవలు అందడం లేదు. ఈ సమస్యలన్నీ ఏళ్లుగా చీమకుర్తిని వేధిస్తున్నాయి. మంత్రి నారాయణ ప్రత్యేకంగా దృష్టి సారించి... వీటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని పట్టణ వాసులు ఆకాంక్షిస్తున్నారు. ప్రజా ప్రతినిధులూ... ఆయా అంశాలను మంత్రి దృష్టికి గట్టిగా తీసుకువెళ్లాల్సిన అవసరం ఉంది.

నేడు మంత్రి నారాయణ రాక

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి నగర పంచాయితీ పరిధిలో బుధవారం జరిగే జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ హాజరు కానున్నారని ఛైర్మన్ కొత్రపు రాఘవరావు, కమిషనర్ బి.శ్రీనివాసులు తెలిపారు. స్థానిక బోర్డు పాఠశాల ఆవరణలో జరిగే సభలో మంత్రి పాల్గొంటారన్నారు. సభకు పట్టణంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రావిపాటి రాంబాబు, ఎస్.ఆంజనేయులు కోరారు.


సంతనూతలపాడులో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

శివ ముక్కోటి వేడుకలు

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: స్థానిక త్రిపురాంతక స్వామి ఆలయంలో శివ ముక్కోటి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని మహా శివునికి అభిషేకాలు, పార్వతీమాతకు కుంకుమ పూజలు నిర్వహించారు. తూర్పుద్వార దర్శనం, గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ ఎస్.వి.సుబ్బారావు, శిఘాకొల్లి నరసింహస్వామి, శివశంకరరావు కుటుంబీకుల ఆధ్వర్యంలో పూజాదికాలు చేపట్టారు. భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. అర్చకులు ఎస్.బుచ్చిబాబుశర్మ ఆధ్వర్యంలో పూజలు చేపట్టారు. తిరుమలరావు, వెంకటేశ్వరరావు, దేవాదాయశాఖ ప్రతినిధి రవి పాల్గొన్నారు.

చీర్వానుప్పలపాడు (నాగులుప్పలపాడు), న్యూస్‌టుడే: చీర్వానుప్పలపాడులోని ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నాభిషేకాలు చేపట్టారు. అర్చకులు వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో చుండూరి హనుమయ్య, రమాదేవి మరో ఆరుగురు దంపతులు పూజాదికాల్లో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.


చీర్వానుప్పలపాడులో భక్తుల పూజలు

ఉద్యానవనంగా అభివృద్ధి చేయాలి

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తిలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగనం ఆవరణను ఉద్యానంగా అభివృద్ధి చేయాలని సీపీఎం నాయకులు కోరారు. జిల్లా సీపీఎం మహా సభలను పురస్కరించుకొని మంగళవారం... ఆ ప్రాంతంలో శ్రమదానం నిర్వహించి పిచ్చి మొక్కలు తొలగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రాంగణం వెనుక భాగం అపరిశుభ్రంగా మారి... అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతోందన్నారు. ఆర్టీసీ, నగర పంచాయితీ వారు చొరవ చూపి ఆయా సంస్థల సహకారంతో ప్రయాణ ప్రాంగణాన్ని ఉద్యానంగా తీర్చిదిద్దాలన్నారు. పార్టీ నాయకులు కాలం సుబ్బారావు, పూసపాటి వెంకట్రావు, పల్లాపల్లి ఆంజనేయులు, కంకణాల వెంకటేశ్వర్లు, తొట్టెంపూడి రామారావు, బొడ్డు ఓబులేశు, శీలం ఆదినారాయణ, పులి ఓబులరెడ్డి, కోటిరెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.


పిచ్చి మొక్కలు తొలగిస్తున్న దృశ్యం

నట్టల నివారణ మందుల పంపిణీ

మంగమూరు (సంతనూతలపాడు), న్యూస్‌టుడే: పశుపోషకులు జీవాలకు నట్టల నివారణ మందులు తాగించాలని పశుసంవర్ధకశాఖ డీడీ మురళీకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం... మంగమూరులో నిర్వహించిన పశు వైద్య శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలానుగుణంగా పశువుల్లో వచ్చే వ్యాధుల పట్ల పోషకులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం పశువులకు నట్టల నివారణ మందులు తాగించారు. కార్యక్రమంలో తహసీల్దారు నీలకంఠేశ్వరరావు, డాక్టర్ చిరంజీవి, పశువైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

రహదారి విస్తరణలో పగిలిన పైప్‌లైను

● పనులు నిలిపివేసిన స్థానికులు


పైపులైను పగిలిన చోట సిబ్బందితో మాట్లాడుతున్న స్థానికులు

పేర్నమిట్ట (సంతనూతలపాడు), న్యూస్‌టుడే: కర్నూలు రహదారి విస్తరణ పనుల్లో మరోమారు గుత్తేదారు నిర్లక్ష్యం బయటపడింది. పనుల కారణంగా ఎప్పటికప్పుడు బీఎస్ఎన్ఎల్ వైర్లు తెగుతూ.. . అంతర్జాల, ఫోన్ సేవలకు అంతరాయం కలుగుతున్న సంగతి తెలిసిందే. తాజాగా తాగు నీటి పైపులైను పగులగొట్టడంతో స్థానికులు పనులను నిలిపివేశారు. వివరాల్లోకి వెళ్తే... పేర్నమిట్ట పొగాకు బోర్డు ఎదుట ప్రస్తుతం విస్తరణ పనులు చేపడుతున్నారు. పేర్నమిట్ట 40వ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్, ద్వారకా నగర్ ప్రాంతాలకు వెళ్లే తాగునీటి పైపులైను ఇక్కడే ఉంది. తగిన జాగ్రత్తలు పాటించకుండా పనులు చేపట్టడంతో పైపులైను పగిలి... ఆ ప్రాంతవాసులకు ఇబ్బందులు తలెత్తాయి. స్థానికులు వెంటనే అక్కడకు చేరుకుని పనులను నిలిపివేశారు. నీటికోసం అవస్థలు పడుతున్నా... నగరపాలక సంస్థ అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. కనీసం ట్యాంకర్లతోనైనా సరఫరా చేపట్టాలని కోరారు. పేర్నమిట్ట కొండ ప్రాంతం నుంచి ఇక్కడి వరకు రహదారి వెంట పైపులైను ఉందని... ఆ పైపులైను దెబ్బ తింటే అందరికీ ఇబ్బంది తప్పదని పేర్కొన్నారు. ఈ విషయమై పనులు నిర్వహిస్తున్న వారిని అడిగినా తగిన సమాధానం రావడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తగిన చర్యలు చేపట్టి తమకు ఇబ్బందులు లేకుడా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

5న వడ్డెర్ల 'చలో విజయవాడ'

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ ఈ నెల 5న చలో విజయవాడ నిర్వహిస్తున్నట్లు వడ్డెర సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు వేముల రాము అన్నారు. మంగళవారం స్థానిక మాచర్ల రోడ్డులోని వడ్డెర సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని వడ్డెర్లంతా పాల్గొనాలని కోరారు.

యర్రగొండపాలెం

సీపీఎం మహాసభలు జయప్రదం చేయాలి

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: సీపీఎం 12వ మహాసభలు ఈ నెల 8, 9, 10 తేదీల్లో కనిగిరిలో జరుగుతాయని పార్టీ మండల కార్యదర్శి షేక్ అమీర్‌బాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు పాల్గొంటారన్నారు. నియోజకవర్గం నుంచి ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సంక్షేమ పథకాల్లో అవినీతికి తావులేదు

■ వై.పాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే డేవిడ్‌రాజు

■ ఊరూరా 'జన్మభూమి-మా ఊరు' గ్రామసభలు ప్రారంభం



అమానిగుడిపాడులో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే

అమానిగుడిపాడు(యర్రగొండపాలెం), న్యూస్‌టుడే: సంక్షేమ పథకాల అమలులో అధికారులు అవినీతికి పాల్పడితే ఉపేక్షించేది లేదని.. కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్‌రాజు హెచ్చరించారు. మంగళవారం అమానిగుడిపాడులో అయిదో విడత 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గృహనిర్మాణ పథకంలో బిల్లులు చేసేందుకు కమీషన్లు అడుగుతున్నారని.. లేకుంటే బిల్లులు పెట్టడంలేదని పలువురు గ్రామస్థులు ఆరోపించడంతో పైవిధంగా స్పందించారు. గత ప్రభుత్వ హయాంతో ఇళ్ల నిర్మాణంలో భారీగా అవినీతి జరిగిందని.. తెదేపా ప్రభుత్వంలో అలాంటివాటికి తావులేదన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు కృషిచేస్తున్నారని పేర్కొన్నారు. తెదేపా సీనియర్ నాయకుడు మన్నె రవీంద్ర మాట్లాడుతూ.. గ్రామంలోని భూసమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా 6 వేల జనాభా ఉన్న గ్రామంలో నీటి సమస్య శాశ్వత పరిష్కారానికిగాను గురిజేపల్లె నుంచి గ్రామంలోని సంపు వరకు కొత్త పైపులైను వేయాలని గ్రామస్థులు కోరారు. భూముల ఆన్‌లైన్ సమస్యపై రైతులు ఫిర్యాదులు చేశారు. అన్నిసమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలు సీమంతాలు, పౌష్టికాహార వంటకాలు ప్రదర్శించి అవగాహన కల్పించారు. సర్పంచి వడ్లమూడి వరలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు వెంగళరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు మంత్రూనాయక్, ప్రత్యేకాధికారి నరసింహారెడ్డి, ఎంపీడీవో హనుమంతరావు, తహసీల్దారు రత్నకుమారి, నాయకులు జిలాని, వడ్లమూడి లింగయ్య, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.



నల్లగుంట్లలో సంక్రాంతి చంద్రన్న కానుక అందజేస్తున్న ఎంపీపీ ప్రభాకర్ తదితరులు

త్రిపురాంతకంలో...

అన్నసముద్రం(త్రిపురాంతకం), న్యూస్‌టుడే: అర్హులందరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అందిస్తామని ఎంపీడీవో కె.మాణిక్యరావు తెలిపారు. మండలంలోని పాత అన్నసముద్రం, కొత్త అన్నసముద్రం గ్రామాల్లో బుధవారం 'జన్మభూమి-మా ఊరు' గ్రామసభలు నిర్వహించారు. సుస్థిర అభివృద్ధితో పాటు ప్రభుత్వం నిర్దేశించిన పది అంశాలు గురించి అధికారులు వివరించారు. అనంతరం రెండు గ్రామాల్లో ప్రజల నుంచి రేషన్ కార్డులకు, పింఛన్లకు, పక్కా గృహాలకు వచ్చిన అర్జీలతో పాటు పలు వినతులు స్వీకరించారు. కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అంతకు ముందు పాత అన్నసముద్రంలో నిర్వహించిన గ్రామసభలో ఉపాధి హామీ పథకం క్షేత్రసహాయడి గురించి యువకులు కాసేపు అధికారులను నిలదీశారు. కార్యక్రమంలో ఎంపీపీ నీలం చెన్నమ్మ, మండల ప్రత్యేకాధికారి చిన్నబాబు, తెదేపా మండల పార్టీ కన్వీనర్ ఊట్ల సీతారామయ్య, సర్పంచి రఘురాములు, డీసీ ఆంజనేయులు, మాజీ ఎంపీపీ జయప్రకాష్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాలలో...

నల్లగుంట్ల(పెద్దదోర్నాల), న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యమని ఎంపీపీ ఎం.వేదాంత ప్రభాకర్ అన్నారు. మండలంలోని నల్లగుంట్ల, ఎగువ చెర్లోపల్లె గ్రామాల్లో మంగళవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులైన వారందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. నల్లగుంట్ల గ్రామంలో తాగు నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని, అంతర్గత రహదారులు అధ్వానంగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు సభ దృష్టికి తీసుకుని వచ్చారు. స్పందించిన ఆయన రెండు నెలల్లో తాగునీటి సమస్య తీర్చడంతో పాటు సిమెంటు రహదారులు వేయిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నల్లగుంట్లలో 10, ఎగువ చెర్లోపల్లెలో 22 నూతన రేషన్‌కారులతో పాటు సంక్రాంతి చంద్రన్న కానుక అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జయచంద్రారెడ్డి, ఎంపీడీవో బి.శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దారు వేణు, ఎంఈవో బి.మస్తాన్‌నాయక్, సర్పంచి అల్లు శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

పుల్లలచెరువులో...

చాపలమడుగు(పుల్లలచెరువు), న్యూస్‌టుడే: రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని నియోజకవర్గ ఎమ్మెల్యే డేవిడ్‌రాజు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చాపలమడుగులో అయిదో విడత జన్మభూమి-మా ఊరు గ్రామసభను తహసీల్దారు సులోచన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ తీగలేరు టీ5 కాలువ పనులకు త్వరలోనే శంకుస్థాపన చేయనున్నామన్నారు. చాపలమడుగు పంచాయతీలోని సి.కొత్తపల్లి కి బిటి రహదారి, చాపలమడుగులో అంతర్గత సీసీ రహదారులు రూ.2 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాతి కానుకలు పంపిణీ చేశారు. వైద్యాధికారి చంద్రశేఖర్ ఉచిత వైద్యశిబిరం ఏర్పాటుచేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు తక్కువ ఖర్చుతో పౌష్టికాహార పిండివంటలు చేసి ప్రదర్శన ఏర్పాటు చేశారు. చాపలమడుగు గ్రామసభకు 127 అర్జీలు అందాయి. కార్యక్రమంలో తహసీల్దారు సులోచన, ఈవో ఆర్డీ వెంకటరెడ్డి, సర్పంచి సీతారామిరెడ్డి, తెదేపా నాయకులు కోటయ్య, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

పెద్దారవీడులో...

పెద్దారవీడు, న్యూస్‌టుడే: మండలంలోని గుండంచర్ల, కలనూతల గ్రామాల్లో మంగళవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌ఛార్జి తహసీల్దారు రమణారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరూ హాజరై ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఎంఈవో వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ కలసికట్టుగా ఉండి అధికారులతో పనులు చేయించుకోవాలని కోరారు. కలనూతల పంచాయతీలో నూతనంగా రేషన్‌కార్డులకు 50 అర్జీలు వచ్చాయన్నారు. అనంతరం ఐసీడీఎస్ అధికారుల ఆధ్వర్యంలో సీమంతం కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అన్ని శాఖల మండల అధికారులు, సర్పంచులు ఎల్లయ్య, వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యుడు బాలరంగాచారి, జన్మభూమి కమిటీ సభ్యులు రామకృష్ణారెడ్డి, రామిరెడ్డి, కృష్ణారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.



త్రిపురాంతకం: రేషన్‌కార్డును పంపిణీ చేస్తున్న ప్రత్యేకాధికారి చిన్నబాబు, ఎంపీడీవో మాణిక్యరావు నాయకులు



పెద్దారవీడు: జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



చాపలమడుగు జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డేవిడ్‌రాజు, అధికారులు

పాఠశాల తనిఖీ

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: మండలంలోని అమానిగుడిపాడు తూర్పు ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఎంఈవో పి.ఆంజనేయులు తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులు పరిశీలించారు. టీఎల్ఎం నిర్వహణతో విద్యార్థులకు చక్కగా బోధించడాన్ని అభినందించారు. కార్యక్రమంలో హెచ్.ఎం లక్ష్మీరెడ్డి, పరిశీలనకు వచ్చిన ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలు గురుస్వామి, నాగేశ్వరరావు, కృష్ణకుమారి, ఎలిజబెత్‌రాణి, జేమ్సుపాల్, సీఆర్పీలు దుర్గారావు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎంఈవో ఆంజనేయులు

ప్రకటనల్లోనే అభివృద్ధి

◆ ఎస్.ఎన్.పాడు ఎమ్మెల్యే సురేష్ విమర్శ

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: ప్రభుత్వంలో అభివృద్ధి ప్రకటనలకే తప్ప వాస్తవరీతిలో ఎక్కడా ఆ ఛాయలు లేవని సంతనూతలపాడు ఎమ్మెల్యే, వై.పాలెం వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ విమర్శించారు. స్థానిక ఎన్నెస్పీ అతిథి గృహంలో ఆయన మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాకు ఏడుసార్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చినందువల్ల ఎలాంటి ప్రయోజనం చేకూరిందో నాయకులే చెప్పాలని ప్రశ్నించారు. భవిష్యత్తులో సాగర్ ప్రాంత భూముల్లో వరి సాగు ప్రశ్నార్థకంగా మారనుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జన్మభూమి గ్రామ సభల వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. అంతకు ముందు అనారోగ్యంతో మృతి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు పాటిబండ్ల చిన్ననాసరయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట మండల పార్టీ కన్వీనర్ చంద్రమౌలిరెడ్డి, నాయకులు కె.సుబ్బారెడ్డి, ఎస్.పోలిరెడ్డి, వి.కోటిరెడ్డి, డి.గోపాల్‌రెడ్డి, ఆర్.పిచ్చయ్య, జి.బాలకోటిరెడ్డి తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎస్.ఎన్.పాడు ఎమ్మెల్యే సురేష్



గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్డు

సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి

అమానిగుడిపాడు(యర్రగొండపాలెం), న్యూస్‌టుడే: మండలంలోని అమానిగుడిపాడు ప్రధాన సీసీ రోడ్డు ఎట్టకేలకు పూర్తయింది. రూ.3.2 కోట్లతో గ్రామం నుంచి కుంట వరకు వేయాల్సిన రోడ్డులో భాగంగా ఊళ్లో వేయాల్సిన సీసీ రోడ్డు నిర్మాణం జాప్యం చేయడంపై గతంలో 'ఈనాడు' కథనం ప్రచురించింది. దీంతో స్పందించిన పీఆర్ అధికారులు రోడ్డు పనులు పూర్తి చేయించారు. హైస్కూల్ నుంచి ఎస్సీ కాలనీ వరకు దాదాపు కిలోమీటరు మేర రోడ్డు వేశారు. దీంతో గ్రామస్థుల దీర్ఘకాలిక సమస్యకు మోక్షం కలిగింది.

యర్రగొండపాలెం

తెరపై ఈనాడు

యర్రగొండపాలెం పట్టణం: శ్రీవెంకటేశ్వర:(ఎంసీఏ) శ్రీ శ్రీనివాస: (హలో): గాయత్రి: (2 కంట్రీస్)

కొత్త ఏడాదిలోనూ అదే సమస్య!

▶ పింఛన్ల కోసం పండుటాకుల నిరీక్షణ ▶ సర్వర్ సమస్యతో మరింత జాప్యం



అమానిగుడిపాడులో సర్వర్ పనిచేయక ఖాళీగా కూర్చున్న అధికారులు

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: కొత్త ఏడాదిలో పింఛను నగదు తీసుకునేందుకు పండుటాకులకు కష్టాలు తప్పడం లేదు. బ్యాంకుల్లో సరిపడా నగదు లేక ఇవ్వాల్సిన మొత్తంలో కొద్దికొద్దిగా బ్యాంకులు సర్దుబాటు చేస్తుండగా.. వచ్చిన నగదును పంచేందుకు సర్వర్ పనిచేయకపోవడంతో పింఛను పంపిణీ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు.

నగదు కొరత...

బ్యాంకులకు చాలాచోట్ల సరిపడా నగదు సరఫరా లేకపోవడంతో పింఛను సొమ్మును సర్దుబాటు చేస్తున్నారు. ప్రధానంగా వై.పాలెం ఎస్‌బీఐ పరిధిలో ఈ సమస్య నెలకొంది. ఎన్టీఆర్ భరోసా కింద వై.పాలెం మండలంలో 5,941 పింఛన్లకు గాను రూ.65 లక్షలు ఇవ్వాల్సి ఉండగా ఇప్పటివరకు రూ.16 లక్షలే ఇచ్చారు. పుల్లలచెరువు మండలంలో 5,528 పింఛన్లకు రూ.61.65 లక్షలకు గాను రెండు విడతల్లో రూ.21 లక్షలు మాత్రమే పంపిణీ చేశారు. వై.పాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం ఎస్‌బీఐలకు వై.పాలెం బ్యాంకు ప్రధాన బ్రాంచి త్రిపురాంతకం బ్రాంచిలో నగదు అందుబాటులో ఉండడంతో మొత్తం ఇచ్చారు. బ్యాంకుల నుంచి డబ్బు తీసుకోవడం తప్ప జమచేసేవారు లేకపోవడం, ప్రభుత్వం నుంచి నగదు నిల్వలు రాకపోవడంతో కొరత వేధిస్తోందని బ్యాంకు అధికారులు తెలిపారు. నిల్వలను బట్టి విడతలవారీగా సర్దుబాటు చేయాల్సి వస్తోందని వివరిస్తున్నారు. ఈ రెండు మండలాలకు ఇంకా రూ.89 లక్షలు చెల్లింపులు చేయాల్సి ఉంది.

సర్వర్ సమస్య...

ఇచ్చిన కొద్దిపాటి నగదును లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు ఎన్టీఆర్ భరోసా సర్వర్ సరిగా పనిచేయడం లేదు. వై.పాలెం మండలంలో మంగళవారం నాటికి 27, పుల్లలచెరువు మండలంలో 16 శాతం మాత్రమే పంపిణీ జరిగింది. దీంతో ఎప్పటిలాగానే పింఛను వస్తున్న పండుటాకులు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఒకవేళ సర్వర్ సమస్య తీరినా లబ్ధిదారులకు ఇచ్చేందుకు అధికారుల వద్ద నగదులేని పరిస్థితి నెలకొంది. ఉన్నతాధికారుల స్పందించి చర్యలు తీసుకుంటే మినహా సకాలంలో పింఛను సొమ్ము అందే పరిస్థితి కనిపించడం లేదు.



పింఛన్ల కోసం నిరీక్షిస్తున్న వృద్ధులు

ఈనాడు మీతోడు

మీ సమస్య ఏదైనా దాని పరిష్కారానికి మీకు 'ఈనాడు' తోడుగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా మీరు ఎదుర్కొంటున్న సమస్య, మీ పేరు, గ్రామం తెలుపుతూ మాకు ఫోన్ చేయడమే. సంబంధిత అధికారి దృష్టికి మీ ఇబ్బందిని తీసుకెళ్లి ఆయన సమాధానాన్ని పత్రికలో ప్రచురిస్తాం.

ఫోన్ చేయాల్సిన నంబర్లు:

యర్రగొండపాలెం పట్టణం	8008574129
యర్రగొండపాలెం	8008552658
త్రిపురాంతకం	8008574130
పెద్దదోర్నాల	8008574131
పుల్లలచెరువు	8008574133
పెద్దారవీడు	9949474048



చంద్రన్న కానుకలను కార్డుదారులకు పంపిణీ చేస్తున్న సర్పంచి కృష్ణయ్య, తెదేపా నాయకులు

చంద్రన్న కానుకల పంపిణీ

పుల్లలచెరువు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్రాంతి చంద్రన్న కానుకలను రేషన్‌కార్డుదారులకు ఎమ్మెల్యే డేవిడ్‌రాజు పంపిణీ చేశారు. మంగళవారం పుల్లలచెరువు కమ్మవారిపల్లె చౌకదుకాణంలో కార్డుదారులకు చంద్రన్న కానుకలను ఉచితంగా ఆయన పంపిణీ చేశారు. అదే విధంగా స్థానిక చౌకదుకాణం-1లో మంగళవారం ఉదయం సర్పంచి వేముల కృష్ణయ్య, వీఆర్వో రామయ్య కార్డుదారులకు సంక్రాంతి కానుకలు అందించారు. కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు కోటయ్య, బాదరయ్య, లక్ష్మీనారాయణ, భాస్కరరావు, హనుమంతరావు, కె.కుమార్, బి.ఓబులు, తదితరులు పాల్గొన్నారు.

11 వరకు ఆటల పోటీలు

గొల్లపల్లి(త్రిపురాంతకం), న్యూస్‌టుడే: జన్మభూమి-మా ఊరు గ్రామసభల సందర్భంగా ఈ నెల 11 వరకు పాఠశాలలో ఆటల పోటీలను నిర్వహిస్తామని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ.సుబ్బారావు తెలిపారు. మండలంలోని గొల్లపల్లి జడ్పీ పాఠశాలలో మంగళవారం ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వాలీబాల్ పోటీలు హోరాహోరీగా జరిగాయి. ఉపాధ్యాయుడు కోటి నాగులు అందించిన మొక్కలను ఆవరణలో నాటి నీళ్లు పోశారు. కార్యక్రమంలో వీఆర్వో కృష్ణారెడ్డి, పీఈటీ బాలరాజు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



క్రీడల పోటీలను ప్రారంభిస్తున్న వీఆర్వో కృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు

ఎగువ చెర్లోపల్లెలో పశువైద్య శిబిరం

ఎగువచెర్లోపల్లె(పెద్దదోర్నాల), న్యూస్‌టుడే: మండలంలోని ఎగువ చెర్లోపల్లె గ్రామంలో మంగళవారం పశువైద్య శిబిరం జరిగింది. కార్యక్రమంలో పశు సంవర్ధకశాఖ డీడీ మహేశ్వరుడు పాల్గొని పశుపోషకులకు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశువైద్యుడు రాము తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సెలవులు లేవు

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: జన్మభూమి-మా ఊరు కార్యక్రమం సందర్భంగా మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సెలవులు ఇవ్వడం కుదరదని ఎంఈవో ఆంజనేయులు తెలిపారు. మంగళవారం స్థానిక విద్యావనరుల కేంద్రంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. విద్యార్థులకు వ్యాసరచన, డిబెట్, నాటిక పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయాలని కోరారు.

తెదేపాతోనే గ్రామాభివృద్ధి

అమానిగుడిపాడు (యర్రగొండపాలెం): గ్రామాలను అన్నివిధాలా అభివృద్ధి దిశగా నడిపించడం తెదేపా ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే డేవిడ్‌రాజు అన్నారు. మంగళవారం అమానిగుడిపాడు గ్రామంలో ఇంటింటికీ తెదేపా కార్యక్రమం నిర్వహించారు. ఈ ఏడాది చివరినాటికి ప్రతి మారుమూల గ్రామంలోనూ పూర్తిస్థాయిలో సిమెంటురోడ్లు నిర్మించడం లక్ష్యంగా పనులు జరుగుతున్నాయని తెలిపారు. డాక్టర్ రవీంద్ర మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీకి పట్టుకొమ్మలాంటి గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తామన్నారు. సాగర్‌నీటి పైప్‌లైన్ నిర్మాణానికి నెలరోజుల్లో శంకుస్థాపన చేస్తామని హామీఇచ్చారు. ఈ సందర్భంగా రూ.10 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు ఎస్కే జిలాని, జడ్పీటీసీ సభ్యుడు మంత్రూనాయక్, సర్పంచి వరలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు వెంగళరెడ్డి, నాయకులు సత్యనారాయణగౌడ్, మహేష్‌నాయుడు, వడ్లమూడి లింగయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



సీసీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే డేవిడ్‌రాజు, రవీంద్ర

గ్యాస్ సమాచారం

యర్రగొండపాలెం పట్టణం: స్థానిక భవాని హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో సిలిండర్ బుక్ చేసుకున్న వారికి బుధ, గురువారాల్లో సిలిండర్ సరఫరా చేయనున్నట్లు నిర్వాహకులు మహేశ్వరరెడ్డి తెలిపారు. **పెద్దదోర్నాల:** స్థానిక శివమణికంఠ భారత్ గ్యాస్ ఏజెన్సీ వినియోగదారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వెంటనే సిలిండర్ సరఫరా చేయనున్నట్లు నిర్వాహకులు రావిక్రింది లక్ష్మీనరసింహారావు తెలిపారు. **పుల్లలచెరువు:** శ్రీ శ్రీనివాస భారత్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలోని వినియోగ దారులు రీఫిల్లింగ్ కోసం సిలిండర్ బుక్ చేసుకున్న వెంటనే సిలిండర్ సరఫరా చేస్తున్నట్లు నిర్వాహకులు శ్రీనివాసరావు తెలిపారు. **త్రిపురాంతకం:** స్థానిక త్రిపుర ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల ఒకటి వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తామని నిర్వాహకులు ఎం.బాలగురవారెడ్డి తెలిపారు.

పెద్దారవీడు: స్థానిక జయదీప్ భారత్‌గ్యాస్ ఏజెన్సీలో వినియోగదారులకు గ్యాస్ బుక్ చేసుకున్న వెంటనే సిలిండర్ పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

జన్మభూమిపై అవగాహన ప్రదర్శన

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: ఈ నెల 11 వరకు జరుగు జన్మభూమి గ్రామసభలపై స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా 'సంక్షేమం సంతోషం సంతృప్తి' అంశంపై అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ఇంటింటికి వెళ్లి పథకాలను గురించి వివరించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అంతకు ముందు కళాశాలలో జన్మభూమి ప్రతిజ్ఞ చేసి గ్రామంలో ప్రధాన వీధుల వెంట ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం సమన్వయకర్త ఎన్.కాశింపీరా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వై.పాలెం: కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు గ్రామస్థులు

రాష్ట్ర ప్రగతికి కృషి చేద్దాం

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రగతి కృషి చేస్తామని విద్యార్థులు మంగళవారం జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సైమన్ విక్టర్ ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు ఎమ్మార్సీ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అక్కడ మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జవహర్‌నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు.

పుల్లలచెరువు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని ఎంఈవో రామ్‌సింగ్ పేర్కొన్నారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో మంగళవారం ప్రధానోపాధ్యాయుల సమావేశాన్ని ఆయన నిర్వహించి విద్యార్థులకు నిర్వహించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు.



త్రిపురాంతకంలో ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం సాయంత్రం స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో విద్యార్థులు, రైతులు, గ్రామస్థులకు కుటుంబ వికాసం.. సమాజ వికాసంపై అవగాహన కార్యక్రమం జరిగింది. స్థానిక వీఆర్వో ఎస్కే బడేసాహెబ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. స్థానిక డేవిడ్‌మేరి ఉన్నత బాలికల పాఠశాలకు చెందిన బాలికలచే స్వచ్ఛభారత్‌పై డిబేట్ నిర్వహించారు. వీఆర్వో బడేసాహెబ్ జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఉన్న వివిధ అంశాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో బీసీ హాస్టల్ వార్డెన్ కాశయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.